ఆంధ్రసచిత్రవార

పత్రిక



ఉత్తరాలు

కథలు

'ఈ వారం (1—3—63) సంచికలో వెలువడ్డ 'నివురుగప్పిననిప్పు' చాలా బాగుంది. చాలా సస్పెన్సుతో నడిచింది. రచయితకు నా ధన్యవాదములు.

గిరిజ (వాల్తేరు)

*   *   *

బొంబాయి ఆంధ్రమహాసభ బహుమతి పొందిన 'నివురుగప్పిననిప్పు' బాగుంది. మిగతా కథలు గూడా ఇలాగే రసవత్తరంగా వుంటాయని అనుకుంటున్నాను.

నళిని మోహన్ (రాయగడ్)

*   *   *

త్యాగరాజుగారు వ్రాసిన 'టురైట్ ఈజ్ మై రైట్' అనేకథ నేటి మనసినిమా కథలన్నిటిపైన ఒక విమర్శలాగా వున్నది. రచయితకు నా అభివాదాలు.

భవానీశంకర్ (విజయవాడ)

*   *   *

కత : సినిమా కత : వాస్తవికత రచించిన శ్రీ ఆనందకృష్ణ, తంబుగార్లకు, ప్రచురించిన మీకు నా అభివందనములు. రచన చాలా అద్భుతముగాను, సస్పెన్సుతోను తయారయింది.

కె. ఎ. ప్రభాకర్ (హిందూపురం)

*   *   *

"కత : సినిమా కత : వాస్తవికత" చాల బాగుంది. రచయితలు ఆనందకృష్ణ, తంబుగార్లకు అభివందనలు. ఈమధ్య విడుదల అయిన హిందీ, తెలుగు సినిమాల మీద మంచి విమర్శనాత్మకమయిన రచన. కథలమీద సరేసరి.

తూములూరు సుందరరామయ్య (వాల్తేరు)

*   *   *

'సన్యాసిరావూ—సరోజాదేవి' కథ చదువుతూంటే —నిజంగా జరిగిన సంగతి గుర్తుకు వచ్చింది. అబ్బే! పూర్తిగా కాదండి; కొద్దిగా—ఏమైనా రచయిత కొత్తపంథా తొక్కాడు కదూ. అందుకే మీ యిద్దరికీ (రచయితకీ, మీకూ) కృతజ్ఞతాభివందనలు చెప్పకుండా, ఎలా ఉండగలను.

కోడూరి వి రావు (మద్రాసు)

*   *   *

"కాకా లూకీయము" కాకాతైలం కాంగో వాళ్ళకు ఆలస్యంగా అందించబడింది. దాదాపు సంవత్సరం నుండి మాతృదేశానికి దూరముగా ఉండి, మనసారా నవ్వనటువంటి మన తెలుగు సైనికులకు ఈ తైలరాజము బాగా పనిచేసింది. ఈ రచన పొట్ట చెక్కలయ్యేట్లు నవ్వించటమే కాక, అది ఎలా ఎప్పుడు వట్టాలో బాగా విశదీకరించినారు. మా కాంగో సైనికుల తరఫున శ్రీ వాసుదేవరావుగార్కి అభివందనలు తప్పక తెలుపగలరని ఆశించుచున్నాను.

కె. వి. కె. రావు, ఎలిజబెత్‌విల్లీ (కాంగో)

తెరమీద తెరవెనుక

'తెరమీద—తెర వెనుక' శీర్షిక చదువుట కెంతో ఆసక్తికరంగా ఉంది. విశేషించి అడిగిన ప్రశ్నలెంతో సమంజసమైనవి. శ్రీ నాగేశ్వర్రావ్‌గారిచ్చిన సమాధానాలు కూడా కడు భావగర్భితంగా ఉన్నాయి. 'ప్రశ్నలు—సమాధానాలూ ముందు వ్రాసి ఉంచుకొన్నారా—' అని అనిపించింది! మీ వార పత్రికకు ఇదొక అదనపు అమూల్యాకర్షణ.

భోగరాజు పేర్రాజు (విశాఖపట్నం)

*   *   *

'తెరమీద— తెరవెనుక' నటుడు అనుకొని నాగేశ్వర్రావుతో ఇంటర్వ్యూచూచి నేను ఆశ్చర్యపోయాను. ఆ పత్రికద్వారా వారి ఉద్దేశ్యాలు అందజేసినమీకు, అభిప్రాయాలు వెలుబుచ్చినవారికీ నా ధన్యవాదాలు.

పి. ఉమ (మద్రాసు)

*   *   *

తెరమీద—తెరవెనుక శీర్షికలో వీరాజీగారి ఇంటర్వ్యూ చాలా బాగున్నది. ఇలాగే ప్రతి ఒక్కరితోను ఇంటర్వ్యూ జరిపి మా పత్రికలో ప్రచురించెదరని ఆశించుచున్నాము.

కె. ఎ. ప్రభాకర్ (హిందూపురం)

కథకాని కథలు

కథకానికథలు ఆపివేశారనివిని చాలా నిరాశ చెందాను. ఎంతో మందికి రచనలకు అవకాశం ఇచ్చే ఈ శీర్షిక ఆపివేయటం శోచనీయం మళ్ళీ త్వరలో ప్రారంభిస్తారని అనుకుంటున్నాము.

నాగేశ్వర్రావు (తిరుత్తణి)

డిటెక్టివ్ కథలు

'నా అనుభవంలోకల్లా పెద్దపరిశోధన' శీర్షిక క్రింద మీరు ప్రచురిస్తున్న కథలు అంతగా ఉత్సాహం కలిగించటంలేదు. బహుశా వాస్తవమైన కథలన్నీ ఇలాగే వుంటాయేమో.

వి. పావ (పెద్దాపురం)

న్యూఢిల్లీ లేఖ

చైనాదురాక్రమణకు భారతదేశం గురిఅయిన రోజునుండి ఆఫ్రోఆసియా రాజ్యాల రాజకీయ పరిణామాలకృష్ణగారు వ్రాసినదానితో వారు తప్పక ఏకీభవిస్తారని నా విశ్వాసం. ఆఫ్రోఆసియా రాజ్యాలను ఎన్నింటిని, ఎట్టిపరిస్థితులలో, ఎన్నిసార్లు ఏ విధంగా భారతదేశం సమర్థించిందో ఒక్కసారి సింహావలోకనంచేసి, ఆఫ్రోఆసియా రాజ్యాల ఈ నాటి వైఖరితో పోల్చిచూస్తే శ్రీ కృష్ణగారు వ్రాసిన దానిలోని సత్యం అవగతమవుతుంది.

హైద్రాబాదు నుండి సత్యప్రియగారు వ్రాసినట్లు, "శాంతి అహింసలే మూలసూత్రాలుగా రాజ్యాంగం రూపొందించబడిన భారతదేశానికీ, సింహళంవంటి రాజ్యాలచేతగూడ శాంతిపాఠాలా?? విధివైపరీత్యం."

రాజనాల అంజనానందం (విజయనగరం)


ఉత్తమశ్రేణి కాఫీ విత్తనముల సేకరణ, నైపుణ్యంతో మేలు విత్తనాల మేళవింపు
ఉత్పత్తికాలంలో నిరంతరం ప్రతిఘట్టంలో జాగరూకత, పొడుచేయు పద్ధతిలో
శాస్త్రీయత వలన శ్రేష్ఠతలో ఆంధ్రా కాఫీది అగ్రస్థానం.
Fresh Fragrant & Delicious
ANDHRA Coffee
Quality is our Motto
అనుదిన జీవితంలో అసంఖ్యాకులకు
ఆనందప్రదాయిని
ఆంధ్రా కాఫీ
ఎల్లప్పుడు కొనండి.
ఆంధ్రా కాఫీ యిండస్ట్రీ,
హెడ్డాఫీసు:- బ్రాడీపేట గుంటూరు.
బ్రాంచీలు:- బ్రాడీపేట, పట్నంబజారు (గుంటూరు) బాపట్ల, నర్సరావుపేట, సత్తెనపల్లి, హైదరాబాదు.

ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 8—3—63
శుభకృన్నామ సం॥ ఫాల్గుణ మాసం॥ శు॥ త్రయోదశి
సంపుటము : 55 సంచిక : 27
స్థాపితము :
1908
*
ముఖ్య సంపాదకులు :
శివలెంక శంభుప్రసాద్
*
సంపాదకులు :
శివలెంక రాధాకృష్ణ
*
ఒక సంవత్సరం చందా వివరాలు

ఇండియా : రూ. 13.00 ఇతర దేశాలు : ఓడమీద Sea Mail రు. 20.00. (విమానం ద్వారా (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా : 135.00.)
*
విడిప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13-0-0.
*
ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1



నటి పుష్పలత

మనలోమాట

ఈ వారం మా ప్రతినిధి శ్రీ వీరాజీ ఒక ప్రముఖనటితో జరిపిన ఇంటర్వ్యూ వేశాము. ఈ ఇంటర్వ్యూలో పాల్గొ ఆ నటి చిత్రాలను తీసినవారు శ్రీ యస్. యస్. రాధాకృష్ణన్. వీరికి మద్రాస్ స్టూడియో అనే ఫోటో స్టూడియో కూడా ఉంది.

శ్రీ రాధాకృష్ణన్ తీసిన మరి కొన్ని ఫొటోలు ఈ వ్యాసం సశేష భాగంలో చూడవచ్చు

*



మా ప్రతినిధులలో ఒకరు.

కథకానికథ శీర్షిక తిరిగి ప్రారంభించవలసిందిగా చాలామంది పాఠకులు ఉత్తరాలు వ్రాస్తున్నారు. మేమూ ఈ శీర్షికను తిరిగి ప్రారంభించాలనే అనుకుంటున్నాము. ఈ విషయాన్ని గూర్చి వేరే ఇంకో చోట ప్రకటన కూడా చేశాము.

*   *   *

చాలామంది రచయితలు తమ రచనలతో స్టాంపులు పంపకుండా, తదుపరి స్టాంపులు పంపి, తమ రచనలను త్రిప్పి పంపవలసిందిగా అడుగుతున్నారు. రచనల వెంబడి స్టాంపులు పంపకపోతే, ఆ రచనలను తరువాత వచ్చే స్టాంపులతో త్రిప్పి పంపటం సాధ్యం కాదు. పాఠకులు ఈ విషయాన్ని గురించి మాతో సహకరిస్తారని అనుకుంటున్నాము. ★

లోకంపోకడ




సోదరీమణులారా! బంగారం నియంత్రణ గురించి బెంగ పడకండి! మనకీ ఓట్లు వున్నాయి. అంటే దేశంలో సగం ఓట్లు మన చేతిలో వున్నాయన్నన మాట!

విషయానుక్రమణిక

కథలు :

సీరియల్ కథ :

శీర్షికలూ, వ్యాసాలూ, సినిమా:



భారత దేశ తటస్థ విధానం నశించాలి!
తటస్థ విధానం నశించాలి!
పశ్చిమదేశాలో ఒప్పందం చేసుకోవాలి
పశ్చిమదేశ కూటమిలో చేరాలి!
తటస్థ విధానం వద్దు!
చైనా
భుట్టో
కేరళ విలీనం
విషమస్థితి!
సైనిక సహాయం
రాజకీయాలు

శ్రీ కృష్ణ

ద్రవ్యోల్బణానికి దారితీసే ప్రణాళికా సంఘ అంచనాలు

పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగం మన దేశంలోని ధరల స్వరూపం ఈ వారం రచ్చకెక్కిన విషయాలు.

రాష్ట్రపతి తమ ప్రసంగంలో "వ్యయం తగ్గింపు, దుబారా తగ్గింపు, వినియోగంలో కూడా కొంత నిగ్రహం చాలా ముఖ్యమైనవి. ఈనాటి దేశ పరిస్థితి దృష్ట్యా మరీ ముఖ్యమైనవి" అన్నారు. అయినా ఇంతవరకూ భారత సహజ సంపదలను సమీకరించటానికి తీసుకున్న చర్యలు, దుబారా తగ్గింపు చర్యలు చూపించటం ద్వారా, ఆర్థిక విధానం ప్రాథమిక పీఠలకు ప్రయత్నాలు కూడా జరగలేదు. పైగా స్వాతంత్ర్యం వచ్చింతర్వాత, మన దేశానికి వచ్చిన విదేశీ నాయకుల చిట్టాలు మాత్రం ఉన్నయ్.

దేశంలో ధరల పరిస్థితి నిర్ణయించటం జరిగింది. చైనీయుల దురాక్రమణ తర్వాత కేంద్ర మంత్రులు ముఖ్యంగా ప్రణాళికల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, ధరలు పెరిగితే ఏర్పడే క్లిష్ట సమస్యల గూర్చి ప్రజలకు హెచ్చరిక చేస్తూనే ఉన్నారు. మన దేశ ఆర్థిక విధానంలో అతి ముఖ్యమైన ఈ విషయంపైన ప్రణాళికా సంఘం పరిశోధన సల్పుతూనే ఉంది. అయితే ఈ వారంలో ప్రభుత్వం చేస్తున్న పనేమిటి? రైలుపై సరుకుల రవాణాపైన సుమారు 15 కోట్ల రూపాయలకు పరిపడ పన్ను హెచ్చింపు జరిగింది. అంతర రాష్ట్రాల అమ్మకపు పన్ను రెండింతలయింది. ఈ పన్నుల రాబడివల్ల ధరలు ఇంకా పెరుగుతాయి. ఒకప్రక్కన ధరలు అదుపులో ఉంచుతామని హామీలిస్తూనే ప్రభుత్వం ఇంకో ప్రక్కన ధరల నిలకడను భగ్నంచేసే ప్రయత్నాలెన్నో చేస్తోంది.

ద్రవ్యోల్బణం అంటే ఏమిటటా? సూటిగా చెప్పాలంటే, అన్నీ సమానంగా వున్నప్పుడు, సరుకుల మొత్తాన్ని పరిమాణాన్ని రెట్టింపు చేయకుండా ధరలను మాత్రం రెట్టింపు చేసినప్పుడు ధనానికున్న విలువ తగ్గిపోతుందిటు. ఇప్పుడు దేశరక్షణ—అభివృద్ధి పథకం కింద జరుగుతున్న ప్రయత్నాలల్లో, వస్తువుల సంఖ్య పెరగకుండా ధనం విలువను రెట్టింపు చేయటమే. సర్వసాధారణ ఆర్థిక విధాన సూత్రాల ప్రకారం ధరలు పెరగాల్సిందే!

తృతీయ ప్రణాళికకు ఆధారమైన వూహాలను వెల్లడించటం ద్వారా శ్రీ గుల్జారీలాల్ నందా, దేశములో ద్రవ్యోల్బణం పెరిగే వాతావరణాన్ని వివరించాలని ప్రయత్నించారు.

ఆయన వూహాల్లోకల్లా అతిముఖ్యమైన దేమిటంటే తృతీయ ప్రణాళికాంతానికి విదేశీ ద్రవ్య మారకం నుండి వచ్చే రు. 645 కోట్లను రు. 850 కోట్లకు పెంచటం. ధరలీ విధంగానే పెరిగితే మన సరుకులు విదేశీ మార్కెట్లలో పోటీగా లేవనీ, అసలిప్పుడు కూడా మన సరుకులు విదేశీ వస్తువులతో పోటీ చేసేటట్లుగా లేవన్న విషయాన్ని మాత్రం ఆయన దాటేశారు.

ప్రస్తుతం తీసుకున్న భారీ రక్షణ చర్యలతో పాటు, తృతీయ ప్రణాళికా పథకాలనూ కూడా కొనసాగించగలమని ప్రణాళికా సంఘం పడుతున్న అభిప్రాయమే ఒక పెద్ద తప్పుటడుగని విమర్శకులు భావిస్తున్నారు.

జాతీయ అభివృద్ధి సంస్థ స్థాయీ సంఘం మొన్న జనవరిలో సమావేశమై 1963—64 సం. లో పనులకు ప్రణాళికా సంఘం ప్రతిపాదించిన రు. 1,744 కోట్ల ఖర్చు ప్రతిపాదనలను ఆమోదించింది. ఇందులో రు. 944 కోట్లు కేంద్రంకు, రు. 750 కోట్లు రాష్ట్రాలకు, రు. 50 కోట్లు కేంద్ర పాలిత ప్రాంతాలకు కేటాయించటం జరిగింది. కేంద్రంకు అయ్యే ఖర్చు సుమారు రు. 1000 కోట్లు ఉంటుంది. రాష్ట్రాల రాబడి సుమారు రు. 257.3 కోట్లు ఉంటుందని అంచనా. అదనపు పన్నులద్వారా రాబడి రు. 35.7 కోట్లు కూడా ఇందులోనే ఉంది. ఇదికాక కేంద్ర సహాయం రు. 400 కోట్లు. ఈ కేటాయింపుల వల్ల బీహార్, జమ్ము కాశ్మీర్, రాజస్థాన్ రాష్ట్రాలలో సుమారు 8.2 కోట్ల రూపాయల తరుగుబడి ఉంటుంది. అనుకున్న లక్ష్యం రు.750 కోట్లు చేరుకోవాలంటే ఇంకా 57.8 కోట్ల రూపాయలు కావాలి. అంటే, రిజర్వు మొత్తంలోంచి తీసుకునే రు. 26.7 కోట్లు, అదనపు పన్నుల ద్వారా వచ్చిన రు. 35.7 కోట్లు కలిపి వివిధ రాష్ట్రాల సామాన్య రాబడి రు. 284 కోట్లు. కేంద్ర సహాయం రు 400 కోట్లు. తిరుగుబడి రు 8.2 కోట్లు అన్నమాట. మొత్తం ప్రణాళికకు కావలసిన రు 750 కోట్లు భర్తీచేయాలంటే, సుమారు 57.8 కోట్ల రూపాయల అదనపురాబడికి మార్గాలు ఆలోచించాలన్నమాట.

కేంద్రం 1962—63లో వెచ్చించే ధనం రు 712 కోట్లు. 1963—64 లో వెచ్చించాల్సిన ధనం రు 950 కోట్లు. అంటే రూ 238 కోట్లు పెంచారన్నమాట.

ఈ భారాన్నంత వహించేందుకు కేంద్రానికో శానికయ్యే జమాఖర్చులు అంచనావేసేముందు అభివృద్ధికి సంబంధించని వాటిపై ఖర్చు, రెండవ పంచవర్ష ప్రణాళికలో పూర్తికాని ప్రాజెక్టులపైన వెచ్చించేధనం లెక్కలోకి తీసుకోవాల్సి వుంటుంది. దేశరక్షణకయ్యే అదనపుఖర్చు మాట ఎలా వున్నా రాష్ట్రాలకు, కేంద్రానికి అయ్యే ఖర్చు రు 3500 కోట్లకు తక్కువ ఉండదు. ఇప్పటి అత్యవసర పరిస్థితి నెదుర్కొనేందుకు ఎంత లేదన్నా రు 500 కోట్లు కావల్సివుంటుంది. అంటే 1963—64 మధ్యకాలంలో పనులు జరగటానికి భారతదేశానికి సుమారు రు 4000 కోట్లు కావాలన్నమాట.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తమ ప్రారంభోపన్యాసంలో ప్రతిజాతికి భరించదగ్గ భారాన్నికి ఒక పరిమితి వుంటుందని అయితే అది అత్యవసర పరిస్థితికి మీద ఆధారపడి వుంటుందని అన్నారు. చైనీయుల దురాక్రమణ ప్రతిఘటనకుగాను పెల్లుబికిన ప్రజాచైతన్యాన్నిగూర్చి ప్రస్తావిస్తూ మన ప్రధానమంత్రి, ప్రజలంతా తమతమ శక్తి సామర్థ్యాలవల్ల తామే ఈ అత్యవసర పరిస్థితిని నెట్టుకొస్తున్నట్లు భావించాలని అన్నారు. సమాజ సేవలను గూర్చి ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి వీటిల్లో కనీసం కొన్నన్నా ప్రధానమైనవని అన్నారు. కనుక ఒక పథకంప్రకారం నడవటంతప్ప గత్యంతరంలేదు.

ఈలోగా ఎవరికివారు యుద్ధ ప్రయత్నాలకు అంత ఉపయోగకరం కాకపోయినా, అత్యవసర పరిస్థితికి తగ్గట్లు తోడ్పడుతూనే వున్నారు. చైనీయుల దురాక్రమణ తర్వాత ఇదివర కెన్నడూ కనీవినీ ఎరుగనంతటు ప్రజాచైతన్యం కలిగిందని, జాతీయ అభివృద్ధి మండలిలోని ప్రసంగాలను సమీక్షించిన విమర్శకులంటున్నారు. అయితే ఆ ఉద్ధృతం తగ్గిపోయింది. కేవలం శుష్కోపన్యా

63-వ పేజీ చూడండి



ఉన్నట్టుండి మిట్టమధ్యాహ్నంవేళ— ఫలానా హాస్టల్లో అయిదో నెంబరు గది—కప్పు ఆరు అంగుళాలు ఎగిరి, స్థిమితపడింది.

"ప్రేమ !" అన్నాడు వెంకట్రావు అబల లాడుతూ.

"ఏదీ? ఎక్కడ?" అన్నాడు అతగాడి రూమ్మేటు శేషగిరి— పుస్తకంలోకి వంచిన తల ఎత్తకుండానే.

"ఇక్కడ" అంటూ వెంకట్రావు తన గుండె వుండేస్థానంమీద మృదువుగా కొట్టుకుని, ఎదుటి వాడు చూడకపోవడంవల్ల అలిగి, అతని చేతుల్లో వున్న పుస్తకాన్ని లాగవతల పారేశాడు.

"య్యయ్యే" అన్నాడు శేషగిరి అవాంతరానికి ఆశ్చర్యపోతూ.

"ప్రేమరా" అన్నాడు వెంకట్రావు జాలిగా.

శేషగిరి కొయ్యబారిపోయాడు. ఆనక తేరుకుని కదలబారి, "ఏమిటీ— ప్రేమా— ఎవరికీ— నీకేనా అన్నాడు ఆలాటి వెధ్ధ పని తన మిత్రుడు చెయ్యడనే సదుద్దేశంతో.

"అవును—నేనే—" అన్నాడు వెంకట్రావు తొప్పున మంచంమీద పడిపోతూ.

శేషగిరి లేచి, మంచందగ్గరకెళ్ళి— "ఎవర్ని, ఎందుకూ, ఎప్పుడూ— ఎక్కడ— ఎప్పట్నుంచి—" అని కర్త కర్మ క్రియ ప్రశ్నలు వేశాడు.

వెంకట్రావు లేచి కూర్చుని— "చూపిస్తాను పద—" అంటూ మంచం దిగి, చెప్పుల్లో కాళ్ళుపెట్టి పరుగు లంకించుకున్నాడు. శేషగిరి అదే పని చేసి, వెంకట్రావుని అనుసరించి గేటు—దగ్గర కొచ్చేసరికి మరో మిత్రుడు ఎదురుపడ్డాడు.

"ఒరేయ్ పద్మనాభం!— పనిమీద వెళ్తున్నాం. నీ సైకిలూ, మరోడి సైకిలూ కొంచెం యివ్వరా" అన్నాడు శేషగిరి. పద్మనాభం—ఘొల్లున నవ్వి— "నా సైకిలా గోడవార వుంది. మరోడి సైకిలు విషయం నాకూ తెలీదు. ఆఁ! యింతకూ—పనేమిటి" అన్నాడు.

"ప్రేమ" అనేసి శేషగిరి— వెంకట్రావుతో సహా గోడవారకు పరిగెత్తాడు.

"ప్రేమా! పొన్లే పాపం" అనుకున్నాడు పద్మ నాభం

గోడవార రెండు సైకిళ్ళున్నాయి. అందులో ఒకటి— తీసుకోవచ్చును— కాని, ఏది వచ్చునో— ఏది రాదో తెలీలేదు. ఇంతెందుకు— రెండూ తీసి కెళితే పోలా—అని సర్ది చెప్పుకుని, యిద్దరూ చెరోటి ఎక్కి ఛెంగున వెళ్ళిపోయారు.

* * *

ఆనక— అల్లల్లా తిరిగి, వచ్చి— ఆనంద సము ద్రంలో ఓమూల కొచ్చేసరికల్లా హాస్టలు—వార్డెను కేకేసినట్టు కబురు అందింది. కబురు పుచ్చుకుని వెళ్ళేసరికల్లా— వార్డెను కోపంతో పుల్లైపోయి— విద్యార్థి అనే పదంమీద వుపన్యాసమిచ్చి—సన్నాసు ల్లారా! అని తిట్టి, హాస్టల్లో వున్నవాళ్ళ—ప్రేమల్లో పడ్డానికి— పడ్డవాళ్ళు బయటికి రావడానికి వీల్లే దనీ— చేసిన తప్పు క్షమించరాదని— పైగ— ప్రేమ—తిరుగుళ్ళకోసం—హాస్టలు—వార్డెన్దైన తన సైకిలే తీసుకుపోవడం— క్షంతవ్యంకాదనీ— మాట్లాడ వీల్లేదని— రానున్న యిరవైనాలుగు గంటల్లో గది ఖాళీ చెయ్యాలని— గుక్కతిప్పుకో

49—వ పేజీ చూడండి

అనుకరణమయమైన ఆంధ్రనాటకరంగం

ఐ. ఎల్. ఎన్.

సినిమాలకు, నాటకాలకు ప్రధానంగా ఏమిటి తేడా అని యీమధ్య ఓ పెద్దమనిషిని ప్రశ్న వేస్తే, ఆయనిచ్చిన సమాధానం యిది: సినిమాలు తెర మీదికి రావటానికి సెన్సార్ బోర్డువారి శల్య పరీక్షలు ప్యాసు కావాలి; నాటకాలయితే స్టేజిమీది కొచ్చేదాకా యెవ్వరికీ తెలియనివి. ఇదీ ఒక పెద్ద తేడాయేనా అనిపించింది. ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు నానా అవస్థలు పడి, సెన్సార్‌వారి కత్తెరలో యిరుక్కోకుండా సాధ్యమైనంతవరకు తప్పించుకోవటానికి ప్రయత్నం చేస్తూనే ఉంటారు. అప్పటికీ అడపా తడపా కొన్ని కత్తిరింపులు జరుగుతూనే ఉంటాయి. వీరు చూసి, ఔనన్న తర్వాత కూడా విమర్శలు కొల్లలు కొల్లలుగానే వస్తూ ఉంటాయి. సెక్స్—అప్పీల్ విషయంలోనూ, ప్రగాఢమైన ప్రేమను చూపించే సీనుల్లోనూ, కొన్ని అసభ్యకరమైనవి, మన వాతావరణానికి సరిపోనివి తెరమీదికి వస్తున్నాయని, సంఘాన్ని మరమ్మతు చెయ్యటానికి పూనుకొన్న కొంతమంది పెద్దలు ఘోష పెడుతూనే ఉంటారు. ఏమైనా జల్లెడంటూ ఉంటే, తప్పొ, తాలు ఎప్పుడో దిగక మానవు! అయితే నాటకాల విషయం అట్లా కాదే! రచయిత నిరంకుశుడు. ఇక నటీనట వర్గం సరేసరి! కాని స్క్రీనింగ్ లేనప్పుడే, విఘ్నభయులు కూడా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎక్కువగా ఉంది. అనేక నాటక సమాజాలు, ఔత్సాహికులు నాటకాన్ని ప్రదర్శించాలనే ఉబలాటంతోనూ, కళామతల్లికి సేవ చేయాలనే సత్సంకల్పంతోనూ స్టేజిమీదకి వస్తూనే ఉన్నారు. రకరకాల నాటకాలు, విభిన్న ప్రకృతులతో ప్రేక్షకుల ముందు సాక్షాత్కరిస్తున్నాయి. వీటన్నిటిని స్థూలంగా సింహావలోకనం చేసి, వాటిలో 'అన్నివిధాల' ప్రదర్శన యోగ్యమైన వాటిని పరిశీలించి, మళ్ళీ వాటి మధ్య పోటీలు పెట్టి, ఉత్తమమైనవి నిర్ణయించటానికి బాధ్యత తీసుకుంటూ వస్తోంది, ఆంధ్ర నాటక కళాపరిషత్తు, చాలా ఏళ్లబట్టి. అలాంటిదే ఫిబ్రవరి రెండవ వారంలో రవీంద్ర భారతిలో జరిగింది. వీటి తీరుతెన్నులు చూస్తుంటే ఆశ్చర్యం కలగకమానదు.


నటనకు యెక్కువ అవకాశం ఉండినంత మాత్రాన, సంభాషణలు గంభీరంగా ఉన్నంత మాత్రాన, ప్రయోజనం శూన్యమయితే, ఆ నాటకము యొక్క స్థాయి పడిపోతుంది. అందులో చట్టానికి విరుద్ధంగా ప్రచారంచేసే నాటిక యొక్క విలువ యెంతవరకు ఉంటుందో సహృదయులే ఆలోచించాలి. పరిషత్తువారు సెలక్ట్ చేసిన 'నీతి—న్యాయం' నాటికలో నీతి లేదు, న్యాయం లేదు. డిగ్రీలులేని డాక్టరిని నాలుగేళ్లపాటు 'విశ్రాంతి గృహానికి' జడ్జిగారు చట్టప్రకారం పంపించి, తర్వాత పశ్చాత్తాప పడతాడు—అలాంటి సంఘసేవకునికి శిక్ష విధించినందుకు. ఇది—ప్రతిపాదించిన విషయము. ఇదొక ఉదాత్తమైన ఆశయమన్నట్లు, ప్రబోధించాల్సిన సందేశమన్నట్లు!

ఇంకో చిన్న నాటికను సెలక్ట్ చేశారు: ఇదే 'హాస్టల్'. హాస్టల్‌లో మన విద్యార్థులు చేస్తూరనుకుంటున్న 'అంతర్నాటకాన్ని' ప్రదర్శించి, హాస్యాన్ని ఒలకపోయటానికి నానా అవస్థలుపడి, ఇద్దరు యువకులు కొంతవరకు కృతకృత్యులయ్యారు. అదే టెంపోలో చివరిదాకా లాక్కొచ్చి, యెక్కడో ముగించేస్తే, యిప్పుడు దీని విషయం ప్రస్తా


55వ పేజీ చూడండి




భారతగ్రంథ విక్రేతలు, ప్రచురణకర్తల ఫెడరేషన్ ఆధ్వర్యాన హైదరాబాదులో ఇటీవల జరిగిన సైన్సు గ్రంథాల ప్రదర్శనావిని శ్రీ ఆర్థర్ ఈసెన్‌బర్గ్ (భారతదేశంలో ఫోర్డుసంస్థ ప్రతినిధి) ప్రారంభోత్సవం చేశారు. ఈ ఉత్సవానికి రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజా అధ్యక్షత వహించారు.



అశోకా రాయల్ టాల్కం పౌడరు మరియు అశోకా స్నో
అపూర్వ సౌందర్య సాధనములు
విజయా కెమికల్సు
మద్రాసు-7



పరిమళ
బ్రాహ్మీ హేర్ ఆయిల్
సున్నితముగా పరిమళం చేయబడిన ఈ ఆయుర్వేద హేర్ ఆయిల్ మెదడును చల్లపరచి, ఉపశమన గలిగించును. క్రమమైన బ్రాహ్మీ హేర్ ఆయిల్ వాడకం మెదడుకు కలుగు అలసటను తొలగించి, హాయిగా నిద్రపట్టించును. ఆరోగ్యమైన కురులు పెరుగుటకు తోడ్పడును.
బెంగాల్ కెమికల్
కలకత్తా
బొంబాయి
కాన్పూరు



విషపు కోతగాయములు
జామ్-బక్ తో
త్వరితంగా మానును
కోతలు, పగుళ్లు, కీటక కాటులను, త్వరితంగా నివారించును . . . కాళ్ల వాపులు, వ్రణములు, కాలిన పుండ్లు, విషగాయములను రూఢిగా మాన్పును . . . తల గజ్జిని నిర్మూలించును. ఏబాధ కైనను జామ్-బక్ వాడ వచ్చును. ఇది చర్మవ్యాధులకు నానావిధ మూలికా ఔషధము. దీనిలో జంతు క్రొవ్వులు, మానెలు లేవని గ్యారంటీ చేయబడినది.
Zam-Buk
జామ్-బక్
మూలికా బామ్
ఇవి మందుల వ్యాపారు లందరివద్దను దొరుకును.
టి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి.
సోల్ ఏజంట్లు : దాదా & కంపెని,
86, నైనప్పనాయకన్ వీధి, మద్రాసు—3



ASP/71-11 TEL.
తుషార్‌తో వండిన
పదార్థాల రుచి ఇంట్లో
అందరికీ యిష్టమే
తుషార్ వనస్పతిలో వున్న ఆ ప్రత్యేకమైన రుచి వల్ల అది కుటుంబాని కంతకూ యిష్టమైన పదార్థమైంది. తుషార్‌తో చేసిన వంటకాలు ఎక్కువ రుచిగా వుండటమేగాక పుష్టికరం కూడా. ఎందుకంటే తుషార్‌లో ఎ, డి విటమినులు వున్నాయి. రుచికరమైన జీవనంకోసం తుషార్‌ను వాడండి!
Tushar
ENRICHED WITH VITAMINS A & D
NET 4 Kilos WEIGHT
తుషార్
వనస్పతిలో ఎ, డి
విటమినులు వున్నాయి.
తుంగభద్రా ఇండస్ట్రీస్ లిమిటెడ్. కర్నూలు

మనమూ - మన దేహస్థితి

డా॥ గాలి బాలసుందరరావు

జీర్ణాశయ వ్రణములు: చికిత్స

జీర్ణాశయ వ్రణముల చికిత్స, దాని తీవ్రతనుబట్టీ, కొన్ని పరిస్థితులనుబట్టీ మారుతూ ఉంటుందని యిదివరకే తెలుసుకున్నాము. మళ్లీ ఒక మాటు వాటిని వివరిస్తున్నాను.

జీర్ణాశయములో ఏసిడ్ ఉత్పత్తిని తగ్గించడం మీదా, అందులో జరిగే తరంగ చలనమును అదుపులో ఉంచడంమీదా, అల్సరు మానడం ఆధారపడి ఉంటుంది. చికిత్సవల్ల కలిగే ప్రయోజనము ఈ ఆశయముల సిద్ధి మీద ఆధారపడి ఉంటుంది.

జఠరాశయం యొక్క తరంగచలనమునూ, స్పందనములనూ కంట్రోలు చేసేది 10 వ శిరో వరమైన 'వేగస్' నరము. దీనికీ, ఉద్రేకములకూ చాలా సన్నిహిత సంబంధం ఉన్నది. శరీర ధాతువులు, ఆరోగ్యానికీ, ఆహారాదులకూ, శరీర గతములయిన వ్యాధులకూ సంబంధం ఉన్నది. శరీర ధాతువులు పరిపూర్ణారోగ్య స్థితిలో ఉంటేనే గాని, అల్సరు మానే అవకాశం ఉండదు. ఆందోళనకు ఆర్థిక పరిస్థితులు, సాంఘిక పరిస్థితులు కారణం. అవే ఆహార లోపములకూ, తత్ఫలితంగా ఏర్పడే యితర వ్యాధులకూ కారణములు కావచ్చు. వృద్ధులలో ఆర్టెరీల గోడలు బెరడుకట్టి నెత్తురు—పోటుకూ, తీవ్రమయిన తరంగ చలనానికీ తట్టుకోలేక చిట్లుతూ ఉంటవి. వీటన్నింటితోపాటు, రోగి అభ్యాసములను కూడా దృష్టిలో ఉంచుకోవలసి ఉంటుంది.

జీర్ణాశయములో అల్సర్ల చికిత్స, ఔషధ భాగము, శస్త్ర భాగము అని రెండు రకములుగా ఉంటుంది. ప్రారంభ దశలో ఔషధ చికిత్సతోనే అల్సర్లను మాన్పవచ్చును. కాని, ముదిరిపోయిన తర్వాత, వాటివల్ల ఇతర వ్యాధులు ఏర్పడ్డ తరవాత, శస్త్రచికిత్స అవసరమవుతుంది. శస్త్ర చికిత్స చేసినా అవి మళ్లీ ఏర్పడకుండా ఉండాలంటే, ఔషధ చికిత్స అత్యవసరం అవుతుంది. ముందు ఔషధ చికిత్సను గురించి తెలుసుకొందాము.

ఔషధ చికిత్స అంటే కేవలం ఔషధములు వాడడమే కాదు. తగిన ఆహారమును నిర్ణయించి, దానిని ఏ యే కాలములో యివ్వాలి? ఆహారానికి ముందు వెనక ఏయే ఔషధములు వాడాలి? ఎన్నాళ్లు వాడాలి? ఎప్పుడు, వాటిలో ఏయే మార్పులు చేయాలి? అన్నది కూడా ఔషధ చికిత్స క్రిందకే వస్తుంది. అదృష్టవశాత్తు, కేవలం ఆహార సంబంధమైన నియమములతోనూ, సాంఘిక మానసిక పరిస్థితులలో మార్పుతోనూ యీ అల్సర్లు పూర్తిగా నయం అయ్యే అవకాశం ఉన్నది. ఇందుకు రోగి సహకారం అత్యవసరం. రోగి—పరిసరములలో ఉంటూ, అతని ఆహారాది సౌకర్యములు జూచేవారు, యీ విషయములను అర్థం చేసుకుని, గౌరవించి అమలు జరపనంతవరకు సాక్షాత్ ధన్వంతరి వచ్చి చికిత్స చేసినా, అల్సర్లు నయం కావడం సాధ్యంకాదు. ఇవన్నీ తృప్తికరంగా ఉంటేనే, అల్సర్లు నయం కావడం, అదృష్టంమీద కూడా ఆధారపడి ఉంటుంది.

అల్సరు—రోగి ఆహారం నిర్ణయించే ముందు, దానికి, రోగి శరీరానికి కావలసిన ఉష్ణ శక్తిని ఉత్పత్తి చేసే శక్తి ఉన్నదా అని తెలుసుకోవాలి.

ఒక గ్రాము బరువు గల నీటి ఉష్ణోగ్రతను ఒక సెంటిగ్రేడు డిగ్రీ అధికం చేయడానికి కావలసిన ఉష్ణశక్తిని చిన్న కేలరీ అంటారు.

ఇటువంటి చిన్న కేలరీలు వెయ్యి అయితే, పెద్ద కేలరీ అవుతుంది.

శరీరశాస్త్రంలో, ఆహార విజ్ఞానంలో పెద్ద కేలరీలనే కేలరీలుగా వ్యవహరిస్తారు.

ఇటువంటి పెద్ద కేలరీలు రోజుకు ఎన్ని కావాలి అన్నది వయస్సుమీద, చేసే పనిమీద, ఆరోగ్య స్థితిమీద ఆధారపడి ఉంటుంది.

ఒకే వయస్సులోనూ, పరిస్థితులలోనూ ఉన్న పురుషులకంటే స్త్రీలకు తక్కువ ఆహారం చాలు. అంటే స్త్రీలు తక్కువ ఆహారం తీసుకొని, అంతకన్నా ఎక్కువ ఆహారం తీసుకున్న పురుషులు చేయగల పనిని చేయగలరన్నమాట!

ఆహార—విజ్ఞానం, ఆధునిక విజ్ఞాన ఫలితంగా అపారంగా పెరిగిపోయింది. ఇక్కడ అల్సరు—రోగి ఆహార, చికిత్సను అర్థం చేసుకుంటానికి కావలసిన అతిముఖ్యములయిన మూల సూత్రములను మాత్రమే వివరిస్తున్నాను. ఈనాటివరకు మాటికి 99 కుటుంబాలలో యావత్కుటుంబానికీ ఆహారం ప్రసాదించేవారు స్త్రీలే. వారికి ఆహార విజ్ఞానం ఉంటే, ఆరోగ్య జీవితంలోనూ, చికిత్సలోనూ కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది.

మన ఆహార పదార్థములు ప్రధానంగా మూడు రకములు :

(1) కార్బోహైడ్రేటులు (పిండి పదార్థములు)
(2) హైడ్రోకార్బనులు (తైల పదార్థములు)
(3) ప్రొటీనులు (మాంసకృత్తులు)

ఏ ఆహార పదార్థమూ కేవలం, క్రొవ్వుగానో, మాంసకృత్తుగానో, పిండిపదార్థంగానో ఉండదు. జంతుజములు, వృక్షజములు అని ఆహార పదార్థములు రెండు రకములు. పళ్ళు, గింజలు, ధాన్యములు, దుంపలు, వృక్షజములు. మాంసము, పాలు, వెన్న, గుడ్లు మొదలయినవి జంతుజములు. జంతుజములయిన ఆహారంలో చాలావరకు మాంసకృత్తులు, క్రొవ్వులూ అధికంగా ఉంటవి. ఒక్క పాలలోనే మూడు రకములయిన ఆహార పదార్థములు మానవ దేహానికి కావలసిన పరిమాణాల్లో మిశ్రితములయి ఉన్నవి. అయితే ఆ పాలు, పచ్చిక మేసిన జంతువుల పాలై ఉండాలి. ఇదే విధంగా మానవ దేహానికి కావలసిన పదార్థములన్నీ ఉండవలసిన పరిమాణాల్లో ఉన్నది ముదిరీ—ముదరని కొబ్బరికాయ. అంటే మరే యితర పదార్థమూ లేకుండా, కేవలం పాలు త్రాగి గాని, కొబ్బరికాయ తిని గాని మనుష్యులు జీవించడం సాధ్యం అన్నమాట. ఆ విషయం ఆహార పదార్థములను వివరిస్తున్నప్పుడు ఇంకా వివరిస్తాం. వృక్షజములయిన ఆహారములలోనూ, పాలలోనూ తప్ప మిగతావన్నీ, పిండి పదార్థములు ప్రొటీనులు కలిసి ఉన్నవి. వీటి పరిమాణాలు అన్నింటిలోనూ ఒకేలా ఉండవు. మన ఆహారంలో అన్నం ఒక్కటే నిత్యమూ మారకుండా ఉండేది. కూరలూ, ఇతర పదార్థములూ మారుతూఉంటవి. ఏయేపదార్థములు ఏయే పరిమాణములో తీసుకోవాలి అనే విషయం ఆ పదార్థములు గ్రాముకు ఎన్ని కేలరీల ఉష్ణశక్తి నివ్వగలవు అనే విషయమ్మీద ఆధారపడి ఉంటుంది. అందువల్ల ఆహార పదార్థముల కేలరీ విలువలు తెలిసి ఉండాలి. అన్ని ఆహార పదార్థములు సమానంగా జీర్ణంకావు. రుచివంతములు కావడానికి వాటితో పోపులు, యితర మసాలా దినుసులు వాడవలసి ఉంటుంది. అవన్నీ ఏసిడ్ ఉత్పత్తిని అధికం చేస్తవి.

మనం భోజనంలో తీసుకున్న ప్రతి పదార్థమూ పూర్తిగా శరీరంలో వినియోగింపబడదు. అందులో కొంత మాత్రమే శరీరమునకు పనికివచ్చేదిగా ఉంటుంది. మిగతాది, మరొక రసాయనిక రూపంలో మల—పదార్థంగా విసర్జింపబడుతుంది. మొదటి దానిని సారమనీ, రెండవదానిని 'కిట్ట' మనీ ఆయుర్వేద శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు. జీర్ణాశయ వ్రణములతో బాధపడేవారి ఆహారంలో కిట్ట పదార్థములు అధికంగా ఉండరాదు. మసాలా వస్తువులు, మ్యూకస్ పొరలను ఇరిటేట్ చేసే వస్తువులు ఉండరాదు.

ఆహారంతో తగిన ఉష్ణశక్తిని యిచ్చే పదార్థములుంటే చాలదు. ఆహార పదార్థములను శరీరం వినియోగించుకొనడానికి, రోగ నిరోధక శక్తిని కలిగించటానికి కొన్ని విటమినులు, లవణములు అవసరం. జీర్ణాశయ వ్యాధులతో బాధపడేవారికి కిట్ట పదార్థములు లేని ఆహారం యిచ్చినప్పుడు (Non residuary diet) ఇనుము, విటమిన్ 'సి' 'బి' కాంప్లెక్సు ఉన్న పదార్థములు సమగ్రంగా లభించవు. వాటిని ప్రత్యేకంగా యివ్వవలసి ఉంటుంది.

మాంసాహారులలో ఆహారం పై పద్ధతులమీద తయారుచేయడం తేలిక. శాకాహారులలో పై లక్షణములున్న ఆహారం, తగినంత పుష్టినివ్వగలిగినదీ, విటమినులూ, లవణములూ ఉన్నదీ తయారుచేయడం కష్టం.

రాత్రికాలంలో చాలామంది విశ్రాంతి తీసుకుంటారు. పగలు ఏదో రకమయిన పని చేస్తూ ఉంటారు. పనిచేస్తున్న సమయంలో శరీరానికి కావలసిన ఆహార పరిమాణం వేరు. విశ్రాంతి సమయంలో కావలసిన ఆహార పరిమాణం వేరు. విశ్రాంతి—కాలంలో హృదయం కొట్టుకుంటూన్నది; ఊపిరితిత్తులు, కిడ్నీలు, పనిచేస్తున్నవి. వీటిని శాసించే మెదడు — భాగమూ పనిచేస్తున్నది.

—48 వ పేజీ చూడండి

లాభదాయకమైన లఘు పరిశ్రమ ప్రారంభించండి


"అధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయక మైన వివిధ పరిశ్రమలు వున్నాయి. ఈ పరిశ్రమలలో వున్నవారు చక్కటి లాభాలను ఆర్జిస్తున్నారు. ప్రతి పరిశ్రమను గూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడి పదార్థాలు లభించే చోట్లు, ముడి పదార్థాల కొనుగోలుకు, వాయిదాల పద్ధతిన యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం యిచ్చే సహాయం – యిందులో వున్నాయి. లఘు పరిశ్రమలు ప్రారంభించ దలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు యిందులో వున్నాయి. పుటలు 878, సుమారు 300 బొమ్మలు, ధర రూ. 13/- తపాలుఖర్చు రూ. 1-61. Phone: 229835.

COTTAGE INDUSTRY, (WN-51), P. B. 1262, Jamuna Road, Delhi-6.

ఆయుధాల కొరకు ఆభరణాలను ఇవ్వండి

జాతీయ రక్షణ నిధికి ఉదారముగా విరాళాలివ్వండి

చార్మిస్ మీ ముఖవర్చస్సును మనోహరముగా చేస్తుంది!



ఉత్సాహవంతులుకండి... లాలిత్యం పొందండి... రోజంతా శోభచేకూర్చుకోండి!

తెల్లని, పేదదేర్చే చార్మిస్ మీకు రోజంతా శోభచేకూర్చుటలో సహాయపడుతుంది. చార్మిస్‌యొక్క ఆనందప్రదమైన వాసన మిమ్మల్ని పేదదేర్చుటలో యింద్రజాలములా పనిచేస్తుంది—మిమ్మల్ని ఉత్సాహవంతులను చేస్తుంది...మిమ్మల్ని అందముగా మనోహరముగా కనపడేలా చేయుటలో సహకరిస్తుంది.

చార్మిస్

టాల్కమ్ పౌడర్ ఆనందప్రదమైన వాసన కలిగి వున్నది

CHTP.G.11.TEL

తరచుగా మూత్ర విసర్జన

చక్కెరతోగాని, చక్కెర లేకుండ గాని తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన చిహ్నం. అది శరీర తత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, రోజు రోజుకు రోగిని మృత్యు సమీపానికి తీసుకువస్తుంటుంది. ఆరంభంలో శారీరకంగా కానీ, మానసికంగా కానీ శ్రమపడడానికి అయిష్టత, నడుం నొప్పి, దృష్టి మాంద్యం, తొడల వద్ద తిమ్మిరి, సర్వ సాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనబడుతూ ఉంటవి. ఈ లక్షణాలు గోచరించటంతోనే తగిన చికిత్స చేయకపోతే, వుత్తరోత్తరా అమిత దాహం, ఆకలి, నోరు, గొంతు ఎండుకు పోవుట, దురద, కాళ్లలో సంకటం, బరువు తగ్గటం, శరీరమంతా పొట్లు, కీళ్ల వాతం, కళ్ల పొర, టి. బి, కురుపులు, రాచపుండు, తదితర తీవ్ర వ్యాధులకు గురికావలసి వస్తుంది. "పినస్ చారం" బిళ్లలు వాడి వేలాది మంది శమనం పొంది మృత్యువాత పడకుండా తప్పించుకున్నారు. "పినస్ చారం" బిళ్లలు ప్రాచీన యూనాని వైద్య సిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా అరుదైన మూలికలతోను, వనస్పతుల సారములతోను, స్వాభావికమైన క్షారములతోను తయారు చేయబడ్డవి. ఈ చికిత్స మొదలుపెట్టిన రెండవ, లేదా మూడవ రోజునుంచే అమిత దాహం మూత్రంలో చక్కెర తగ్గి, తరుచుగా మూత్ర విసర్జన చేయటం నిలిచి పోతుంది. కొద్ది రోజులలోనే మీకు సగానికి పైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "పినస్ చారం" ఖర్చు తక్కువ. నిరపాయ మయినది. తీసుకొనడం సులభం. ప్రత్యేక కఠిన పథ్యాలు కానీ, ఉపవాసాలు చేయవలసిన అవసరం కానీ ఉండవు. రోగులు పుష్టికోసం బల ప్రవర్ధకమైన వివిధ పదార్థములను భుజించవచ్చును. కోరినవారికి పూర్తి వివరాలు కల సారస్వతం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్లల ఖరీదు 8.75 న. పై. ప్యాకింగ్, పోస్టేజి ఉచితం.

(SELLING AGENTS)
Barrys Commercial Corporation
(W. A. P.)
27/A, Dhurumtollah Street
CALCUTTA-13.

వనితాలోకం

దేశ రక్షణకు ఆభరణాలు

సి. వైదేహి

నేడు విరివిగా ప్రచారంలో ఉన్నది "మీ ఆభరణాలను దేశరక్షణకు యివ్వండి" ప్రధానమైనది. అందుచే ఈ ఆభరణాలను గురించి చర్చిద్దాం.

మన దేశంలో అనాదినుంచి స్త్రీలు ఆభరణాలు ధరించడం పరిపాటి అయిఉన్నది. ఆభరణాలను ఎక్కువగా పొందిఉన్న స్త్రీ సంఘంలో గౌరవింపబడుతూ ఉండడం నేటికీ ఆచారమై ఉంది. రూపం ఎలా ఉన్నా రకరకాల బంగారు ఆభరణాలను ధరించి, తాను శ్రీమంతురాలిననే భావం ఎదుటివారిలో కలిగించే తాపత్రయంతో ఈ సంపదను ప్రదర్శించడం మనకందరకు తెలిసినదే. పూర్వకాలంలో అయితే కంటెలు, దండకడియాలు, వడ్డాణాలు, చంద్రహారాలు, గాజులు అలంకారాలుగా వాడేవారు. ఒక్కొక్క స్త్రీ తన శరీరంమీద నిత్యం వంద తులాల బంగారం ధరించడం జరుగుతూ ఉండేది. కాలం మారుతూఉన్నకొద్దీ అభిరుచులు కూడా మారుతూనే ఉన్నవికదా ! ఆ ఆభరణాలన్నీ నేడు పురాతన సాంప్రదాయం అయిపోయినవి. పైగా కాను ఆ రోజుల్లో 13 రూపాయలు ఉంటే ఈమధ్యవరకు పందరూపాయలు కూడా అమ్మేవారు. పూర్వం 24 కారెట్ల మేలిమి బంగారంతో ఆభరణాలు చేయించుకుంటే, ఫ్యాషను పేరిట దాని వన్నెలు 22 కారెట్లు, 20 కారెట్లవరకు దిగజారిపోయాయి. పూర్వం వంద తులాల బంగారం ధరించినా, అలిసిపోని స్త్రీలు నేడు 5, 6 తులాల బంగారంతోనే తృప్తిపడే విధంగా ఆధునాతనమైన అనేక ఫ్యాషన్లు అమలులోకి వచ్చాయి. దానితోనే తృప్తిపడుతూఉన్న సోదరీమణులు అనేకమంది ఉన్నారు. దీనికి ఫ్యాషను ఒకటే కారణం కాకపోయినా, మితిమీరిపోయిన జనాభా, అంతకు మించిపోయిన నిత్యకృత్యావసర వస్తువుల ధరలు, ఆకాశాన్నంటే బంగారం ధరలు ముఖ్యప్రతిబంధకాలు అని చెప్పుకోవచ్చును.

ఈ ఆభరణాలు ప్రధానంగా స్త్రీ—ధనముని గౌరవింపబడుతూ ఉన్నవి. భార్యమీద సర్వాధికారమున్న భర్తకూడా స్త్రీ—ధనమైన ఆమె ఆభరణాల వినియోగంలో వెనుకంజ వేసేవాడనడంలో అసత్యం లేదు. ఆర్థికంగా భంగకర పరిస్థితులలో ఉన్నప్పుడు ఈ స్త్రీ— ధనాన్ని పురుషుడు తన అవసరానికి వినియోగించుకొనడంకూడా కలదు. అప్పుడు కూడా భార్య వేసే యక్షప్రశ్నలకు తట్టుకుని, ఆమె ఆభరణాలను సైతం ఉపయోగించుకొనవలసిన తన నికృష్టపరిస్థితిని స్పష్టంగా వివరిస్తేనే గాని, ఆభరణాలు లభించేవికావు. పరిస్థితులు మళ్ళీ సానుకూలమైనప్పుడు, ఆభరణాలను భార్యకు యిచ్చివేయడం జరుగుతున్నది. అందుకే బంగారు నగలు కుటుంబానికి అత్యవసర పరిస్థితులో వినియోగపడే రక్షగా ఉండేవి.

అయితే నేటి దేశ అత్యవసర పరిస్థితిలో ఈ ఆభరణాలు ఏ విధంగా ఉపయోగించడం అన్నది సమస్య. ఆర్థికంగా కుటుంబం విషమ సమస్యలో ఉన్నప్పుడు తమ నగలను త్యాగంచేయడం మన స్త్రీలతో ఆచారమేకదా. దీనికి ఒకరి ప్రోత్సాహం ప్రోద్బలం అనవసరంలేదు. తమ కుటుంబ శ్రేయస్సుకి అన్నీ త్యాగంచేసి కేవలం పసుపుకొమ్మునే మంగళసూత్రంగా ధరించిన త్యాగధనులైన మహిళామణులు మనలో ఎందరో ఉన్నారు. మన కుటుంబాలను మించినది మన దేశం! నేడు మన దేశం అత్యంత విషమ పరిస్థితిలో ఉన్నది. మన జీవన విధానాన్ని, మన స్వాతంత్ర్యాన్ని హరించడానికి చైనా రాకాసి పొంచి ఉంది. ఇప్పుడు దేశానికి కావలసింది బంగారం. మన ఆభరణాలతో గాని మన సైనికులకు ఆయుధాలు రావు. వారికి ఆయుధాలు సమకూరిస్తేనే గాని మన స్వాతంత్ర్యాన్ని, పురాణకాలంనుండి సంక్రమించిన మన సంప్రదాయన్ని కాపాడుకొనలేం. అందుచే మన దేశరక్షణ కర్తవ్యం. ఇది నిస్వార్థ బుద్ధితో మన మ్ఫూర్తిగా చేసినపుడే సత్ఫలితాన్ని యిస్తుంది.

మన హైందవ సమాజంలో పెళ్లిళ్లలో బంగారానికి ఉన్న ప్రాముఖ్యం మరి దేనికీ లేదు. కట్నాల రూపేణా బంగారాన్ని యివ్వలేక ఎన్ని సంసారాలు చితికిపోయాయో మనకు తెలియనిదికాదు. లోగడ వరకట్నాల్ని నిషేధించి ప్రభుత్వం సాంఘిక విప్లవాన్ని తెచ్చింది. ఇప్పుడు 14 కారెట్లను మించిన బంగారంతో ఆభరణాలను చెయరాదనే శాసనంతో ఈ విప్లవం పరిపూర్ణత చెందింది. మహత్తరమైన యిట్టి సాంఘిక విప్లవాన్ని సదుద్దృష్టితో గ్రహించి, ప్రభుత్వానికి ప్రోత్సాహమివ్వడం మన అందరి కర్తవ్యం. నా అభిప్రాయంతో సోదరీమణులంతా అంగీకరిస్తారని ఆశిస్తాను. ★

వనితా వాణి

S-P.M

ఏమనుకొంటారు?

వ్యాసం వాస్తవానికి చాలా దగ్గరగా ఉంది. తెలిసో తెలీకో ప్రతివారికి ఇది అనుభవము అయ్యే ఉంటుంది. ఒకరు ఎంతో ఆపేక్షపడి కొనుక్కున్న వస్తువు, దాని ఫలితం తను పొందకముందే మరొకరికి ఇవ్వాలి అంటే ఎలాటివారి మనసయినా కొంత బాధపడి తీరుతుంది. చదువులేనివారు అడిగారు అంటే అర్థంఉంది కాని, చదువుకొని పెద్ద ఉద్యోగాలు చేస్తున్నవారు అంటే, నిజంగా సిగ్గుపడవలసిన విషయం. అవతల మనిషి ఏమనుకుంటారో అనే జ్ఞానం కూడా ఉండదు.

పేరి భానుమతిశాస్త్రి (బిలాస్‌పూర్)

* * *

వ్యాసంలో శ్రీమతి శారదగారు 'పుస్తకం వనితా విత్తం పరహస్తం గతం గతం' అనే శ్లోక పాదమును ఉపమానముగా వాడినారు. ఈ శ్లోకమందు కవి స్త్రీజాతిని అవమానకరంగా వర్ణించినారు. 'వనితాలోకము'లోని వ్యాసములలో ఇటువంటి శ్లోకములు వాడటం—అది మహిళాజాతికే అవమానకరముగా భావించబడుతుంది. వ్యాసములు వ్రాయబోయే మహిళలు సాధ్యమైనంతవరకు ఇటువంటి శ్లోకములు ఉపమానముగా వాడకుండా జాగ్రత్తపడవలసినదని నా అభిప్రాయము.

అలంపల్లి విమలాదేవి (హైదరాబాదు)

* * *

ఈ 'ఏమనుకుంటారు' అనే జాడ్యం, కేవలం స్త్రీలలోనే కాదు; పురుషులలో కూడా ఉంది. ఏమైనా "ఆది నిష్ఠూరం అంత్య నిష్ఠూరంకంటే చాలా మేలు". అందువలన మొదట్లోనే "ఏమను క... ?" అనుకొని భయపడి, మన మనస్సును మనము కష్టపెట్టుకొనేకంటే, నిష్కర్షగా ఏ విషయములోనైనా మొహమాటపడకుండా ఉండేది మంచిది కాదా!

కుమారి వందారపు పార్వతి (బళ్ళారి)

అందాలకు చిట్కాలు

వైరాణిగారు వ్రాస్తున్న "అందాలకు — చిట్కాలు" వ్యాసంలో లిప్‌స్టిక్, క్రీమ్‌లు, లోషన్లు—ఇవి ఆధునికయుగంలో వాడేవి. మన భారతీయ సాంప్రదాయానికి విరుద్ధము. ప్రస్తుతం ప్రచురిస్తున్నవి ధనికులకు వీలుగా ఉంటవి. పూర్వకాలము భారత స్త్రీలు సౌందర్య పోషణకు ఏయే పదార్థాలు—రీతులు అవలంబించేవారో తెలుపుతారని ఆశిస్తున్నాను.

ఝాన్సీ (ఖమ్మం)

* * *

వైరాణిగారు వ్రాయుచున్న 'అందాలు : చిట్కాలు' అనవసరమైన శీర్షిక. మగవారి అందం ఎలా ఉన్నా, స్త్రీలకు—అందులోనూ ఈరోజుల్లో అందం అత్యవసరమైనదే. నేటి స్త్రీలు అందాన్ని అభివృద్ధి పరచుకోవాలంటే స్నోలు, పౌడర్లు అద్దుకుంటే, లాభంలేదు. ఆ అందం క్షణికం. ముఖ్యంగా స్త్రీలకు మీసాలు అందాన్ని చెడగొడ్తవి. వీటిని పోగొట్టేందుకు ఆధునిక సాధనలు వాడేకంటే, చిన్నతనంనుండి పసుపుతో స్నానం చేస్తూఉంటే అన్నిటికీ మంచిది. మీసాలుకూడా మొలవ్వు.

కృష్ణవేణి (వాల్తేరు)

* * *

" వనితావాణి " లో ప్రచురిత మవుతున్న " అందాలకు చిట్కాలు " అనే శీర్షిక బొత్తిగా బావుండలేదనుటకు చింతించుచున్నాము. వారపత్రికలోని విలువైన స్థలాన్నీవిధంగా వ్యర్థపుచ్చకుండా ఇంకేదైనా జనాదరణ పొందగలిగే శీర్షికలకు వెచ్చించితే మంచిదని నా అభిప్రాయము.

పి. ఎల్. సుశీల (తిరుపతి)

* * *

పై వ్యాసములపై తమ అభిప్రాయన్ని తెల్పుతూ పి. పెద్దపాపగారు వ్రాసిన లేఖ చదివాను.

"భగవంతు డిచ్చిన అందం ఉందిగా! ఈ కృత్రిమ అలంకరణలేల ?" అని వ్రాశారు. అయితే, దేవు డిచ్చిన దేహ ముందిగా అని కృత్రిమ దుస్తులు ధరించకుండా ఉంటామా ? అలాగే ఈ అలంకరణ కూడాను. ఉన్న అందాన్ని ఇనుమడింపజేసికొనేందుకు ఇది ఉపయోగపడుతుంది.

"గాంధీని తలుచుకొనండి. ఖద్దరు కట్టమని దీవిస్తుంటాడు" అన్నారు. ఈ వాక్యం అసందర్భం. అనవసరం. వైరాణిగారు ఖద్దరు కట్టవద్దని అనలేదే !

మాకూ ఉత్తరం వ్రాయ చేతనౌనని ఇలా అర్థంలేని విషయాలు వ్రాయకుండా, సద్విమర్శలు చేసి వనితావాణి శీర్షికను ఫలవంతం చేస్తారని ఆశిస్తూ.

కె. జి. జయరామిరెడ్డి (ఈ. తాండ్రపాడు)

* * *

వైరాణిగారు వ్రాస్తున్న 'అందాలకు చిట్కాలు' నాలుగు వారాలుగా చదువుచున్నాము. అందులో ఒకటి కూడా మన సామాన్య సంసార స్త్రీలకు పనికి వచ్చేవిగా లేవు. ఇటువంటి చిట్కాలు చదివి, అవి బాగుంటాయేమో అని అలంకరించుకోబోతే "అయ్యవార్లంగారిని చేయబోయి కోతిని చేసినట్లు" తయారవుతారు. అందులో మొదటి వ్యాసం మరీ ఘోరంగా ఉన్నది. ఇప్పటికీ మన భారతస్త్రీలు ఆ సినిమా ఫ్యాషను ఈ సినిమా ఫ్యాషను అని చాలా ఎబ్బెట్టుగా అందాలను దిద్దుకుంటున్నారు. రచయిత్రి మొదటి వ్యాసం చివర దేశ కాల పరిస్థితులనుబట్టి అలంకరించుకోవాలని వ్రాశారు. "చిట్కాలు" కూడ సంసార పక్షంగా అందరికు పనికివచ్చే విధంగా దేశ కాల పరిస్థితులను బట్టి చెబితే బాగుంటుంది. ఈ మేకప్‌లు పాలిశ్‌లు మనకు తగినవి కావు.

కె. వి. లక్ష్మి (గజపతినగరము)

శిరోజాలంకారాలు

ఎం. ఎల్. గారి "శిరోజాలంకారాలు" చాలా బాగుంది. ఏవో పిచ్చిపిచ్చి ఇతర దేశాలవారి అలంకారాలను అనుసరించడంకన్న దేశీయ అలంకరణలనే అలంకరించుకొనినచో చాలా బాగుంటుందని నా అభిప్రాయము. ఇదివరలో వైరాణిగారు వ్రాసిన 'అందాలకు చిట్కాలు' వ్యాసంకన్నా ఈ వ్యాసం ఎంతో బాగుగాయున్నది. ముందుముందుగూడా ఇతర దేశాల అనుకరణలను కట్టిపెట్టి, దేశీయ పద్ధతులలో స్త్రీలకు కావలసిన అలంకారాల ..రించి సోదరి రచయితలు వ్రాస్తారని కోరుచున్నాను.

"అం. రాం" (వట్టిమర్తి)

* * *

"శిరోజాలంకారాలు" అనే శీర్షిక ఈ సమయంలో ఎంతమాత్రము తగదనే నా అభిప్రాయం. దేశములో ఒకవైపునుండి "బంగారు నగలపై వ్యామోహము తగ్గించుకోండి" అని ప్రభుత్వం హెచ్చరిస్తూంటే, 14 కారెట్ల నన్ని బంగారంతో చేయించుకో వీలుకాని రాళ్ళవస్తువుల (ఆభరణముల) పై వ్యామోహము రెచ్చగొట్టుట ఏమియూ బాగోలేదు.

శాంతి (బందరు)

* * *

ఈవారం వనితావాణిలో నీ వ్యాసం వ్రాశావా ? అని గబగబ పత్రిక తిరగేశాను. ఎం. ఎల్. గారు వ్రాసిన శిరోజ అలంకారాలు చూస్తే చాలా సంతోషంవేసి తీర చదువుతే ఆశ కాస్తా నిరాశయ్యింది. 'హేర్ స్టయిల్స్' గురించి వ్రాశారేమో అనుకున్నాను సుమండీ ! ఆవిడగారు వ్రాసిన అలంకారాలు చిన్నవాళ్ళకి (అంటే 15) లోపు వాళ్ళకి పనికివస్తాయి. నేను కూడా వాళ్ళలో జత అవుతానుకోండి. ఇప్పుడు చిన్నవాళ్ళ దగ్గరనుంచి పెద్దవాళ్ళ వరకు 'రెండు జడలు' ఫేషన్ అయింది. వదనానికి సాపిటబిళ్ళ మొదలైనవి వర్తకీమణులు పెట్టుకుంటారు. ఖర్మంచాలక ఎప్పుడైనా పెట్టుకున్నా 'ఏం! డాన్స్ స్టార్‌వా ?' అని ఎగతాళి చేస్తారు. పల్లెటూళ్ళలో అవుతే ఎం. ఎల్. గారు వ్రాసినట్లుగా అలంకారం చేసుకున్నా ఏవిధమైన బాధ కలుగదు. పైగా మనలను పొగుడుతారు: 'చూడమ్మా, చక్కగా అన్నీ పెట్టుకుని లక్ష్మీదేవిలా ఉంది' అంటూ మనకు కావలసినన్ని ప్రశంసలు వస్తాయి. ఇవే బస్తీల్లో ఇవి పెట్టుకెళ్ళితే 'అదేమిటోయి! పాతకాలం ముసలమ్మలాగ ఆ వేషం ఏమిటి ?' అంటారు. (పూర్వం ముసలివాళ్ళు కూడా ఈ అలంకారాలు అన్నీ చేసేవారు మరి ఇప్పుడు మనం సింతం అని విడువలేక

శాంతం నాగరికతలలోను లేం. అందుకని దీని దాని దానికి పనికివచ్చేటట్లు 'శిరోజ అలంకారాలు' ప్రచురిస్తే బాగుండేది. పెద్దవాళ్ళకి పనికివచ్చేట్టు 'హెయిర్ స్టైయిల్స్' వ్రాసి, అటు చిన్న పిల్లలకు పనికివచ్చే పిపిటబిళ్ళ మొదలగునవి వ్రాస్తే 'శిరోజాలంకారాలు' వ్యాసం యింకా సొంపుగా, అందంగా, పాత కొత్తల మేలు కలయికగా బాగా ఉండేది.

చిత్తర్వు కాంతాకళ్యాణి (మామిడికోళ్ల)

స్త్రీల సమస్యలు

స్త్రీలు సాధారణంగా ఎదుర్కొనే సమస్యలన్నిటినీ చక్కగా చర్చించారు. రచయిత్రి వ్యాసం ముగించేముందు "ఉద్యోగం చేసే ఆడపిల్లలకు ప్రభుత్వంవారు తగినన్ని వసతిసౌకర్యాలు చేస్తే బాగుంటుంది." అన్నారు. ఢిల్లీ, బొంబాయి, హైదరాబాదు పట్టణాలలో 'వర్కింగ్ గరల్స్ హాస్టళ్ళు' ఉన్నాయి. ఆ హాస్టళ్లలో ఉన్నట్లయితే స్త్రీలు రచయిత్రి తెల్పిన కొన్ని సమస్యల నెదుర్కొనవలసిన పని లేదు. తలిదండ్రులు కూడా ధైర్యముగా తమ పిల్లలను హాస్టళ్ళకి పంపవచ్చు. అటువంటి హాస్టళ్ళు ప్రతి పట్టణములోను ఉంటే బాగుంటుంది.

ఎ. వి. రమణి (న్యూఢిల్లీ)

హైదరాబాద్‌లో ట్రాఫిక్ చాలా, బాగుంటుందని, చాలామంది అంటారు కానీ, ఇలా ఉంటుందనుకోలేదు.

కుమారి మైలవరపు సత్యవతి (రాజమండ్రి)

* * *

హిందీ రానివారికి హైదరాబాద్‌లో చాలా చిక్కుగా ఉంటుంది. తెలుగువచ్చినవారు మాట్లాడరు. ఇంగ్లీషు ఎవరికీ రాదు ! దక్షిణంలో ఇలా ఉంటే హిందీ ఉన్మాదులకు పట్టపగ్గాలే ఉండవు.

ఎస్. గాయత్రి (విజయవాడ)

అలసట

"అలసట" వ్యాసం చాలా బాగుంది. ప్రొద్దస్తమానం పనీ పాటూ లేకుండా కూచున్నచోటునుండి కదలకుండా కూర్చునేవాళ్లకు ఇది ఒక గుణపాఠంలాటిది. ఈ వ్యాసం చదివైనా కొందరు తెలుసుకొంటారని భావిస్తాను.

ఆర్. అమ్మలు (శ్రీకాకుళం)

* * *

ఈ వ్యాసంలో 'అలసట'ను గురించి చాలా చక్కగా వ్రాశారు రచయిత్రి 'ప్రేమ'గారు. వారు వ్రాసినట్లు శారీరిక అలసటలకు 'విశ్రాంతి' అనేది చాలా అవసరమే ! మరి మానసిక అలసటలకు మందేమిటి ? అది విశ్రాంతివలన ఇంకా అధికమౌతుందే !

శ్రీ. ఉషా హేమచందర్ (హనుమకొండ)

* * *

మనదేశంలో స్త్రీలకు పనిమరీ ఎక్కువగా ఉంటుంది. అలసట వచ్చిందంటే ఆశ్చర్యపడనవసరంలేదు. తనపని సిద్ధాంతాలతో అనక పని అధికంగా ఉన్నవారిని విసిగించడం బాగాలేదు.


సి. మమత (మద్రాసు)

చిన్నపిల్లలూ - పెద్దమాటలూ

మా బంధువు అమ్మాయి కూడా ఇలాగే పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుంది. వయస్సుకు చిన్నపిల్లయినా దాని ధోరణి చూస్తుంటే ఆశ్చర్యమేస్తుంది. ఇందులో బాధ్యులు పెద్దవారే అనిపిస్తుంది. అంతగా మాట్లాడే పిల్లలను చిన్న వయస్సునుండే వారిని అదుపులో వుంచితే బాగుంటుంది. చిన్న వయస్సులో అంత పెద్ద మాటలు మాట్లాడే పిల్లలను చూస్తుంటే, జాలి అసహ్యమూ కలుగుతాయి. తల్లులు చిన్న వయస్సునుండే పిల్లలకు మితంగా, మర్యాదగా మాట్లాడటము నేర్పితే వినేవారికి ముచ్చటగా వుంటుంది.

దోర్నాదుల రాజేశ్వరి (నెల్లూరు)

చదువు లావు - బి. వి. సత్యమూర్తి



అతని ఎన్నిక

కన్నడమూలం
త్రివేణి

అనువాదం:
శర్వాణి



అలీ తనదోసిలినిండా గింజలుతెచ్చి పోసాడు.

పెంకుల మీదకూర్చున్న పావురాలన్నీ, గాలికి ఎగిరి వచ్చిన తెలుపు, నీలం, బూడిదరంగుల పత్తి బంతుల్లాగ క్రిందికి ఎగిరివచ్చి, గింజలు ఏరితినటానికి మొదలెట్టాయి. వాటిరెక్కల విదిలింపునుండి వచ్చిన గాలికి మొహంపెట్టి, అలీ ఒక్క నిముషం అలాగే వుండి ఆ తరువాత తన సరుకుమీదికి దృష్టి పోనిచ్చాడు. అతని తీక్ష్ణమైన కళ్ళుగర్వంతో తన పావురాలను చూశాయి. వెంటనే తన తెల్లటి కనుబొమ్మలను ముడివేసి, అలీ "అరె ధూత్ ఆ సన్నాసి బయటికి రాకుండా గూటిలోనే తపస్సు చేస్తుందో ఏమో !" అని గొణుక్కుంటూ తనే నిర్మించిన వెదురు గూటి దగ్గరకువెళ్ళి తీగల తలుపుతీసి ఒక చిన్న గూటిలోకి చేయిపోనిచ్చాడు. బూడిదరంగు పావుర మొకటి,మూలలోనక్కి,బిక్కు బిక్కుమంటూ చూస్తోంది. అలీ తన ఎముకలచేతిని గూటిలోకి పోనిచ్చి, భయంతో ముడుచుకున్న పావురాన్ని బయటికిలాగి "ఎందుకిలా ఉపోసంతో ప్రాణం తీసుకుంటావు" అంటూ సన్యాసిని మిగతా పక్షులవైపు విసిరి

పోదు. అది టపటపా రెక్కలు కొట్టుకొంటూ, గుంపులో కలిసిపోయింది.

అతను పిట్టల్ని దాచిపెట్టిన వెదురు తీసుకొని చీలుస్తూ కూర్చున్నాడు.


ఆ వీధికంతా యమదూతలావున్న అతని చూస్తే, చిన్నపిల్లలు భయంతో బెదురుకునేవారు అతని పేరు వింటే పెద్దవారు, "వాడో సైతాన్" అని మొహం తిప్పుకునేవారు. సైతాన్ అన్న బిరుదు అతడికి సరిగ్గా అతికినట్టుంది.

అతని రూపం వికారంగావుంది. చూసేవాళ్ళకి అసహ్యాన్ని పుట్టిస్తుంది. అతను వీధిలో నడుస్తూంటే ఆరడుగుల ఎత్తుగల అస్థిపంజరం, నడిచినట్టు లేదా అనిపించేది. అతని దేహం, ఎముకలను

41 వ పేజీ చూడండి



జితులూ పరాజితులూ



శివచరణ్

ఆకోనుమంచి తిరిగివస్తూ కారులో కూచుని శేఖర్. దూరంనుంచి చూస్తున్నాడు; డామ్ పూర్తి కావస్తోంది. అబ్బ! ఇటువంటి డామ్ ప్రపంచంలో ఎక్కడా లేదు. ఎంత ఎత్తు! ఎంత విశాలమో!

ఇంకా ఐదు—గంటలు కాలేదు. కూలీలంతా పనిచేస్తూనే వున్నారు. కాని ఉదయంపూట వున్నంత హుషారుగా లేరు. బాగా అలిసిపోయి నీర సంగా, మందంగా కదుల్తున్నట్టున్నారు. దూరం నుంచి చూస్తే చీమలు పాకుతున్నట్టు కనబడు తున్నారు. పెద్దపెద్ద బండలకు తాళ్ళు కట్టి వాటిని కర్రకు తగిలించి ఇద్దరిద్దరు మనుష్యులు కర్రను భుజంమీద మోస్తూ పైకి ఎక్కుతున్నారు. ఒక పక్కనుండి దిగేవాళ్ళు దిగుతున్నారు.

ఎందుకో గాని, రోజూకు ఒక్కసారన్నా కారు ఆపి, ఆ దృశ్యాన్ని చూడందే వుండలేకపొయ్యేవాడు. వాళ్ళ కష్టజీవితం చూసి బాధపడ్తూ వుండేవాడు. పాపం! పొద్దుట్నుంచి సాయంత్రందాకా ఎండలో పిన్నాపెద్దా తాళ్ళు మోసుకుని పైకి వెళ్ళి, దిగుతారా టారో! తాను ఒక్కసారి పైకి వెళ్ళి వచ్చేసరికే కాళ్ళు నొప్పులు పుట్తుండేవి.

శేఖర్‌ది సాధారణంగా జాలిపడే హృదయం. పేదవాళ్ళ కష్టాన్ని చూడలేడు. చూసి, తనకు చేతనైన సహాయం చెయ్యకుండా వుండలేడు. అలవాటుగా ఒక్కసిగరెట్టు వెలిగించి కారును తిన్నగా మర్రివృక్షందగ్గరకు నడిపించాడు. అంతకుముందే ఒక ముసలి వ్యక్తి ఆ వృక్షందగ్గర కూర్చుని ఆ ప్రదేశాన్ని పరికిస్తున్నాడు. వయస్సు డెబ్భై అరవైదాకా వుండవచ్చు. ముడతలు పడిన శరీరం. ఆయన పూర్వం హోదాలో వున్నవాడిలాగానే వున్నాడు. దగ్గరలోనే ఆయన కారు; అందులో డ్రైవరు కూర్చుని వున్నాడు.

శేఖర్ వెళ్ళి ఆయన్ని కలుసుకున్నాడు. ఆయనే తన మామ రాఘవయ్య. ఆయనతో మాట్లాడ టానికి శేఖర్‌కు తీరిక దొరికేది అక్కడే. రాఘవయ్య గారు విశ్రాంతికోసం షికారుగా అక్కడకు రోజూ వస్తారు. ఇద్దరూ అక్కడే కూర్చుని అనేక విషయా లను చర్చిస్తూ వుంటారు. పనులు ఎలా సాగుతున్నవీ, కంట్రాక్టు వ్యవహారాలూ, ప్రభుత్వంవారితో ఏ విషయాల్లో ఎలా జరపాల్సింది వగైరా, తాను చేస్తున్న పనులను గురించి చాలా సలహాలు అడుగుతూ వుంటాడు రాఘవయ్య.

* * *

రాఘవయ్యగారు ముప్ఫయి సంవత్సరాలుగా ఇంజనీరుగాను, కంట్రాక్టరుగాను అనుభవం సంపాదించాడు. నిజానికి ఆయనది కొంచెం కరుకు దనం గల హృదయం. అందుకనే ప్రస్తుతం పాతిక లక్షలదాకా రొక్కం విలువచెయ్యగలిగాడు. ఆయ నకు వున్నది ఒకే కూతురు రమ. తల్లి పోయినప్ప ట్నుంచి, రమను చాలా గారాబంగా పెంచాడు. తనకు వున్న ఒక్క ఆధారాన్ని వదలలేక తన మేనల్లుడు శేఖరానికే ఇచ్చి తనింట్లోనే ఇద్దరిని ఉంచుకున్నాడు.

శేఖర్‌కు చిన్నతనంలోనే తల్లి, తండ్రీ పోవ టంవల్ల తానే చేరదీసి అల్లుణ్ణికూడా తనంత వాణ్ణి చేశాడు. శేఖర్ మామగారి చేతికిందనే వుండి చాలా అనుభవం సంపాదించాడు. రాఘవయ్యగారికి వయస్సు మీరినకొద్దీ శేఖర్ ఆయనకు అండగా వుండేవాడు.

నిజానికి రాఘవయ్యగారంటే శేఖర్‌కు తండ్రి లాంటి అభిప్రాయం వుండేది; రాఘవయ్యగారికీ అంతే. ఆయనకు వున్న రెండు కళ్ళూ రమ, శేఖర్. తనకున్న ఆస్తిని ఇద్దరికీ సమానంగా పెంచేట్టు



బొంబాయి ఆంధ్రమహాసభ
రెండవ బహుమతి కథ

పిలు రాయించి రిజిస్టరు చేశాడు రాఘవయ్య. కాని శేఖర్‌కు ఆయన ఆస్తిమీద ఏమీ ఆశలేదు. అందుకని ఆయనిచ్చే 12 లక్షల రూపాయలకోసం ఎప్పుడూ ఆశించలేదు.

శేఖర్‌ది విశాల భావాలు గల హృదయం. ఈ విషయంలో రాఘవయ్యగారు అల్లుణ్ణి అనేకసార్లు మందలిస్తూ వుండేవాడు. ఎందుకంటే, ఆయనది కొంచెం స్వార్థంతో కూడిన మనస్తత్వం అవటం వల్లే !

శేఖర్‌తో రమ పూర్తిగా ఏకీభవిస్తూండేది ప్రతి విషయంలో. తన భర్తమాటకు ఏ విషయంలోనూ ఎదురు చెప్పేదికాదు. ఇద్దరూ ఒకచోట పెరగటంవల్ల ఒకళ్ల నొకళ్లు బాగా అర్థంచేసుకున్నారు.

రమ చాలా తెలివిగలది. దానికితోడు చదువు, సంస్కారము రెండూ వుండటంచేతనే ఎదుటివాళ్ల మనస్సు నొప్పించకుండా గడిపేది.

శేఖర్ చిన్నప్పట్నుంచి కొంచెం అమాయకుడు. అతనికి ఎంతసేపూ ధర్మం, న్యాయం, సత్యం, అహింస వగైరాలవంటి బుద్ధుని అడుగుజాడలు తప్ప ఇంకేమీ తెలియదు. రేపు అనే విషయం అతనిలో లేదు. తాను ఏ పని చేసినా నిస్వార్థ బుద్ధితోనే చేసేవాడు.

పాపం ! రమకూడా తండ్రిలాగే వున్నట్టయితే శేఖర్ ఏమై వుండేవాడో ! ! !

* * *

సంవత్సరంక్రితం శేఖర్ సాగర్‌దగ్గరకు వచ్చి తన ఆఫీసు తెరిచాడు. మొట్టమొదటిసారిగా తన జీవితంలో చాలా కష్టమైనది, ప్రజలందరికీ లాభదాయకమైనది అయిన కుడివైపున నిర్మాణం చెయ్యవలసిన పెద్దకాలువ.

ఈ కాలవను "మానవులచే నిర్మించబడినది" అనాలి. అది అంత విశాలంగాను,పొడవుగాను,లోతుగాను వుంది. ఇంకొక్క మైలు దూరంలో సాగర్‌లో చేర్చవలసి ఉంది. కాని కాలవకు, సాగర్‌కు మధ్య విశాలమైన కొండ అడ్డుపడటంవల్ల కాలవను సాగర్‌లో చేర్చటం కొంచెం కష్టమైపోయింది. కొండకు పెద్ద సొరంగం చేసి రెంటిని కలపాల్సివుంది.

ఈ పని కష్టతరమైందీ, అపాయాలతో కూడుకొనినదవటంవల్ల దేశంలో పెద్దపెద్ద కంట్రాక్టర్లందర్లోనూ ఎవరూ ముందుకు రాలేక పొయ్యారు. శేఖర్ ధైర్యంగా ముందుకు వచ్చి, ఈ పని తీసుకుని సొరంగ నిర్మాణం ప్రారంభించాడు.

ఈ విషయంలోనే మామగారితో కొంచెం మనస్పర్థలు రావటం కూడా జరిగింది. దీనివల్ల అనేక నష్టాలు వున్నాయి గాని, లాభాలు లేవు. అందుకని, మామగారు ఒప్పుకోలేదు.

దీనివల్ల మూడుకోట్ల ఆంధ్రులకు 'కామధేనువు' కాబోతున్న సాగర్ ఆలస్యం అవుతుందని, ఎంత కష్టపడైనా సొరంగం నిర్మాణం చేసి, పేరు దక్కించుకొని ఆంధ్రులందరకూ ఉపకారం చేద్దామని మొండిగా ధైర్యంచేసి ముందుకు వచ్చాడు శేఖర్ మామగార్ని లెక్కచెయ్యకుండా.

రాఘవయ్యగారు కూడా మొదట్లో ఎలా వున్నా ఇప్పుడు అల్లుడితో మాట్లాడుతూ, తాను ఇచ్చే సలహాలిస్తూ ఉండేవాడు. శేఖర్ కూడా మామగారి మీద గౌరవం పోగొట్టుకోకుండా, ఆయన సలహా అంగీకరిస్తూ ఉండేవాడు కొన్ని విషయాల్లో.

రాఘవయ్యగారు ఎన్నో విషయాలు మాట్లాడి ఇంటికి బయలుదేరాడు. శేఖర్ ఇంకా అక్కడే కూచుని 'సరస్సు దృశ్యాన్ని' తిలకిస్తున్నాడు. రోజూ అక్కడే శేఖర్ ఎన్నో గంటలు కూర్చునేవాడు. అక్కడ ఉంటే, తను ఈ లోకాన్నే మరిచిపోయి మరో లోకంలో విహరిస్తూ వుండేవాడు.

* * *

"అబ్బ! ఎంత పెద్ద సరస్సు ఏర్పడుతుంది! భగవంతుడు ప్రకృతిని సృష్టించేటప్పుడు చాలా దూరం ఆలోచిస్తాడు కాబోలు. అందుకనే ఈనాటి ప్రజలకు పనికివచ్చేందుకు ఇక్కడ సాగర్‌డామ్ నిర్మాణానికి అనుకూలంగా చుట్టూ పెద్దకొండను నిర్మాణంచేశాడు. డామ్ నిర్మాణంవల్ల నీరంతా ఆగిపోయి, పెద్ద సరస్సు ఏర్పడుతుంది. ఎంత లోతు! ఎంత విశాలం! ఆ నీరంతా కాలవలద్వారా భూములను సస్యశ్యామలం చేస్తుంది. అక్కడ సూర్యుడు అస్తమించినప్పుడు. ఆయన ప్రతిబింబం సరస్సులో పడుతుంది. చూట్టానికి ఎంత బాగుంటుందో ? ఇంకెన్నాళ్ళు ? రెండేళ్ళేగా ?"

మెల్లిగా దృష్టిని ఇటువైపు మరల్చాడు. ఎదురుగా విశాలమైన ఖాళీస్థలం. ఈ కొండల్లోనే ఇంత విశాలమైన స్థలం. ఇక్కడే మళ్ళీ విశ్వవిద్యాలయం వెలుస్తుంది. ఇక్కడే వేదఘోషలు, దేవభాష మారుమ్రోగుతవి. ఈ కొండల్లోనే ధర్మం ప్రతిధ్వనిస్తుంది. అందరూ ఏక కంఠంతో శ్రావ్యంగా పాడతారు. ఊహించుకున్నాడు శేఖర్.

"బుద్ధం శరణం గచ్ఛామి—ధర్మం శరణం గచ్ఛామి" చెవిలో వేలకొలది కంఠాలు శ్రావ్యంగా వినిపిస్తున్నాయి. ఎంతో దూరంనుంచి, కొండల్లోనుంచి మారుమ్రోగుతోంది: 'బుద్ధం శరణం గచ్ఛామి!' అదే ధర్మం—సత్యం— అహింస."

అతని కళ్లవెంట నీళ్ళు కారాయి.

దూరంనుంచి వేలకొలది జ్యోతులు ప్రకాశవంతంగా అతని దగ్గరకు వచ్చాయి. ఆ జ్యోతుల్లోనే ఒక రూపం ఏర్పడింది. రూపం చిరునవ్వుతో అతని దగ్గరికి వచ్చింది. అర్ధనిమీలితుడై, చిరునవ్వుతో తన దక్షిణ హస్తాన్ని అతని శిరస్సుపై ఉంచింది ఆ రూపం. శేఖర్ ఆ పాదాల్ని ముద్దుపెట్టుకుందామనుకున్నాడు. ఆ పాదాలమీద వాలాడు. ఎవరి పాదాలు ? బుద్ధభగవానుడివి. ఎంతసేపు అలా వున్నాడో ?

"ఏమండీ" అనే రమ పిలుపు వినగానే ఈ లోకంలోకి వచ్చాడు శేఖర్; కళ్ళవెంట ఆనందబాష్పాలు.

"ఇంకా ఇక్కడే కూర్చున్నారా ?" అంది.

"ఇవ్వాళకూడా చూచాను రమా" అన్నాడు ఆనందంతో.

"ఎవర్ని ?"

"నే నెవరి అడుగుజాడల్లో నడుస్తున్నానో ఆయన్ని."

"ఏమన్నాడు ఆయన ?" నవ్వుతూ అడిగింది.

జవాబు చెప్పలేక ఆమె ఒళ్లో తలదాచుకున్నాడు. ఇది రోజూ వాళ్ళకి అలవాటు.

* * *

ఇద్దరూ ఇంటికి చేరుకునేసరికి చాలాపొద్దుపోయింది. గరుడాచార్యులుగారు డైనింగ్ టేబుల్ దగ్గర అన్నీ ఏర్పాటు చేశాడు. శేఖర్ బాత్‌రూంలోంచి వచ్చి, టేబుల్‌ముందు కూర్చుని గరుడాచార్యులుగారిని పలకరించాడు.

"ఆచార్యులుగారూ ! ఇంకా నాల్గురోజులు వరసగా ఈ బెండకాయకూర చేశారంటే, నా నాలుక్కి పక్షవాతం వచ్చేస్తుంది."

"అబ్బాయిగారు! నాకుమాత్రం రోజుకో కూర మార్చి, చేసిపెడ్దామని లేదుటండీ? మార్కెట్టుకి వెళ్తే మాగిపోయిన దోసకాయలు, కుళ్లిపోయిన టొమాటాలు. వంకాయలు తెద్దామంటే అవి పుచ్చిపోయిన— చోటల్లా ఆపరేషన్‌చేయటం ప్రారంభిస్తే కూర ముక్కలు తరిగే లోపల కనీసం యాభై ఆపరేషన్లన్నా చెయ్యాల్సివస్తుంది. నన్నేంచెయ్యమంటారండీ !" అంటూ మెళ్ళో జందెంతో వీపు గోక్కుంటూ, వంటింట్లోకి దారితీశాడు.

"మీ మంచితనం ఈ మధ్య చాలా ఎక్కువైంది" అంది రమ మంచినీళ్ళు తాగుతూ.

అర్థంకాక, ఆమెవైపు చూచాడు శేఖర్.

"దానికెవతెకో ముసలిదానికి మూడువేలిచ్చారట్టగా, దానకర్ణుడిలాగా."

శేఖర్ మనస్సు చివుక్కుమంది. రమ ఇలా మాట్లాడుతుందనుకోలేదు. తాను మూడువేలిచ్చిన మాట నిజమే. దానికి కారణం తను. నిన్న ఒకామె కొడుకు సొరంగంలో మందు అంటిస్తూ, అది పేలేసరికి అక్కడే ప్రాణంపోయింది. చెట్టంత కొడుకు తనకు ఒక్కడే ఆధారం కావటంచేత దాని తల్లి గుండెలు

—38 వ పేజీ చూడండి

కొంపెల్ల కృష్ణమూర్తి

ఏమనే భ్రమరమా!
ప్రియుడు చెప్పిన మాట
చెలి చెంత మెల్లగా
చేరి పల్కవె చల్లగా!
కడకంటి చూపులో
కనుమాట పల్కను
కడలిదారి బట్టి
ఎకర బొసగను ముంచి...ఏమనే
అంధకారపు రాశి
రా కాశిమై మించ
అపుగాము తెలుగక
ఎందు దాగొన్నాడో...ఏమనే.
నిశియాంత నిసుమంత
కనుమూత కనలేక
మనసంత ప్రభుచింత
పొంగ భాగ్యమునుండె....ఏమనే.
తెమ్మి నమ్మిన తెమ్మి
భావనమున పడియుండె
కదలి రాడేంతే
వెలుపు చూపు తేను ...ఏమనే

గ్రహస్థితి

కర్కాటకంలో అంగారక రాహువులు; మకరంలో శుక్ర, శని, కేతువులు; కుంభంలో సూర్య బుధులు; మీనంలో గురువు; కటక సింహ, కన్య, తులలో చంద్రుడు.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

సమయం మంచిది. మనస్సులో మెదిలిన భావాలను చక్కగా క్రియారూపంలోకి తీసుకొని రాగలుగుతారు. ధనవ్యయమును గురించిన ఆందోళన తగ్గుతుంది. అధికారుల అండ లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు చాలా ప్రశాంతంగా జరుగుతవి. పెద్దగా ధనవ్యయం చేయవలసిన పనులలో పాల్గొనవలసి ఉంటుంది. వ్యవహార రంగంలో అనుకూలంగానే కనబడుతున్నా, ముందుగా నిర్ణయించుకోవకపోవటంవల్ల సమయంలో మనస్సు ఆందోళనకరంగా ఉండవచ్చు. బంధువుల వద్ద నుంచి శుభవార్తలు తెలుస్తవి. ప్రయాణాలు సులభంగా జరుగకపోవచ్చు. లెక్కలలోను, వ్రాతలలోను జాగ్రత్త అవసరం. 9, 10 తేదులలో మంచి పేరు, ధనప్రాప్తి.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

ప్రస్తుతం కారణంలేకుండానే భయం తోస్తుంది. ఆరంభించిన పనులను కూడా ఒక సమయంలో విరమించవలసివస్తుంది. అయితే దైవానుగ్రహం వల్ల ఫలితం లోపించదు. క్రొత్తవారి స్నేహం లభిస్తుంది. వృత్తిలో క్రొత్త పద్ధతులను అనుసరించటంవల్ల జయం సాధించగలుగుతారు. కుటుంబంలోని రకరకాల సమస్యలు క్రమక్రమంగా తీరిపోయి, మనశ్శాంతి లభిస్తుంది. ధనాదాయ విషయంలో గల ప్రతిబంధకాలను తొలగించుకొన గలుగుతారు. ముఖ్యంగా మీ సుఖాన్ని గమనించుకొనటం అవసరం. కలహ ప్రసంగాలను ఆరంభంలోనే త్రుంచటానికి ప్రయత్నించండి. శుభంగా ధనవ్యయం.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ముందుగా తమాషాగా అనుకున్న మాటలనే యథార్థంగా ఆచరించవలసివస్తుంది. అనేక విష



దైవజ్ఞ పోతూరి శ్రీరామమూర్తి

8-3-1963 శుక్రవారము మొదలు
14-3-1963 గురువారము వరకు

యాలలో పోటీపడి జయం పొందగలుగుతారు. శత్రువర్గం మీమీద కన్నువేసి ఉన్నదనే విషయం మరువవద్దు. డబ్బు ధారాళంగా ఖర్చుపెట్టవలసిన అవసరం వస్తుంది. స్వయంగా ఏ ప్రయత్నం ఆరంభించినా ముందు కొంత నిదానం తప్పదు. పెద్దవారి స్నేహం ఈ సమయంలో అక్కరకు వస్తుంది. సమయంలో మరచిపోయిన పనులు ప్రస్తుతం ప్రతిబంధకంగా తయారు కావచ్చు. జాగ్రత్త తీసుకోవండి. శుభకార్యాలు అనుకూలిస్తవి. కాని శ్రమ, ఆందోళన అధికం. కోర్టు కచేరీలలో మాటకు విలువ లభిస్తుంది. 10, 11 తేదులలో బంధువుల రాకపోకలు, ధనలాభం.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

సాధారణంగా ఎన్ని చిక్కులున్నా సులభంగా దాటగలమనే ధైర్యం లభిస్తుంది. ఆరోగ్యం విషయంలో ఎప్పటికప్పుడు జాగ్రత్త అవసరం. లాభవార్తలు తెలుస్తవి. ఏ వ్యవహారంలోను మీరు అనుకున్నంత చిక్కు ఏమీ ఉండదు. ఈ సమయంలో మీ శక్తి సామర్థ్యాలు బాగా రాణిస్తవి. రాజకీయాలలో పాల్గొనగల అవకాశాలు బాగా లభిస్తవి. తరచు ప్రయాణాలు చేయవలసి ఉంటుంది. ఇంతకుముందున్నటువంటి విసుగుదల క్రమంగా పోతుంది. వృత్తిలో విజయం పొందగలుగుతారు. సాహిత్య వినోద రంగాలలో మీ పరిశ్రమ చక్కగా ఫలిస్తుంది. మొదట ఆందోళన, శ్రమ తప్పవు. 11, 12తేదులలో శుభవార్తలు, పనులలో క్రొత్త ఉత్సాహం.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

తిరుబాటు తక్కువ. జరిగే పనులకన్నా జరగని

ఈ వారము ధరలు

నూలు ధరలో పెద్ద హెచ్చు తగ్గులుండవు. స్థిమితంగా ఉంటుంది. మినుములకు ధర తగ్గుముఖం పట్టవచ్చు. మాపులు, మాపుల నూనె ధరలు మరికొంత తగ్గి, వారం రెండవభాగంలో కొద్దిగా పెరుగుతవి. చింతపండు ధర తగ్గుతుంది. వేరుశనగపప్పు ధర తగ్గి, పెరుగుతుంది.

పనులఆలోచనలతో కాలక్షేపంఅవుతుంది. మధ్యమధ్య మిమ్ములను మీ మిత్రులు ప్రోత్సాహపరుస్తూ ఉంటారు. వ్యాపార, వ్యవహారాలలో నిదానంగా అభివృద్ధి కలుగుతుంది. పిల్లలఆరోగ్యం లోపిస్తూ ఉంటుంది. దుబారా ఖర్చులు పెరుగుతవి. గౌరవం బాగుంటుంది. ఒకప్పుడు అధికారుల ధోరణి గమనించలేక మోసపోయే అవకాశాలున్నవి. ప్రతిపనీ మీరే జ్ఞాపకంపెట్టుకుని సకాలంలో జరుపుకోవటం అవసరం. నిర్మొహమాటంగా సమాధానం చెప్పవలసిన పరిస్థితులు వస్తవి. కార్యభారంతో పాటు, విసుగుదలకూడా పెరుగుతుంది.

* * *

కన్య :

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

అన్ని విధాలా స్థిమితం లభిస్తుంది. గత విషయాలను గురించిన ఆందోళన తొలగుతుంది. కుటుంబంలో శాంతి, సుఖము లభిస్తవి. చాలావరకు ఋణ, శత్రు బాధలు తొలగిపోతవి. వృత్తిలో మీరు అనుకున్న పద్ధతులలో పనులు సాగించగలుగుతారు. ప్రస్తుతం ఇతరుల ఆలోచన మీకు అంతగా వచ్చకపోవచ్చు. వ్యవహార రంగంలోమాత్రం పెద్దగా అభివృద్ధిని సాధించలేకపోతారు. సంఘంలో మీ మాటకు విలువ లభిస్తుంది. ఒక ప్రక్క పోటీ వస్తున్నా, మీ ధైర్యమే మిమ్ములను ముందుకు తీసుకొని వెళుతుంది. వారాంతంలో కుటుంబంలోని వారి ఆరోగ్యం బాగుండదు. 12, 13 తేదులలో ధనవ్యయం; శుభ ప్రసంగాలు.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

ఈ వారం ధనాదాయం బాగుంటుంది. అంతకన్నా, ముఖ్యంగా మాట చలామణి, సంఘంలో స్నేహ ప్రతిష్ఠలు పెరుగుతవి. మీ అశ్రద్ధవల్ల సుఖం పొందలేకపోతారు. కలహప్రసంగాలు రాగల అవకాశాలున్నవి. అటు కొంచెం ఓర్పు వహించి ముందుగానే

త్రుంచివేయటం అవసరం. ముఖ్యంగా వ్యవహార పత్రాలు, వృత్తికి సంబంధించిన వార్తలు బయట పడకుండా జాగ్రత్తపడటం మీ కర్తవ్యం. సుఖంగా కాలం జరుగుతుంది. ఇతరులవద్దనుంచి రావలసిన ధనం వస్తుంది. పై అధికారుల మంచి తనం లభిస్తుంది. ఇంతకుముందు నిరుత్సాహంతో విరమించుకున్న పనులు క్రమంగా ఒక స్థితికి తీసు కొని రాగలుగుతారు. శ్రమ అధికం.

*   *   *

వృశ్చికం:

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

ముందు యోచన లేకుండా చేసిన పనులవల్ల విచారపడవలసివస్తుంది. సమయంలో ధైర్యం అవసరం. మంచివారి సలహాతో ముందుకు వెళ్ళటానికి ప్రయత్నించండి. వ్యవహారాలు జయం అవుతవి. విద్యాభివృద్ధికరమైన సమయం. కుటుంబ విష యాలలో మంచి మార్పు గోచరిస్తుంది. ఆదాయం బాగుంటుంది. పట్టుదలలు పెంచుకొనవద్దు. భాగ స్వామివంటివారితో అభిప్రాయభేదాలు వచ్చి క్రమంగా సమసిపోతవి. ప్రయాణాలు సుఖంగా జరుగుతవి. వృత్తి ఉద్యోగాలలో పైవారిని మెప్పించ గలుగుతారు. సాహస కార్యాలలో ప్రవేశించవద్దు. వారాంతంలో చోర భయం. 13, 14 తేదులలో ఖర్చులు అధికం, కష్టవార్తలు.

*   *   *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

స్వయంకృషి మీదనే ఆధారపడవలసిన సమయం. మామూలుగా ఉన్న కార్యభారమే కాక మరికొంత పైన పడే అవకాశాలున్నవి. వృత్తిలో పేరు బాగున్నా ప్రస్తుతం ధనాదాయం అంత తృప్తికరంగా తోచదు. ప్రయాణాలు అనుకూలించే అవకాశాలు తక్కువ. మిమ్ములను సూటి మాటలతో నొప్పించ టానికి ప్రయత్నించే వారుంటారు. ఇంతకు ముందుకన్నా మీ ఆరోగ్యం బాగుంటుంది. దుర్గా స్తోత్ర పారాయణం జరుపుకొనండి. వ్యవహార రంగంలో పోటీ తొలగుతుంది. మనశ్శాంతి లభి స్తుంది. సమయానికి తగినట్లు బుద్ధి వికసిస్తుంది. 10, 11 తేదులలో శ్రమ, శుభవార్తలు.

*   *   *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

ధైర్యం కలుగుతుంది. అయితే వృత్తి, వ్యవహారా లలో మధ్యమధ్య కొన్ని ప్రతిబంధకాలు, అసం తృప్తి కనిపిస్తూ ఉంటవి. ప్రత్యక్ష అపకార సూచ నలు మాత్రం ఉండవు. కుటుంబంలోనివారి ఆరో గ్యాది విషయాలలో మంచి మార్పు గోచరిస్తుంది. వృత్తిలో తటస్థపడేవారిని తొందరగా నమ్మ వద్దు. సాధ్యమైనంతవరకు ఇతరుల వ్యవహారాల జోలికి పోకుండా ఉండటం అవసరం. ఎప్పటికప్పుడు చిన్నచిన్న పొరపాట్లు చేస్తూ ఉంటారు. సంఘ కార్యాలలో నిష్ఠురాలు అధికం. ఖర్చులు పెరుగు తవి. పడమర దిక్కునుంచి లాభవార్తలు తెలుస్తవి. వారాంతంలో అధికారుల స్నేహం లభిస్తుంది. 8, 9 తేదులలో కార్యభంగం, మనశ్శాంతి బాగా తగ్గుతుంది.

*   *   *

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా., శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)


శక్తికి మించిన పనులు; అయితే చేయక తప్పని సరి పరిస్థితి. గౌరవం, పదిమంది ఆదరణ లభిస్తవి. సమయానికి ఇబ్బంది పడకుండా వ్యవహార రంగంలో సహాయం లభిస్తుంది. క్రొత్త మార్గాలలో ధనా దాయ ప్రయత్నాలు ఫలిస్తవి. స్థిరాస్తులవంటి వాటిమీద ధనం వినియోగిస్తారు. మధ్య మధ్య వచ్చే మార్పులను సమర్థించుకొని ముందుకు పోగలుగుతారు. యంత్రాలు, వాహనాలు మొద లయిన వాటిని ఉపయోగించటంలో సాహసంగా ప్రవర్తించవద్దు. ముందుముందు ఏదో లభిస్తుం దని, చేతిలోని అవకాశం వదలవద్దు.

*   *   *

మీనం:


(పూ. భాద్ర 4 పా., ఉ. భాద్ర, రేవతి.)

సాధారణంగా ఈ సమయంలో ఏ విధంగాను లోపం కనుపించదు. గ్రహబలంవల్ల విశ్వాసంతో సహాయంచేసేవారు లభిస్తారు. సాహిత్య వినోద విషయాలలో పాల్గొంటారు. తలవని తలంపుగా వృత్తిలో గౌరవప్రదమైన అభివృద్ధి కనుపిస్తుంది. మీ ద్వారా ఒకరి వార్తలు మరొకరి వద్దకు చేర కుండా జాగ్రత్త వహించండి. పిల్లల ఆరోగ్యం లోపిస్తుంది. కాని, పెద్దగా చిక్కు ఏమీ ఉండదు. మీమీద ఉన్న కార్యభారాన్ని వెంటవెంటనే తగ్గించు కొనటానికి ప్రయత్నించండి. సంచారము, పనులలో శ్రమ ఉంటవి. కార్యసిద్ధి పొందగలుగుతారు. వారాం తంలో దుబారా ఖర్చులు పెరుగుతవి. మాటమీద మాట పెరిగి కలహ రూపం పొందవచ్చు; సమ యంలో గుర్తుంచుకొనండి. ★



మేకప్‌మాయా? తారుమారా?

—'శారద' (విజయవాడ)



జరిగిన కథ

దుర్గాప్రసాద్, విశ్వేశ్వరరావు కుమారుడు; భార్య అనసూయమ్మను హింసిస్తూ ఉంటాడు. దుర్గాప్రసాద్ కుమార్తె శ్రీదేవి జగన్నాథం వద్ద సంగీతం నేర్చుకుంటూ ఉంటుంది. సంపన్న కుటుంబీకుడే అయినా దుర్గాప్రసాద్ పిల్లలను, భార్యను ఉపేక్షించి, త్రాగుడూ, స్త్రీలోలతలకు అలవడతాడు. ఒకనాడు అనసూయమ్మను పొడిచి గాయంచేసి వెళ్ళిపోతాడు. గాయం మానాక, విశ్వేశ్వరరావుగారి విధవప్ప చెల్లెలు సుభద్రమ్మ అనే ఆమెను శ్రీదేవికి అత్తయ్య అని పరిచయం చేసింది. అక్కడ శ్రీదేవికి ఆమె మరిది వేణుతో పరిచయమై, అతనంటే ఆకర్షణ ఏర్పడుతుంది. శ్రీదేవికి, శ్యామల, సావిత్రి అనేవారు ఆత్మీయులౌతారు. కాలేజీ విద్యార్థిని నళిని వేణుని ప్రేమిస్తుంది. వేణూ శ్రీదేవులు, పారిపోయి వివాహం చేసుకుంటారు. మోజుతీరిన వేణు శ్రీదేవిని నిరాదరిస్తాడు. సావిత్రి శ్రీదేవిని ఓదారుస్తుంది. శ్రీదేవి పుట్టింటినుండి డబ్బు తెప్పించలేదనే కోపంతో వేణు ఇల్లు వదలి పోతాడు. శ్రీదేవికి సావిత్రి తన కథ చెబుతుంది.

(గత సంచిక తరువాయి)

ఆమె మాటలు వింటూ, అచేతనంగా ఆమె వైపు చూస్తూ ఉండిపోయిన సావిత్రి, శ్రీదేవులకు ఆమె ఆగగానే కొద్దిగా కదలిక వచ్చింది. "అబ్బ! ఎంత మంచి మాటలు చెప్పారు" అంది శ్రీదేవి. సరస్వతీ బాయ్ నవ్వింది.

"మంచి మాటలు ఆచరణలో పెట్టాలి. విని ఊరుకోకూడదు; తెలుసా?" అంది ఆమె శ్రీదేవి నుద్దేశించి.

"అలాగేనండి. ఇన్నాళ్ళూ నేను చాలా సంకుచిత హృదయంతో జీవించాను. మీరు నా కొక విశాల దృక్పథం కలుగ చేశారు. ఇక ఆ దృక్పథంతో జీవిస్తాను" అంది శ్రీదేవి.

"నాలో మీరు చెప్పిన భావాలు చాలావరకు ఉన్నాయి. కాని, ఒక్కొక్కప్పుడు, సంఘంలో స్త్రీల స్థానం తల్చుకుంటే చాలా నిరుత్సాహం కలిగి, ఈ భావాలన్నీ అందని ఆశయాలలా కన్పిస్తాయి. చాలా నిస్పృహ కలుగుతూంటుంది" అంది సావిత్రి.

"అందుకే గొప్ప కార్యాలు సాధించటానికే కాదు, నిత్య జీవితంలో సమస్యల నెదుర్కోడానికి కూడా ధైర్యం, సహనం కావాలి. మన స్త్రీజాతికి ఈ రెండింటినీ భగవంతుడు ప్రసాదించాడు. వాటిని వినియోగించటం అత్యవసరం" అంది సరస్వతీ బాయ్. ప్రతి విషయంలోనూ, ఏవిధంగా ఆటంకాలు ఎదురవుతూంటాయో, వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలో ఆమె వారికి చెప్పింది. ఆమె చెప్పే మాటల తీరు అధికారయుతంగా, బరువుగా ఉంటుంది. ఆమె ముఖంలో మాట్లాడుతున్నంతసేపు ఒక వెలుగూ, ఉత్సాహం కన్పిస్తాయి. ఆమెతో మాట్లాడిన వారెవరైనా, ఆమె ప్రభావానికి లొంగి తీరుతారు.

రాత్రి సరస్వతీబాయివద్ద సెలవు తీసుకొని, ఇంటికి వెళ్ళే సమయానికి శ్రీదేవిలో ఎంతో మార్పు

త్సాహం ప్రవేశించింది. సరస్వతీబాయ్ ఆదేశం ప్రకారం తను ముందు విద్య నభ్యసించదల్చుకొంది. ఆ రాత్రి, ఆమెకు నిద్రపట్టలేదు. సరస్వతీబాయ్, శ్రీదేవి—తానింతవరకూ ఎరుగని ప్రపంచాన్ని చూపింది. తనకు తన చుట్టూవున్న వాతావరణంతప్ప ఇతర మేమీ తెలియదు. సరస్వతీబాయ్ ఎన్నో వూళ్ళు చూసింది. ఎంతోమంది గొప్ప గొప్ప వ్యక్తులతో మెలిగింది. ఎన్నో మహత్తర ఆశయాలు సాధించింది. 'మహిళా సమాజ్' స్థాపించి, దానికి ఎంతో సేవ చేసింది. ఎంతో త్యాగం, ధైర్యం, విజ్ఞానం, వివేకం ఆమెలో ఉన్నాయి. స్త్రీలు తల్చుకుంటే ఏమేమి సాధించగలరో ఆమె చేసి చూపించింది. అంతటి మహత్తర ఆశయాలముందు, అంత సేవానిరతి, త్యాగం, పూనిక, దీక్షలముందు వ్యక్తిగత కష్టాలు ఎంత అల్పంగా కన్పిస్తాయి! వాటిని లెక్క చెయ్యడం ఎంత నీచమైన విషయం! ఎంత బలహీనత! తాత్కాలికంగా, వ్యక్తిగత బాధలు మనిషిని చాలా క్రుంగదీశేస్తాయి. తన గురించి ఆ బహిరంగ సభలో స్త్రీలూ, పురుషులూ ఆ విధంగా ఆడిపోసుకోవడం విన్నప్పుడు తన మనస్సు కెంతో కష్టం కలిగింది. తను ఇక బయటికి రాకూడదనిపించింది. ఆ మాటల్ని భరించలేకపోయింది.

ఒకొక్కప్పుడు ఇటువంటి మాటలు భరించలేక కొందరు ఏ ఘోర కార్యాలకో తెగిస్తారు. కాని, అది మానవధర్మంకాదు! సరస్వతీబాయ్‌ని చూచిన కొద్దీ, అటువంటి పనులు ఎంత తెలివితక్కువో తెలుస్తోంది. ధైర్యంగా సంఘాన్నెదిరించి, ఉన్నతాశయాలని సాధించిన వ్యక్తి జీవితం ఎంత ఉన్నతి నందుతుందో, సరస్వతీబాయే నిదర్శనం.

శ్రీదేవి, మర్నాడు తను, తల్లితో చదువుకుంటానని చెప్పినప్పుడు అనసూయమ్మ, 'అలాగే చదువుకో' మంది. జయమ్మకీ, విశ్వేశ్వరరావుగారికీ అంతగా ఇష్టం లేకపోయినా, శ్రీదేవి ఇంట్లోనే ప్రయివేటు మాష్టరుచేత చెప్పించుకుంటూ, మెట్రిక్‌కు కట్టడానికి అంగీకరించారు. ఒక రిటైర్డు హైస్కూలు టీచర్ని అందుకు ఏర్పాటు చేశారు. ఆయనకు చాలా ఓపిక వుంది. శ్రీదేవికి ప్రతి విషయం బోధపడేటట్టు చెప్పేవాడు.

కొంత వయస్సు గడిచిపోయిన తరువాత చదవడం చాలా కష్టమని శ్రీదేవి గ్రహించింది. ఇంగ్లీషూ, లెక్కలూ నేర్చుకోవడం ఎంతో కష్టంగా ఉండేది. సైన్సూ, చరిత్రా ఎందుకు చదవాలో అసలామెకు బోధపడేదికాదు. అశోకుడూ, చంద్రగుప్తుడూ మంచి పనులు చేశారని, ప్రతి విద్యార్థీ తెలుసుకోకపోతే వచ్చే నష్టమేమిటో ఆమెకు అర్థం కాలేదు. చెట్లూ, పువ్వులూ, కాయలూ, వీటి గొడవ అన్నీ సైన్సు పేరంక్రింద పిల్లల్ని చదవమనడం ఆమెకు చాలా అన్యాయమనిపించేది. రోజూ రాత్రి పూట పాఠ్యపుస్తకం పట్టుకోగానే ఆమెకు నిద్ర వచ్చేది. భౌతిక, రసాయనిక మార్పులకుగల తేడాల గురించి ఆమెకు ఎన్నిసార్లు చదివినా, బోధపడేది కాదు. చివరికి పుస్తకాన్ని గోడకేసి విసిరికొట్టాలనిపించేది! చదువు, చదువు, అని అందరూ చెప్పేవాళ్ళే గాని, చదువంటే ఎంత కష్టమో వాళ్ళకేం తెలుసు. ఆమెకు ఇంగ్లీషు కొద్దిగా చదవడం అలవాటయింది. రాత్రిపూట కూర్చుని ఇంగ్లీషు పుస్తకం తెరిచే సమయానికి, రజని ఏడవడమో, లేకపోతే క్రిందనుంచి ఎవరో పిలవడమో జరిగేది. లెక్కలు నేర్చుకోవాలంటే భయంవేసింది. అసలు లెక్కలు ఎక్కాలే రావు. అందుకని ఏ లెక్క చేసినా తప్పే. ఒక్కదానికీ జవాబు వచ్చేదికాదు. తనకు అసలు చదువు వస్తుందా? అని ఆమెకు భయం కలుగుతూండేది. ఇంత కష్టపడీ, తను చదివితే పరీక్ష ప్యాసవగలదా అని ఆమెకు సందేహంగా ఉండేది. అప్పుడప్పుడు సావిత్రి దగ్గర ఈ అభిప్రాయాలు వెల్లడి చేస్తూండేది. సావిత్రి ఆమెను అధైర్యపడవద్దనీ, కష్టపడి చదివితే తప్పక ప్యాసవగలదనీ చెప్తూ, ప్రోత్సహిస్తూండేది.

ఒకనాడు శ్రీదేవి పెరట్లో నౌకరుకి మొక్కల్నెలా పెంచాలో చెపుతూంటే, ప్రక్కఇంట్లోంచి ఒక చక్కని పాట విన్పించసాగింది. ఆ పాటలోని మాధుర్యానికి ఆమె చాలా ముగ్ధురాలై, ప్రక్క ఇంటికీ, తమ ఇంటికీ మధ్య అడ్డుగావున్న గోడకు దగ్గరగా వెళ్ళింది. ఆ గోడ అంత ఎత్తైనదికాదు. ప్రక్కయింటివాళ్ల గది—ద్వారం వద్ద నిల్చుంటే శ్రీదేవి, వాళ్ల పెరట్లోని మనుష్యులు కన్పిస్తారు. అలాగే ఈ గోడవద్ద నిల్చుంటే ప్రక్కయింటి గదివద్ద నిల్చున్న మనుషులు కన్పిస్తారు. శ్రీదేవి ఆ గోడవద్ద నుల్చొని పాట వినసాగింది. ఆమె దృష్టి కూడా గదివైపేవుంది. పాట అకస్మాత్తుగా ఆగిపోయి, ఆ గదిలోంచి ఒక స్త్రీ వచ్చింది. ఆమె అందంగా, పొడుగ్గా వున్న ముప్ఫై ఏళ్ళ వ్యక్తి. గుండ్రటి మొహం, పెద్ద కళ్ళూ, చాలా ఆకర్షణీయంగా వుంది, ఆమె మొహం. శ్రీదేవి ఆమెవైపు చూచిన సమయంలోనే, ఆమె శ్రీదేవివైపు చూసి చిరునవ్వు నవ్వింది. ఆమె మొహంలోని స్నేహభావం శ్రీదేవిని బాగా ఆకర్షించింది. తను కూడా చిన్న మందహాసం చేసి, గోడకు దగ్గరగా వచ్చింది.

"మీరేకదూ ఇప్పుడు పాడింది" అని అడిగింది శ్రీదేవి.

"అవును" అంటూ, ఆమె కూడా గోడ దగ్గరికి వచ్చింది.

"చాలా బావుంది. ఎవరి దగ్గరైనా నేర్చుకుంటున్నారా?"

"కొన్నాళ్ళు జగన్నాథంగారివద్ద నేర్చుకున్నాను. ప్రస్తుతం ఎవరివద్దా నేర్చుకోవటంలేదు."

"నాకూ జగన్నాథంగారే చెప్పారు. ఇన్నాళ్ళబట్టీ మీ పాట వినలేదండీ. నాకు తెలియనే తెలియదు."

"నేనూ, మిమ్మల్నెప్పుడూ సరిగ్గా చూడలేదు. మేమీ ఇంట్లోకి వచ్చి ఆర్నెల్లే అయింది. మీరు విశ్వేశ్వరరావుగారి..........?"

"మనవరాల్ని" అంది శ్రీదేవి.

"ఓ! మీపేరు శ్రీదేవికదూ?" అందామె. ఆమెకు, తానంతకుముందు విన్న విషయాలు జ్ఞాపకమొచ్చినట్లనిపించింది.

"మీ పేరు?" అని అడిగింది శ్రీదేవి.

"నా పేరు శారద. మా ఇంటికి రండి" అని ఆమె ఆహ్వానించింది. శ్రీదేవికి ఆమె మొహంలో ఏదో అభిమానం, ఆప్యాయతా కన్పించాయి. ఎందుచేతో ఆమె ఆహ్వానం నిరాకరించ బుద్ధివెయ్యలేదు శ్రీదేవికి. "అలాగే, సాయంకాలం వస్తాను" అంది.

శారద మొహంలో చిన్న భయం—నీడ కన్పించింది. "సాయంకాలం వారు ఇంటికి వచ్చేస్తారు. మధ్యాహ్నం రండి."

ఆమె అలా అనడం శ్రీదేవికి ఆశ్చర్యం కలిగించింది. భర్తంటే ఆమెకు చాలా భయం కాబోలు అనుకుంది. "సరే అలాగే రేపు మధ్యాహ్నం వస్తాను" అంది శ్రీదేవి.

తరువాత ఇద్దరూ ఇళ్ళల్లోకి వెళ్ళిపోయారు. శ్రీదేవికి శారద, 'మీ పేరు శ్రీదేవికదూ?' అని అనడంలో తన గురించి ఆమె అంతకుముందే విని ఉన్నట్లు తోచింది. బహుశా, తన పెళ్ళి సంగతీ, తరువాత జరిగిన సంగతులూ విని ఉంటుంది. అందులో ఆశ్చర్యపడవలసినదేముంది! ఎక్కడో బహిరంగ సభలోనే తన గురించి కొందరు అలా మాట్లాడుకున్నారు! ఇక ఇరుగు పొరుగు వారికి తెలియడంలో విశేషమేముంది! ఆవిడకు తనమీద మంచి అభిప్రాయం లేదేమో? అటువంటప్పుడు తను వాళ్లింటికి ఎందుకు వెళ్ళాలి?—అయినా ఆమె మొహంలో ఏదో ఆప్యాయత ఉంది. పైగా లోకం తనను గురించి ఏమనుకొన్నా, తను లెక్క చెయ్యకూడదని అంతకు పూర్వమే తీర్మానించుకుంది. తను జీవితంలో ఎన్ని కష్టాలెదుర్కోవలసివచ్చినా సంసిద్ధురాలైంది. కూపస్థ మండూకంలా ఇంట్లోనే కూర్చోడంవల్ల దిగులుగా కూడా ఉంటుంది. పలువురితో స్నేహం చేస్తే ప్రపంచ జ్ఞానమైనా వస్తుందని సావిత్రి అంటూంటుంది.

మరునాడు శారద ఇంటికి శ్రీదేవి వెళ్ళింది. ఇల్లు చాలా పరిశుభ్రంగా ఉంది. శారద కూడా మనిషి చక్కగా ఉండడంవల్ల, వాళ్ళు సామాన్య కుటుంబీకులైనా, వారింటికి వచ్చినవారెవరైనా కొంత ఆనందాన్ని అనుభవిస్తారు. తరువాత, కొంచెం సేపు ఆమెతో మాట్లాడగానే, ఆమె చాలా మంచి మనిషి అనే అభిప్రాయం శ్రీదేవికి ఏర్పడింది. శారద కూడా చాలా పుస్తకాలు చదివింది. సంగీతంయందే కాక, సాహిత్యంలో కూడా ప్రవేశమున్న మనిషి. శ్రీదేవికీ, శారదకీ అభిరుచులలో చాలా సాన్నిహిత్యం కనిపించింది. ఇద్దరికీ సంగీతంలో కొన్ని రాగాలు చాలా ఇష్టం. అది ఇద్దరూ ఒకే గురువువద్ద సంగీతం అభ్యసించడంవల్ల కావచ్చు. కాని, సాహిత్యంలో కూడా ఇద్దరి అభిరుచులూ మేళవించాయి. విశ్వనాథవారి వేయి పడగలు గురించి, ఒకరి మనస్సులోని భావాలు మరొకరితో చెప్పు


36—వ పేజీ చూడండి

ఓ భీమా కంపెనీ ఏజంటు ఒకర్ని భీమాకు ఒప్పించాడు.

"ఇదివరకు ఎనిమిదిమంది వస్తే వాళ్ళ ముఖమైనా చూడలేదు. నిజంగా నువ్వు నక్కను తొక్కొచ్చావ్"

"అదేం కాదులెండి, నే నిక్కడికి రావటం ఇది తొమ్మిదో తడవ." భీమా ఏజంటు వెంటనే సమాధానం చెప్పాడు.

రామయ్య (సెంబియం)



జ్యూరీ పంతం

జడ్జీగారికి జూరీమీద విసుగుపుట్టింది. జూరీవారెంత సేపటికి ఒక తీర్మానానికి రాకపోయేసరికి.

"జూరీని డిశ్చార్జి చెయ్యవలసివస్తుంది!" అన్నాడు.

"నన్నుమాత్రం చెయ్యడానికి వీల్లేదు!" అన్నాడు ఒక సభ్యుడు

"ఏమైనా? ఎందుకు?" జడ్జిగారు ఆశ్చర్యపోయారు


"నను ౧౨ పోట్లాడుతున్నది ఆయన." అని డిఫెన్సు లాయర్ని చూపాడు ఆ సభ్యుడు

* * *

శ్రీమతి విసురు

ఏమండోయ్ శ్రీవారు
తగ్గించండి మీ జోరు
ఎక్కడికి బయల్దేరారూ
సండే కూడా లేదా మీ కాకా?
పోదాం పదండి బీచికి
లాభం లేదిక మీ పాలిశా
వచ్చింది సెన్‌కమాండ్ మెంట్సు
ఇక లేనేలేవు ఎమెండ్ మెంట్సు.
చిన్నపిల్ల లనుకున్నారా - రానను
కున్నారా కోపం
ఇక పరవాలేదనుకున్నారా పాపం
అయిపోయింది డ్రస్సింగ్
ఇక లేనేలేదు వెయిటింగ్.
కాల్ చేయిమంటారా మ్యాట్నీకి
ఫోన్ చేయమంటారా థియేటర్ కి.

పవన్ కుమార్ ★



మీ చర్మానికి తగినది

నివియా



ఇదే మీ చర్మానికి కావలసినది

నివియా క్రీమ్‌లో "యుసిరైట్" — అద్వితీయమైన, సహజ ప్రకృతి పదార్థము వంటిది ఉన్నది. రోజూ స్నానం వల్లను, ఎండ, వాన, గాలిలో తిరుగుతుండుట వల్లను గోల్పోవునట్టి మీ చర్మమందలి చమురులన్నీ అది సమకూర్చుతుంది. నివియా మీ చర్మాన్ని మృదువుగాను, యౌవనయుతమైన ఆరోగ్య వంతంగాను వుంచుతుంది. మీ చర్మానికి వాడదగినది. నివియా. ఇప్పుడే!

నివియా — వివిధోపయుక్తమైన క్రీమ్.

S&N



Lyons C-243-TEL

మారియన్ సంఘటన

రచన: జాన్ ఫ్ కానర్లి

ముసుగు టోపీలు, తెల్లని బట్టలు ధరించి, చక్కని గుర్రాలమీదెక్కి — గ్రామాలలో వేగంగా ఒక్కుమ్మడిగా పోతున్న 'వాళ్లను'' ఒకనాటి సాయంత్రంవేళ చూశాను. దెయ్యాల సమూహము కదలిపోతున్నట్లనిపించింది నాకు. ఫ్లారిడా, మేరియానాకి సమీపంలో ఉన్న ఒక చిన్న గ్రామములో ఉండేవాడిని. నేనప్పటికి బాగా చిన్నవాణ్ణయినా, యిప్పటికీ, 'ఆ రాత్రి' నాకు బాగా గుర్తు. 'వాళ్లు' ఆ రాత్రి మండుతున్న సిలువనొకదాన్ని తెచ్చి మా కాథలిక్ చర్చి ముందుంచి, చర్చిలో ప్రార్థన చేసుకుంటున్నవారి నందర్నీ బయటకు రమ్మన్నారు. నా కప్పటికి చిన్నవయస్సే అయినప్పటికీ—చర్చికి నిప్పంటిస్తామన్న భయంకరమైన బెదిరింపును అర్థం చేసుకోలేనంత చిన్న వయస్సేమీ కాదు.

ఈ ముసుగు మనుష్యులు కాథలిక్కులను, నీగ్రోలను, జ్యూ—జాతివారినీ—అంతెందుకు .... తెల్లగాలేని, సౌత్ (అమెరికా) కు చెందని—వాళ్లందర్నీ ద్వేషిస్తారు. ''కుక్లక్స్ క్లాన్'' (నీగ్రోలనూ, కాథలిక్కులనూ వాళ్ల వ్యక్తి స్వాతంత్ర్యాల నుంచి దూరంచేసే ఒక ముఠా) పేరు ఆ చుట్టుపక్కల ప్రాంతాలకు, పొలాలల్లో కష్టపడి పనిచేసే జనానికీ భయంకర స్వప్నం.

చిన్నతనంలో జరిగిన సంఘటనలు, అందులోనూ ప్రత్యేకంగా యిలాంటి సంఘటనలు ఎంత మర్చిపోదామనుకున్నా మరపు రావు. ఈ సంఘటన జరిగి అర్థ శతాబ్దమయినా, నిన్న జరిగినంతగా నాకు జ్ఞాపకం ఉంది.

ఆనకానక—'కుక్లక్స్‌క్లాన్' దండు 'సివిల్ వార్' మధ్య కాలంలో ఎలా ఆరంభం అయిందో, బానిసత్వ నిర్మూలనం అయ్యాక ఎలా విజృంభించిందో నేను తెలుసుకున్నాను. ఆ రోజుల్లో—అమాయకులమీద, భయస్థులమీద, మూఢ నమ్మకస్తులమీద దాడి చేసేవారు. ఈ ముఠావారు అసాధారణ శక్తులున్న తెల్ల దెయ్యాలని నీగ్రోవాళ్లు భయపడుతుండే వారు.

నేను కాలేజీలో చదివే రోజుల్లో కూడా వాళ్ల జీవిత, దినచర్యలూ, ఇతర విషయాలూ చాలా చదివాను. తమ ముఠాలో ఉన్నవా రెవరయినా ఏలాటి సమయంలో కూడ తమ ముఠా ఉనికి యితరు లెవ్వరికీ తెలియజెయ్యకూడదని, జీవితం మీద ఒట్టేసుకునే భయంకర నియమాలతో కూడినవారి కట్టుబాట్లను గురించి కూడా చదివాను. వాళ్లల్లో ఇంపీరియల్ విజర్డ్ అనీ, మొగల్ అనీ బిరుదు లుంటాయి. వాళ్లు—తమ జాతిమీద అభిమానం కలిగి, యితర జాతి, మత సంబంధమైన ద్వేషము కలిగి—ఆ ద్వేషాలకు తమ శాశ్వతమైన సేవలను అంకితం యిచ్చిన మనుష్యులు!

నేను పెద్దవాణ్ణయి, అపరాధ పరిశోధకుడుగా ఉత్తీర్ణుడ నయ్యాక — నన్ను వాషింగ్టన్‌నుంచి, కుక్లక్స్‌క్లాన్ సాహస హింసాకాండను పరిశోధించమని పంపారు. ఈ రహస్యదండుగుండెల్లో శూలంతో పొడవడానికి నేను నియోగింపబడ్డానని నాకూ తెలుసు.

ఆగస్టు 7 వ తేదీకి నేను మేరియన్, (ఇండియానా రాష్ట్రం) చేరాను. ముట్టడింపబడిన సౌత్‌నుంచి —వందలకొలదీ నీగ్రో బానిసలను తప్పించిన రహస్యమైన రైలుమార్గానికి ప్రసిద్ధిచెందిన మెరియూనా 'ఇదేనా' అనేలా ఉంది.

పెద్ద కాశీ—మజిలీ కథంతటి — మారియన్ విచిత్ర కథ—ఆనాడే ప్రారంభమై యిరవైనాలుగు గంటల్లో తేలిపోయింది. పక్క ఫైర్‌మౌంట్‌లో ఉన్న ఒక రైతు కుర్రాడు మేరియన్‌లో ఉన్న తన ప్రేయసిని కలవడానికి వచ్చాడు. వాళ్లిద్దరూ చక్కగా ఒక సినిమా చూసి, వచ్చే దారిలో ఒక కొట్టుదగ్గర కారాపి, సోడా తాగి, ఆనక 'మిసిసినివా' నదివొడ్డున కారాపి, నదిని చూస్తూ, కులాసాగా, ఉల్లాసంగా కబుర్లు ప్రారంభించారు. అంతలో — నల్లని కారుమేఘం వంటి భయంకర దృశ్యం వాళ్ల మాటల్ని తక్కువ ఆపేసింది. ఉన్నట్టుండి, ఓ నల్లటి, నీగ్రోవంటి ఆకారం కారు—తలుపు ఛట్టున తీసి, తుపాకి వాళ్లిద్దరిమీదా గురిపెట్టి ''ప్రాణాలమీద ఆశ ఉంటే కారు దిగండి'' అంది కర్కశంగా.

ఆ కుర్రాడు భయంతో గబగబలాడుతూ (ఆమెను వొదిలి) కారు దిగాడు. తుపాకి పట్టుకున్న నల్లని ఆకారం చీకట్లో—మరో రెండు నీడ బొమ్మలకు సౌంజ్ఞ చేసింది. ఆ రెండు ఆకారాలు ఛటుక్కున వచ్చి అతని దగ్గరున్న డబ్బు—చిల్లరతో సహా లాక్కున్నారు. ఆనక తుపాకి వ్యక్తి— ''ఆ పిల్ల జాగ్రత్త'' అన్నాడు. ఆ రెండు ఆకారాల్లో ఒక ఆకారం—కారు తలుపు తీసి, కారు లోపలకు వెళ్లిన మరు క్షణంలో భయంకరంగా ''అమ్మో'' కేక ఇతనికి వినిపించింది. అతనిలో చైతన్యం కలిగి—పిరికితనం ధైర్యంగా మారింది. తనకు వచ్చే ఆపదనన్నా లెక్కచేయక ఒక్కగంతేసి, తుపాకీ—వ్యక్తి ముఖంమీద, నోట్లో తన చెయ్యి దూసుకుపోయేలా, బలమైన దెబ్బకొట్టాడు.

అది చాలా ధైర్యం. ఆ యీడువాడికి మించిన ధైర్యమనే చెప్పాలి.

ఆ తుపాకీ—మనిషి అనుకోని ఈ సంఘటనకు ఉలిక్కిపడి, తూలి, నిభాయించుకుని, నిలదొక్కుకుని, తెలివి తెచ్చుకుని — అతన్ని మూడుసార్లు తుపాకితో కాల్చాడు. బలంగా పొట్టలోనూ, చేతులమీదా గుండ్లు దూసుకుపోయాయి. లుంగ చుట్టుకుని నేలమీద పడిపోయాడు. రక్తం మడుగులో కాస్సేపు గిలగిల్లాడి, స్పృహ కోల్పోయాడు.

ఆ మూడు ఆకారాలూ తమ భయంకర దారుణ చర్యకు బలైన అతనికేసి ఒక్క చూపు కూడా చూడకుండా పాత ఫోర్డు—మోడల్ కారులో ఎక్కి పారిపోయారు.

ఆమె కారు దిగి, అతనిమీద పడి, భోరున ఏడ్చింది. కానీ ఆమె గోడు వినడానికి చుట్టుపక్కల ఎవరూ లేరు. చివరికి ఆమె లేచి, దగ్గరలో నున్న ఒక యింటివైపు సహాయంకోసం పరిగెత్తింది.

* * *

అప్పుడు రాత్రి 10—20 అయింది.

ఆ నేరం జరిగిన స్థలం మేరియన్‌కు చెందని భాగం అవడంవల్ల పోలీసులు పైవాళ్ల (County Authorities) కి తెలియజేశారు.

కేంప్‌బెల్ (షరీఫ్ జేక్ కేంప్ బెల్) అనే అతనికి ఈ కేసు యివ్వబడింది. కేంప్‌బెల్ చాలా సామర్థ్యం సాహసం కలవాడు. ఒక సాహస కాండలో జరిగే కాల్పుల్లో తుపాకి—దెబ్బతిన్న అతని కాలు చూస్తే ఎవరైనా అతను సాహసవంతుడని ఒప్పుకుంటారు. అతను 'ఈ కేసు' ని డాక్టరు వద్దకు తెచ్చేసరికి డాక్టర్లు అతని ప్రాణాలను కాపాడ్డానికి తాపత్రయపడ్డారు. ఆమె జరిగిన సంఘటనంతా వివరంగా, పోలీసువారికి చెప్పింది.

దైవికంగా—అదే రాత్రి—ఇంచుమించుగా అదే సమయానికి 'మారియన్' వచ్చిన కాంప్‌బెల్ ఫోర్డు—కారులో పోతున్న ముగ్గురు నీగ్రోలను చూశాడు. ఆ కారు 'పెద్ద గోలతో' వాషింగ్టన్ రోడ్డువైపు పోతోంది. మానసికంగా విశ్రాంతి లేనివాళ్లు—తెల్లవాళ్లయినా, నల్లవాళ్లయినా, అలాటి చోట్లకు వచ్చి ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని పొందుతారన్న సంగతి అతనికి తెలిసినదే అవడంవల్ల పెద్దగా పట్టించుకోలేదు. అయినా కారాపి,

45— వ పేజీ చూడండి

నా అనుభవంలోకెల్లా పెద్ద పరిశోధన-4

తెర మీద
తెర వెనుక

వీరాజీ


ఇంట్లో తీరిక సమయాల్లో జమున కు వీణ వాయించుకోడం, పుస్తకాలు



అతిశయాన తారా పథానికి
ఎక్కిన అందాల తార జమున

నడవడం—రెండూ సరదాలే.





గంభీరమైన సంగీతంలా, లోతైన పెద్దకనులు ఈఅమ్మాయికి పెట్టని నగలు. 'మూడ్'లో ఉన్నప్పుడు తీసుకున్న ఈ 'స్నాప్' జమున పెర్సనాలిటీనిప్రదర్శిస్తున్నదికదూ!

గ్లామరూ టాలంటూ రెండూ ఒకేచోట ఉండవు. ఉంటే మాత్రం అవి కుమారి జమున లాంటి అందమైన అమ్మాయి సోగకనులలో మాత్రమే వుంటాయి. అంచేతనే ఈ తరం అందాల అగ్రశ్రేణి తారలందరూ వున్నా వాళ్ళ సంగతి వేరూ జమున సంగతి "వేరు" అనిపిస్తుంది.

జమున నాజూకుతనం లోవి ప్రత్యేకతవేరు. అది చెప్పేముందో చిన్న సంగతి పాఠకులకు జ్ఞాపకం చేస్తాను.

పందొమ్మిది వందల ఏభై తొమ్మిదో సంవత్సరం సంగతి అది. ఆ రోజుల్లో ఏ నోట విన్నా యీ పాట వినిపించేది. "నిలువవే వాలు కనుల దాన ఒయ్యారి... హంస నడకదాన ..... నిలువదే నా మనసూ" ఈ పాటకు ప్రాణంపోసిన తరశ్రేష్ఠ పేరు కుమారి జమున. ఆ హంసగమన ఆ ఏడాది ప్రేక్షకుల—ముఖ్యంగా ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకుల మనసులు దోచుకుంది..

అందుకనేఆ సంవత్సరం యీ "చెంపకు చారెడేసి కన్నులున్న చిన్నదాన్ని" ఉత్తమ నటిగా పాఠకులు ఎన్నుకున్నారు. అవార్డు ఆ ఏటి ఫిలిమ్ ఫాన్స్ సంఘమూ ఒప్పుకున్నారు.

అం సచందాలూ + టాలంట్

అయితే జమున ఒప్పుంగా, నాజూగ్గా, కొత్త ... ఉండి గ్లామర్‌తోనే

ఈ జమున ... ప్రత్యేక ఛాయా చిత్రాలను తీసిన ఫొటోగ్రాఫర్: శ్రీ ఎస్. ఎస్. రాధాకృష్ణన్ (మద్రాసు.)

విజ్ఞప్తి

హామేషా తమాషాకు పంపే రచనల కవరుపై స్పష్టంగా "హామేషా తమాషాకు" అని వ్రాయాలి. ఆ రచనలు త్రిప్పి పంపబడవు గనుక, రచనలతో స్టాంపులుగాని, స్టాంపులంటించిన కవరుగాని పంపరాదని పాఠకులు గమనించ గోరుతున్నాము.

కథానాయిక జమున

కేవలం ప్రజా హృదయాలను చూరగొన్నదీ అంటే మనం ఆ ఏడాది సంగతులు సరిగ్గా జ్ఞాపకం చేసుకోడం లేదన్నమాట. ఆ ఏడు "మా యింటి మహాలక్ష్మి" లో జమున, ప్రతిభా, ప్రయత్నం రెండూ రాణించి మెరిట్ సర్టిఫికేటును పుచ్చుకున్నాయి. అనక ఆ "మాయింటి మహాలక్ష్మి"ని జకార్తాలో కూడా చూపించారు. అదీ టాలెంట్.

అంటే 'హంపి' లో పుట్టి, శ్రద్ధగా పెంచిన పూలమొక్కలా, దుగ్గిరాలలో ఎదిగిన యీ 'లతాంగి' కథ యిక్కడ ప్రారంభమైందని అర్థంగాదు. అది రసవత్తరమైన మలుపుతిరిగిన ఏడాది గనుక దీన్ని మొదట చేర్చుకున్నాను.

పువ్వు పుట్టగానే పరిమళం

వాస్తవానికి జమున బేబీ జమునగానే నాటకరంగాన అగుపించింది. నేను చూడలేదు కాని 'ఢిల్లీ చలో' 'మా భూమి' నాటకాల్లో యీ అమ్మాయిని పాఠకుల్లో కొంతమందైనా చూసి ఇంకా జ్ఞాపకం ఉంచుకునే ఉంటారు.

తొలి చిత్రం అయిన పుట్టిల్లులోనే పెద్ద వేషం వేసిన 'జమున' ఏంబిషను కూడా చాలా పెద్దది. అసలు మిస్ మేరీ (హిందీ), నయాఆద్మి (హిందీ) లో అగుపించిన రోజుల్లోనే యీ మరుకైన తార బొంబాయి వెళ్లిపోయి వుంటే నేనివాళ "హంరాహీ" లో జమున నటించిందనీ, అది ఇప్పుడు బొంబాయిలో ఝామ్మని పోతున్నదని చెప్పలేక పోదును. కాని అప్పుడు జమున తెనుగు సినిమాల్లో ఒక్క ఉదటున తారాపథానికి వచ్చి 'హరా! ఈ సంపంగిలాటి ముక్కు ఉన్న ముద్దుగుమ్మ ఎంతలో ఎంత పైకి వచ్చేసింది!' అని అందరూ ముక్కున వేలు వేసుకుని మెచ్చుకుంటూన్న రోజు అవడం, అందుకు ఒక కారణంగా ఆమె మద్రాసులోనే ఉండిపోయింది.

ఇవాళ కుమారి జమున 'హంరాహీ' తో హిందీ చిత్రసీమలో స్థిరపడ్డట్లే. 'ఏక్‌రాజ్' 'బేటీ—బేటే' మొదలైన హిందీ చిత్రాలు నాలుగైదులో ఆమె నటిస్తున్నది.

అందుకే కుమారి జమునను నేను హడావుడిగా "మీరు బొంబాయి వెళ్లిపోతే మాకు దొరకరేమో .... మా పాఠకులకు మేం నిజం జమునను సచిత్ర వ్యాసంగా యిస్తామని ఒప్పుకుంటున్నాం" అని పలకరించాను.

"మంచిమాటే .... ఇంకా నయం—హిందీ సినిమాల్లో నటిస్తే తెనుగు సినిమాల్లో నటించకూడదా ఏమిటి? .... నేను యిప్పుడు చాలా తెలుగు సినిమాల్లో నటిస్తున్నాను. ఇకముందు నటిస్తానని కూడా మీకు తెలుసుగా". జమున జవాబు, దాంతోపాటే నిండైన నవ్వూ, కూచో మన్న సాదరమైన ఆహ్వానమూ కూడా అందేయి—

"ముమ్మాటికి వివానా ఉన్నాయిగా; అక్కడా యిక్కడా కూడా నటించండి" అన్నాను.

బొంబాయి సినీయాత్ర

"హంరాహీ ప్రీమియర్ షోకి వెళ్లి వచ్చారు కదా .... ఏమిటి విశేషాలు ...." ఆ గది నిండా ఉన్న అలంకారాల్లో నన్నాకర్షించిన బొమ్మల్ని తీరువాతే చూస్తూ అడిగాను నేను



మా గోపి, ముద్దుబిడ్డ, పెళ్లినాటి ప్రమాణాలు, తెనాలి రామకృష్ణ, మాయింటి మహాలక్ష్మి, ఇల్లరికం-యిలా చాలా ఉన్నాయి జమున నటించిన గొప్ప చిత్రాలు. "అమూల్యమయిన అవార్డులమంచే నటికి ఆత్మానందమూ, ఆత్మాభిమానమూ-రెండూ పెరుగుతాయి."

తెరమీద-తెరవెనుక

"మీనాకుమారి, మాలాసిన్హా ఎంతో ఆప్యాయంగా పలకరించారు .... షో బ్రహ్మాండంగా జరిగింది.... మాలాసిన్హా మరీ యిదిగా నన్ను ముద్దు పెట్టుకుంది కూడా .... '' ముడిచిన పొట్లంలా కూచుని సమాధానం చెప్పిన యీ 'స్టార్' లో అసహజమైన దర్పంగానీ, గర్వంగానీ ఏ కోశానా లేవు. సంస్కార సహజమైన లావణ్య మున్నది. సుమారు డెబ్బయి సినిమాలు—అందులో చాలా తెలుగు, కొన్ని హిందీ, కొన్ని కన్నడం (55 లో కన్నడ ఉత్తమ నటిగా ఎన్నికైనది కూడా జమున) మరికొన్ని అరవంలో నటించి ప్రశంసలూ, మెడల్సూ పొందిన 'గ్లామర్ గర్ల్' జమున గురించి దురభిప్రాయపడగల సందర్భంగాని, సమాధానం గాని, నాకు యీ సందర్భంలో ఒక్కటీ దొరకలేదు.

రకరకాల పాత్రధారణ

పైగా "నేను అన్ని అందమైన వేషాలు వేయాలనీ, కేవలం ఫలానా వేషాలే వేస్తాననిగాని మొరాయించను. అగ్రశ్రేణి తారగా రాణించాలి అంటే అన్ని రకాల పాత్రలూ నటించాలి. చివరికి మోహినీ రుక్మాంగద లాంటి చిత్రంలో "వాంప్‌రోల్" కూడా నేను ధీమాగా తీసుకుని నటించాను" అన్నది జమున. ఇందులో అంతా నిజమే ఉంది గనుక నా వ్యాఖ్యానం అక్కర్లేదు.

'మా గోపి' నుంచి 'మా యింటి మహాలక్ష్మి' వరకూ, 'చిరంజీవులు' నుంచి 'గుండమ్మ కథ' వరకూ జమున వేసిన వేషాలూ, ఆమె జీవించిన "పాత్ర"లూ చూస్తే వేరే "ఈ టాలెంట్ స్టార్" ప్రతిభకు తార్కాణం వేరే అక్కరలేదు—(ఫోటోలో ఉన్నాయి) అవార్డులూ, ప్రశంసలూ బోలెడు పొందిన తెరమీద జమున గురించి ప్రేక్షకులందరూ ఎరుగుదురు. ఒకచోట 'ముగ్ధ సుకుమార', మరో చోట 'నిండు మాతృమూర్తి', మరో సినిమాలో "కొంటె చేష్టల పిల్ల", యింకో బయస్కోపులో 'అయినింటి ఆడపడుచు'—యిలా వివిధ రకాల పాత్రలలో జీవించిన జమున, నిజ జీవితంలో కూడా చాలా రకరకాలైన హాబీలు, కోర్కెలూ గల పిల్ల. నిండుగా, నాజూకుగా సంస్కార సౌశీల్యం ఉట్టిపడే తీరున్నది ఆమె దగ్గర.

ముఖ్యంగా ఆల్చిప్పలంటి కళ్లు—అవే ఈ అందాల తార ప్రత్యేకత — వాటిని ఈ అమ్మాయి కిచ్చిన దేవుణ్ణనాలి. అంటే మెచ్చుకోవాలి. ఆ కనుల వెనుక యింకా యింకా జయించాలనీ, అక్కడ బొంబాయి, యిక్కడ మద్రాసు — రెండూ సినీ రంగాలలోను ప్రకాశించాలని, కోర్కెలున్నాయి. అంతే గాక, ఎప్పుడూ "నువ్వీ పాత్రను చేసి మెప్పిస్తావా?" అనే ఛాలెంజీ యివ్వగల పాత్రలంటే జమునకు యిష్టం. అవి ఇస్తే ఎగిరి గంతేసి అందు కుంటుంది—చెప్తున్నది.

ఆశ మంచిది: ఆశయం పెద్దది

వెనుక 'పుట్టిల్లు' లో వయస్సుకు మనః పక్వతకు మించిన క్లిష్టమైన పాత్రతో పరిచయమైన జమున యివాళ హిందీ 'హంరాహీ'లో కూడా ఒక క్లిష్టమైన, గంభీరమైన పాత్రను పోషించింది."

'ఈ అవకాశాలే యీ అందాల తారను అగ్రశ్రేణి తారగా బాగా నిలుపుకొస్తున్నాయి.'

వాళ్లిల్లు చాలా పెద్దది. పైగా దానిమీద జమున సెంటిమెంటు కూడా పెద్దదే. నే వెళ్లే సరికి వాళ్లింటిచుట్టూ ఉన్న చిన్నసైజు ఉద్యానవనంలో 'వన కన్య' లా తిరుగుతోం దామె.

నేను పలకరించాను.

"శకుంతలా కాదూ, చంద్రలేఖా కాదు; నేను జముననే ....'' అన్నది నే పలకరించగానే; నా చమత్కారోక్తికి అంతా జోరుగానూ, హాయిగానూ నవ్వుతూ.

"ఔను! అప్పుడామె ఏ 'పాత్రనూ' పోషించడంలేదు. నిజం జమునేగా మరి. పైగా నాకు సన్నని పాట వినిపించింది. ప్రక్కనే పెద్ద సైజు ట్రాన్సిస్టర్ ఉంది. అదేమో ననుకున్నాను. కాని అది ఆ ప్రక్కకుర్చీలోనే ఉలక్కుండా బుద్ధిగా కూచున్న బొచ్చుకుక్క (పిల్ల) లాగే సైలెంటుగా ఉంది.

"ఓహో! మీరు పాటలు బాగా పాడతారన్న మాట ....'' అన్నాను.

జమున ముసిముసిగా నవ్వేసింది. ఐతే వాళ్ల నాన్నగారు శ్రీనివాసరావుగారు మంచి కలుపుగోలు మనిషి. సరస సంభాషణాప్రియులు. ఆయన చెప్పేశారు:

"ఐదేళ్ళ జమున వీణా, హార్మోనియమ్ సంగీతం కూడా నేర్చుకుంది."

"సినిమాతార, అన్నాక అన్ని విద్యలూ అంతో ఇంతో రావాలి, ఏమంటారు?" అంతలోనే



నిజ జీవితంలోనూ-తెరజీవితంలోనూ మెట్లుంటాయి. ఇవి ఎప్పుడూ 'ఎత్తు' కే తీసుకెళ్తాయి. చాలా త్వరగా విజయ సోపానాల నధిరోహించిన తారల్లో కథానాయిక జమునను పేర్కొని తీరాలి.

జమున ప్రశ్న. ఆ ప్రశ్నలో ఆమె పట్టుదలా, కెరీర్ మీద శ్రద్ధా తప్ప వేరే ఏమీ అహంకారం లేదు. స్పష్టంగా మంచి జవాబు ఉంది.

"నిజంగానే అన్నీ తెలియాలి. మీకు చిత్రాల్లో కొంతసేపు పాడాలని కూడా అనిపించొచ్చునుగా" అన్నాను నేను.

"నాకు ఎప్పుడేనా ఓసారి సినిమాలో పాడాలనే వుంది" అన్నదామె.

కళాభిరుచీ: అభిరుచీ

వాళ్ల ఇల్లు అంతా ఓ చిన్నసైజు మ్యూజియం లాగే ఉంది. బీరువాలు, సోఫాలు, బొమ్మలు అన్నీ గదుల్లోనూ చక్కగా, అందంగా అమర్చి ఉన్నాయి.

"బొమ్మలంటే చిన్నప్పటి సర్దానా?"

"ఊహూఁ యిప్పుడూ సర్దానే .... అసలు మా యింట్లో బొమ్మలకొలువు ఏటా పెడ్తాము. అప్పుడే మా సినిమాలవాళ్లం నలుగురం కలుసుకుని కాస్త కులాసాగా గడుపుతాం కూడా ... ఉత్సవాలు తీరికెక్కడ?" జమున చెప్పింది బొమ్మలన్నీ చూపిస్తూ.



"దైవభక్తి ఆత్మవిశ్వాసానికి మనోవికాసానికీ కూడా ముఖ్యం" అంటుంది జమున

"ఒకవేళ తీరికే ఉంటే ఏం చేస్తారు?" అని అడిగాను.


"పుస్తకాలు చదువుకుంటాము .... వీణ వాయించుకుంటాము ...."

జమునకు చదవడం హాబీ ఎక్కువేనన్న మాటకు వాళ్ల లైబ్రరీ—గది నిండా ఉన్న పుస్తకాలే చాలు సాక్ష్యం.

హిందీలో కృష్ణచందర్, ప్రేమచంద్ పుస్తకాలు—తెలుగులో శరత్‌బాబు నవలలూ, తెలుగు, హిందీ ఇంగ్లీషు మాగజీనులు అన్నీ "ఈ అమ్మాయి ఒకటికి రెండు సార్లు శ్రద్ధగా చదివి మమ్మల్ని అశ్రద్ధగా పడేసింది" అన్నట్లు చిందరవందరగా ఉన్నాయి ఆ గదిలో.

"విమర్శలు చదివితే, అందులో మీకు చెందిన విమర్శ ఉంటే ......"

అన్న నా వాక్యాన్ని "ఆ విమర్శ మొదట చదువుతాను—ఆరోగ్యప్రదమూ, సహేతుకమూ అయితే



పాతకం పాటలు వినడం, యిష్టమైన రికార్డులను వేసుకుని 'ఎంజోయ్' చేయడం-మూడూ యిష్టమే గావి, తీరిక అవసరం దేనికేనా···

స్వీకరిస్తాము" అని పూర్తి చేసిందామె.

జమునకు శరీర సౌష్ఠవం, చలాకీతనం—రెండూ కేవలం హంపీలో పుట్టిందికదాని రాలేదు. వీటి వెనుకాతల ఆపిల్ల అభ్యాసం, ఆహార పానీయాదులలో అవలంబించే శ్రద్ధా కూడా చాలా ఉన్నాయి.

'సైకిలింగ్' అన్నా, 'గుర్రపుస్వారీ' అన్నా జమునకు చాలా యిష్టం. సైగా నాట్యం సంగతి సరేసరి. వీటికి తోడు రైఫిల్ షూటింగ్ కూడా నేర్చుకొనే ప్రయత్నం చేసింది. ఇంటా బయటా కూడా యిన్ని హాబీలున్న 'జమున'కు అందుకనే లావెక్కడం పొరపాటునేనా రాలేదు.

అందంగా ఎలా ఉండటం?

అందంగా ఉండటంలో రహస్యం మొదట ఆరోగ్యంగా క్రమశిక్షణాయుక్తంగా ఉండటంలోనూ, కొంత వ్యాయామం చేయడంలోనూ ఉంటుందని జమున ఉద్దేశం.

"స్వీట్సూ", బంగాళాదుంపలూనా? నాకు వద్దు బాబూ!"

జమునకున్న వాక్చాతుర్యమంతా కూడా ఆ పిల్ల అభ్యాసంవల్ల కూసువిద్యగా చేసుకున్నదే.

"ఇక ఇన్ని సర్దాలున్న మీరు నిజ జీవితం నుంచి, సొంత వ్యక్తిత్వం నుంచి 'పాత్ర' రూపంలోకి ఎలా వెళ్లిపోతారు? ఇందుకు 'శ్రమ' ఏమేనా ఉంటుందా?" అన్నాను నేను.

ఈ అమ్మాయి "హెవీ రోల్స్" వేసి మెప్పించుకుంది. ఆ సంగతి మనకు తెల్సుగా మరి.

"పిక్చరైతే స్క్రిప్టు క్షుణ్ణంగా చదువుకుని నేను వేయబోయే పాత్ర స్వభావాన్ని వూహించడం—దాని రూపకల్పన చేసుకోడం—ఆటు తర్వాత మేకప్‌లో ఆ వేషం వేసుకోగానే ఈ జమునను మరిచిపోవడం—ఏ పాత్రను ధరిస్తానో, దాన్ని నటించడం యింతే. ఇదంతా అలవాటుమీదా తరివాత సాంకేతిక నిపుణుల సాయ సామర్థ్యాల వల్ల, ఐపోతుంది" అన్నది జమున—ఒక వేషం నుంచి మరో వేషం—ఒక స్థాయి నుంచి, మరో పరిణతికి క్రమంగా తారాపథానికి ఎదిగి రాణించిన 'జమున' లో మంచి అనుభవంకూడా మనకి అగుపిస్తుంది.

(ఇంకా వుంది)

అవీ - ఇవీ - అన్నీ

సినిమా డైరీ

(సినిమా డైరీ, వెల : రూ. 2—50లు.)

శ్రీ బి. బలరామరెడ్డి సంకలనం చేసిన 1963వ సం॥ సినిమా డైరీ మా కార్యాలయం చేరింది.

దీని మొదటిపుటల్లో అందాల తారల బొమ్మలతో క్యాలెండరూ, ఆఖరి పుటల్లో నోట్సు తీసుకుందికి వీలుగా డైరీ ఉన్నది.

ఈ మధ్యగా గల 180 పైచిలుకు పేజీల్లో సినిమాతారల, స్టూడియోల, నిర్మాతల, తదితర సాంకేతికుల చిరునామాలు, ఛాయా చిత్రాలు ఇత్యాదులన్నీ వివరంగా విడివిగా వున్నాయి—ప్రత్యేకంగా 1931 నుంచి 1962 వరకు విడుదలైన తెలుగు చిత్రాలున్నాయి. కొన్ని తెలుసుకోతగ్గ విషయాలు, సెన్సారింగ్ రూల్సు — సినిమాటోగ్రాఫ్ ఆక్టుకూడా వున్నాయి.

ఆంధ్రాలోని థియేటర్ల జాబితా సైతం చేర్చి పూర్తిగా డైరీని రూపొందించిన దీని సంపాదకులను అభినందించాలి. వలయువారు చిత్రరేఖా గ్రంథమాల, 8.సింగారమొదలివీధి, మద్రాసు-17కు రాయాలి.

—వి. కృష్ణాచంద్. ★



రాజ్యంపిక్చర్స్‌వారి "ఉత్తరగోగ్రహణం" సెట్టుమీద ఊర్వశిగా పద్మిని ప్రియదర్శిని డాన్స్‌డైరెక్టర్ వెంపటిసత్యం. (రూప)



వోల్గాప్రొడక్షన్ నెం 1లో గిరిజ్జా రేలంగి.



"ఈడూ జోడూ" లో మణిమాల, సూర్యకాంతం.

అవీ - ఇవీ - అన్నీ

సంస్కృతి సప్తాహ ప్రారంభం

ఎర్స్కిన్ కాలేజ్ ఆఫ్ నేచురల్ సైన్సెస్ ఆరుబయలు థియేటరులో జరిగిన అమెరికన్ సాంస్కృతిక సప్తాహాన్ని ప్రారంభిస్తూ శ్రీ వెజీన్ ఉపన్యసించారు. ఆంధ్రా యూనివర్సిటీ వైస్—ఛాన్సలర్ డాక్టర్ వి ఎల్ నారాయణ అధ్యక్షత వహించారు

శాంతి పరిరక్షణకు, మానవజాతి మనుగడకు అంతర్జాతీయ సద్భావం ఎంతైనా అవసరం అని (మద్రాసు) అమెరికా సమాచార కార్యాలయం డైరెక్టరు, రెంజో వెజీన్ ఉద్ఘాటించారు

ఇండియా—అమెరికా సంబంధాలను గురించి చెబుతూ, శ్రీ వెజీన్ "భారత, అమెరికాల మధ్య అనేక పోలికలున్నవి నేడు అంతర్జాతీయ వ్యవహారాలలో ఉభయదేశాలు ప్రముఖ భూమిక నిర్వహిస్తున్నవి మన ఉభయ దేశాలమధ్య ఏకీభావాన్ని సంపాదించుకొని సమాన లక్ష్యాలకోసం కృషి చేయుటం ఎంతైనా అవసరం" అన్నారు విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆహూతులతో హాలు నిండిపోయింది.

"సమాన ప్రతిపత్తి భావం, పరస్పర అవగాహన ఒకేరకమైన లక్ష్యాలు కల్గిఉన్నప్పుడు, ఆయాదేశాల ప్రజలమధ్య సన్నిహితసంబంధాలు అభివృద్ధి కాగలవు," అన్నారాయన. అమెరికన్ సంస్కృతి వారోత్సవాలవంటి కార్యక్రమాలు అమెరికన్ వైఖరిని, విధానాలను అవగాహన చేసుకొనటానికి, అమెరికన్ జీవన విధానాన్నిగురించి అదనంగా తెలుసుకోవాలనే ఆ కాంక్షకు దోహదమిస్తవి" అన్నారు శ్రీ వెజీన్

విశ్వవిద్యాలయాలు జాతి విజ్ఞాన కోశాగారాలని చెబుతూ శ్రీ వెజీన్, నేటి విజ్ఞాన సంపదలను సద్వినియోగం చేసుకొంటూ, పాండితీ సంప్రదాయాలను ఆలోచనా స్వేచ్ఛను, నిలబెట్టుకోవలసిందిగానూ, శాశ్వత విలువలను గౌరవించవలసిందిగానూ విద్యార్థులకు ఉద్బోధించారు.

శ్రీ వెజీన్ తమ ఉపన్యాసానంతరం ఇండియాలో ప్రచురించబడిన అమెరికన్ పాఠ్యగ్రంథాలను ఆంధ్ర విశ్వవిద్యాలయం వినియోగార్థం వైస్ ఛాన్సలర్‌కు బహూకరించారు

ఉత్సవ ప్రారంభంలో ఆంధ్రా యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ వెంకట్రామన్ సదస్యులకు స్వాగతం చెప్పారు ఇకనామిక్స్ డిపార్టుమెంటు ప్రధానాధికారి డాక్టర్ బి. సర్వేశ్వరావు వందన సమర్పణతో సభా—కార్యక్రమం సమాప్తమైంది

ఈ ఉత్సవానంతరం ("మాస్టరీ ఆఫ్ స్పేస్") (అంతరిక్ష విజయం) అనే ఫిల్ము ప్రదర్శించబడింది.

"ఆంధ్రా యూనివర్సిటీ, అమెరికా సమాచార కార్యాలయం కలిసి ఏర్పాటుచేసిన ఈ అమెరికన్ సంస్కృతి సప్తాహం ఫిబ్రవరి 24 (ఆదివారం) వరకూ జరిగింది ఈ కార్యక్రమాలలో ఉపన్యాసాలు, వస్తుశాలలు, సైన్సు ప్రదర్శనలు, ఫిల్ములు ఉన్నవి ★



'సోమవార మహాత్మ్యం'లో దేవిక, కాంతారావు.

'సస్పెన్స్' అనేది సాంఘికాల్లోను ముఖ్యంగా 'డిటెక్టివ్' సాహిత్యంలోనూ మాత్రమే ఉంటుందని, కత్తి యుద్ధాలు, మంత్ర తంత్రాలు ఉండే జానపద పౌరాణికాల్లోనూ ఉంటుందనుకోవటం పరిపాటి పోయిందట. కత్తి యుద్ధాల్లేని పౌరాణికాల్లో కూడా బోలెడంత 'సస్పెన్సు'ను పెంచవచ్చని నిరూపిస్తుంది అరుణా ఫిలింస్‌వారు సముద్రాలవారు సాహిత్యంతో, విన వింపైన సంగీతంతో తయారుచేసిన సోమవార వ్రతమహాత్మ్యం!

దేవిక, కాంతారావు, రఘురామయ్య, మిక్కిలినేని, మద్దూరి సుబ్బారావు, సూరిబాబు, రాజబాబు, ధూళిపాళ, అదోని లక్ష్మి, శోభన్‌బాబు, మణి, ఝాన్సీ రాణీ, ఇంకా పలువురు. సంగీతం: వేణు. రచన: సముద్రాల. ఛాయ: సి. ఎ. మధుసూదన్, దర్శకుడు: ఆర్. యం. కృష్ణస్వామి.

అన్ని పురాణ గాథల మాదిరిగానే, దైవభక్తిని బోధించే ఈ చిత్ర కథ ఇది: విదర్భేశ్వరుడు చిత్రవర్మ (మిక్కిలినేని) కాత్యాయని వరప్రసాదంగా సీమంతిని (దేవిక)అనేకుమార్తెను పొందుతాడు. బ్రహ్మసంకల్పం (అదో సస్పెన్సు) వల్ల ఆ పిల్లదానికి వైధవ్యయోగం ఉందని తెలిసి, పార్వతీ పరమేశ్వరు (అదోని లక్ష్మి, శోభన్‌బాబు)ల అనుగ్రహంవల్ల సీమంతిని సోమవారవ్రతం చేయటం, ఆయుష్మంతుడని ఇంద్రసేన మహారాజు కుమారుడు చంద్రాంగదునితో సీమంతిని వివాహం జరపాలనుకున్నా, చిత్రసేనుడు ఒప్పుకోకపోవడం; ఆ కన్నెను ఈ చిన్నవాడు కలలోనే గాక, ఇలలో కూడా కలుసుకొని, వివాహమాడటం వగైరా ఘట్టాలు జరుగుతాయి.

తన బావ (శేషనాగు)ను చంపాడన్న కోపంతో చంద్రాంగదుని(కాంతారావు)పై ఓ (విలన్) నాగరాజు పగపట్టటం, తను వలచిన చిన్నదాన్ని (మణి) హరించి వరించాడన్న కోపంతో చంద్రాంగదుణ్ణి కురూపిని చేయటం, తరువాత అన్ని సినిమాల్లో మాదిరే కథానాయిక పక్షంవాళ్ళకు ఇబ్బంది కలిగే సమయంలో దైవకృపవల్ల అన్ని ఇబ్బందులూ తొలగిపోయి నాయికా నాయకులు, (వాళ్ళమ్మా, నాయన కూడా) అంతా సుఖంగా ఉండగా, దుష్టపాత్రలు (ఇక్కడ చావటానికి వీల్లేదు కనుక) వచ్చి క్షమాపణ చెప్పుకోవటంతో సమాప్తమవుతుంది.

అందరూ ప్రతిభావంతులే గనుక తమ పాత్రలను చక్కగా అర్థంచేసుకున్నట్లు నటించారు. ఇప్పటి దినుసులే పరిమళించిన హాస్యనటుడు రాజబాబు కొత్తపోకడలో చక్కని హాస్యం అందించాడు. ఈ హాస్య నటీనటులిద్దర్నీ, రాణీ, రాజబాబులను ప్రోత్సహిస్తే ముందుముందు చక్కని హాస్యపాత్రల జంటగా రూపొందవచ్చు. వీరికి చక్కని అవకాశమిచ్చిన నిర్మాత ప్రశంసనీయులు. సంగీత దర్శకుడు వేణు చక్కని బాణీలు సమకూర్చారు. సి. ఎ. మధుసూదన్ ఛాయాగ్రహణం భావస్ఫోరకంగా చక్కగావుంది.

దర్శక నిర్మాత ఆర్. యం. కృష్ణస్వామి సన్నివేశాల కల్పనలో చాలా కొత్త పోకడలు పోయారు. ప్రతి సన్నివేశమూ ప్రేక్షకు డూహించేదానికి వ్యతిరేకమైన పంథాలో నడుస్తుంది. ఐనా కథాగమనానికి అడ్డురాకపోవటమే గాక, దానికి తోడ్పడిందికూడా. అందుకే ఇది సస్పెన్సు మయమైన చిత్రం అనేది.

అన్నిటికన్న చెప్పదగింది రచన. వసిష్ఠపూర్తి సముద్రాల రచన పదహారేళ్ళ పరువంతో, పాతికేళ్ళ రసికతా ప్రాభవంతో నడిచింది. సంభాషణల్లోని ఒదుపు, వ్యంగ్యం, శృంగారం చూస్తే, ఇది పెద్దవాళ్ళు మాత్రమే చూడతగ్గ చిత్రమా అనిపిస్తుంది కూడా.

—నాగరాజ్.

జీవితబీమా సంస్థ (యల్. ఐ. సి.) జాతీయ రక్షణ బాండ్లలో ఇప్పుడు ఇస్తున్న 5 కోట్ల రూపాయలు గాక, మరో రెండు కోట్ల రూపాయలు పెంచ దలచినట్లు ప్రకటించింది. దీనితో జాతీయ రక్షణ బాండ్లలో యల్. ఐ. సి. వినియోగించదల్చుకున్న ధనం రు 7 కోట్లు అవుతుంది.

* * *

పెట్రోలు రిఫైనరీలు శుభ్రం చెయ్యటం పెద్ద పని. బొంబాయిలో 'ఎస్సో' రిఫైనరీ శుభ్రం చెయ్యటానికి సాధారణంగా 21 రోజులు పడుతుంది కాని, ఈసారి ఎస్సోవారు దానిని 18 రోజులలోనే ముగించారు. దీనివల్ల కాలమే కాక, ధనం కూడా మిగిలినట్లు తెలుస్తుంది. యుద్ధ సమయంలో రెండూ విలువ అయినవే.



ఫిలిప్స్ సైకిల్‌మీద 20,000 మైళ్ళు పర్యటించిన శ్రీ వి. రాజమాణికంకు ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ తరఫున శ్రీ ఎ. యం. యం. అరుణాచలం 'ఫిలిప్స్' సైకిల్ బహూకరిస్తున్న దృశ్యం.

శ్రీదేవి

23-వ పేజీతరువాయి

న్నారు. కృష్ణశాస్త్రిగారి కవిత్వం శ్రీదేవి కెంతో ఇష్టం. చలంగారికి స్త్రీమీద ఉన్న గౌరవం, స్త్రీ కోసం ఆయన పడే బాధా ఇద్దరికీ నచ్చాయి. శారద మనస్తత్వం అతి సాత్వికమైనది. శ్రీదేవిలో భావావేశం హెచ్చు. అయినా ఇద్దరికీ, స్త్రీలమీద సానుభూతి చూపించే రచయితలంటే చాలా ఇష్టం. ముఖ్యంగా శరత్ బాబు నవలలంటే వారి కెంతో ఇష్టం.

11

వరుసగా రెండు మూడు రోజులు శ్రీదేవి మధ్యాహ్నంపూట శారద—ఇంటికి వెళ్ళ నారంభించింది. శారదతో మాట్లాడుతున్నంతసేపూ ఆమె హృదయానికి చల్లగా ఉండేది. శారదలో ఏదో ఒక, పైకి చెప్పలేని మంచితనాన్ని శ్రీదేవి అనుభవించసాగింది.

శారద—ఇంట్లోనే శ్రీదేవికి మరొక ఇద్దరు వ్యక్తులతో పరిచయమైంది. ఒకామె పేరు సుందరమ్మ. మరొకామె పేరు మీనాక్షమ్మ. వారి ఇళ్లు కూడా దగ్గరలోనే ఉన్నాయి.

సుందరమ్మ విధవ. ఆమెకు సుమారు ముప్ఫయి అయిదు సంవత్సరాలుంటాయి. తెల్లని మల్లు పంచెలు కట్టుకుంటుందామె. జుట్టు మాత్రం ఉంది. ఆమె చాలా ఆస్తిపరురాలు. మనిషి పొడుగ్గా గ్రీకు శిల్పాలని పోలి ఉంటుంది. ఆమె కనుముక్కు తీరూ, విటాగ్గా, దర్జాగా నుంచునే తీరూ, ఒక కళాకారుడి చేతులో మల్చబడ్డ సుందర శిల్పంలా కన్పింపజేస్తాయి, ఎదుటివారికి. శారదకూ, ఆమెకూ తగని స్నేహం. ఆమె వస్తే సాధారణంగా, శారదను ఏ భారతమో, భాగవతమో, మరొక వేదాంత గ్రంథమో చదవమంటుంది. ఆమెకు ఆధ్యాత్మిక చింతనమీద చాలా ఆసక్తి ఉంది.

ఆధ్యాత్మిక చింత బొత్తిగా లేని వ్యక్తి మీనాక్షమ్మ. ఆమె లావుగా, పొట్టిగా ఉన్న ముప్పై ఏళ్ల వ్యక్తి. ఆమెకు సాహిత్యంలో అభిరుచే కాక ప్రవేశం కూడా ఉంది. అప్పుడప్పు డామె కథలు రాసి పత్రికలకు పంపుతూ ఉండడం, అవి అచ్చవుతూండడం జరుగుతూండేది. ఆమె భర్త ఒక డాక్టరు. ఆమెకు ఒక్కతే కూతురు. వారి రాబడి కేమీ లోటు లేదు. కాని భార్యభర్త లిద్దరికీ పొత్తు కుదరదు. తనొక గొప్ప రచయిత్రినని, కళాకారిణినని, తన భర్త తనను మాడఁలని ఎంత గౌరవంగా చూడడని, అందరికీ చెప్పుడి నేస్తూంటుంది. ఆమె ఎదుటివా రెవరైనా, వారిని చాలా హేళన దృష్టితో చూస్తుంది. అసహనంగా తీర్పు నిచ్చి ప్రకటిస్తుంది. నిజానికి ఆమె తనని గురించి అనుకున్నంత కళాత్మకత ఆమెలో లేదు. ఏదోవిధంగా గొప్పదాన్నవాలనే ఆకాంక్ష తప్ప మరొకటేమీ ఆమెకు చేతకాదు. అన లామెను సాధారణంగా ఎవరూ మెచ్చుకోరు. కాని శారదలో ఉన్న అతి మంచితనంవల్ల, శారద ఇంటికి వచ్చి గంటల తరబడి, తన చికాకులూ, తన గొప్పతనం, తన భావాలూ మొదలైనవాటిని

గురించి మాట్లాడేస్తే వెళ్ళిపోతుంది. విడుటివారి మనస్సు నొప్పించకుండా ఉండడానికి, ఎంత మానసిక వ్యధనైనా భరించగల శారద, ఓర్పుతో మీనాక్షమ్మ—మాటలు వింటూండేది.

ఒకనాడు శ్రీదేవి వచ్చేసరికి సుందరమ్మా, శారదా ఆధ్యాత్మిక విషయాలను మాట్లాడుకొంటున్నారు; అదే మొదటిసారిగా సుందరమ్మను శ్రీదేవి చూడటం. అంతకుముందు శారద, తనకు ప్రియమైన స్నేహితురాలొకామె ఉందనీ, ఆమెను శ్రీదేవి తప్పక కలియాలనీ అంటూండేది. సుందరమ్మ చాలా మంచి వ్యక్తి అని శారద అభిప్రాయం. వారిద్దరూ మాట్లాడుతున్న విషయాలు శ్రీదేవికి ఎక్కువ బోధపడకపోయినా, ఆసక్తి తోచింది. సుందరమ్మ గొప్ప వేదాంతి. భగవద్విషయం ఏది మాట్లాడినా ఆమె ఆవేశంతో మాట్లాడుతుంది. ఆమెకు సనాతన హైందవ ఆచారాలమీద విపరీతమైన శ్రద్ధ. ఆధ్యాత్మిక విషయాల నుండి ఒక మెట్టు దిగి శారదా, సుందరమ్మా, ఆనాడు స్త్రీ యొక్క ధర్మం గురించి చర్చిస్తున్నారు. శారద మొహం చాలా వేదనామయంగా ఉంది. సుందరమ్మ "భర్త ఎలాటివాడైనా, స్త్రీకి అతడే గతి! ఇహ సాధనకు గాని, పరసాధనకు గాని భర్తద్వారానే స్త్రీ దేనినైనా పొందగలదు. అందరి స్త్రీలకూ తను ఆశయాలకు తగినట్లు భర్త లభించడు. కాని లభించినవాడెటువంటివాడైనా, వాడిని ఆరాధిస్తేనే గాని భార్యకు ముక్తి లేదు." అంది.

శారద, "భర్త దుర్మార్గుడై, ఇరవైనాలుగు గంటలూ భార్యని వేధించుకుతింటూ, నానా హింసలు పెడుతూంటే, ఏ స్త్రీ భరించగలదు? అటువంటి భర్తతో కాపురం చెయ్యడంకన్నా ఎందులోనైనా దూకి చావడం మేలు" అంది.

"ఒకవేళ అంత భరించ శక్యం కాకపోతే, భర్తకి సేవచేస్తూ, భర్త కోపానికి గురియై మరణించడం మేలు, కాని ఆత్మహత్య చేసుకునే అధికారం స్త్రీకి లేదు. దానికి కూడా భర్త అనుమతి కావాలి. ఏవిధంగా చూచినా, స్త్రీకి భర్తే శరణ్యం" అంది సుందరమ్మ. శ్రీదేవికి చాలా కోపం వచ్చింది.

"మగవాళ్ళు స్వార్థపరులై, తమకోసం స్త్రీల జీవితాలు నాశనం చేస్తూంటే, స్త్రీకి నోరెత్తి ప్రతిఘటించక పోయినా, గట్టిగా ఏడవడానికి కూడా హక్కు లేదంటారా మీరు?" అని ప్రశ్న వేసింది శ్రీదేవి; అంతవరకూ శారదా, సుందరమ్మల చర్చలో పాల్గొనక పోయినా అప్పుడు పాల్గొంటూ.

"ప్రతి విషయాన్నీ మనం అనేక కోణాలలో చూడవచ్చు. నేను స్త్రీని, అతను పురుషుడు, అతను నన్ను ప్రేమించి గౌరవంగా చూస్తే, నేనూ అతన్ని గౌరవంగా చూసి ప్రేమిస్తాను, అని అనుకోవడం ఒక తరహా. అలాంటి భావన మాత్రమే ఉన్నప్పుడు భర్త తనకు ఏ లోపం చేసినా భార్యని బాధిస్తుంది. అక్కడ ఎవరి హక్కులకు వారు భంగం కలుగకుండా, తమ తమ హక్కుల్ని జాగ్రత్తగా కాపాడుకొంటారు. కాని మరొక విధంగా చూస్తే భార్యాభర్తల అనుబంధం హక్కులతో కూడుకొన్నది కాదు. భార్య పూర్తిగా భర్తలో లీనమై పోవాలి. ఆమెకు ఏ విషయం లోనూ కూడా ఇతరమైన ధ్యాస ఏదీ ఉండకూడదు. అఖరికి భగవంతుడిని ఆరాధించవలసిన అవసరం కూడా ఆమెకు లేదు.—ఎందువల్లనంటే, భర్తే ఆమెకు దైవం. గురువు దగ్గర ఉపదేశం పొందనక్కరలేదు. భర్తే ఆమె గురువు. అటువంటి సాన్నిహిత్యం ఉన్నచోట, భార్యని భర్త అనాదరంగా చూడడనే సమస్యే ఉత్పన్నం కాదు."

"మీరు చెప్పేవన్నీ పాతకాలపు మాటలు. సంఘం చాలా మారింది. స్త్రీ, పురుషు లిద్దరూ సమానమే—అని ఆలోచించే రోజు లివి. ఇప్పుడింకా, పాతకాలపు పాతివ్రత్యం వెరపాలంటే సాధ్యంకాదు. స్త్రీ కివ్వవలసిన గౌరవం ఇస్తేనే, వారిద్దరి మధ్యా దాంపత్య ధర్మం నిలుస్తుంది. లేకపోతే నిలవదు. తనని సరిగా చూడని భర్తతో ఏ భార్యా కాపురం చెయ్యలేదు." అని ఆవేశంగా అంది శ్రీదేవి.

సుందరమ్మ చిరునవ్వు నవ్వింది. "నేను ముందే చెప్పాను. హక్కులు వేరు—ధర్మం వేరు—అని. హక్కుల ప్రసక్తి వచ్చినప్పుడు మువ్వన్నది నిజం. కాని ధర్మం ప్రసక్తి వచ్చినపుడు (శారద వైపు తిరిగి) నేను చెప్పినదే నిలుస్తుంది. ఇంకొక విషయం: హక్కుల్ని కోరే స్త్రీ ఏనాటికైనా భర్తను వదలి బయటికి వచ్చేస్తుంది. కాని భర్త లేనపుడు ఆమె సుఖంగా జీవించగలదా? హిందూమత సాంప్రదాయాన్ని ఎదురించి, ఆమె ఆత్మశాంతి పొందగలదా? సంఘం, మతం, సాంప్రదాయం, ఆచారం—వీటికి దూరం కాగలదా? అలా దూరమై ఎంతకాలం జీవించగలదు? మళ్ళీ ఇంకొక భర్తను వివాహ మాడదామని ప్రయత్నించినా, తనకు తగిన భర్త లభిస్తాడని నమ్మక మేముంది? అందువల్ల అది, సమస్యను పరిష్కరించే మార్గం కాదు. భర్తను ఆరాధించడం నేర్చుకున్న స్త్రీకి, ఈ సమస్య ఉత్పన్నం కాదు. అందువల్ల, మన సంప్రదాయాన్ననుసరించి, అన్నిటికీ భర్తనే నమ్మాలి." అంది సుందరమ్మ శారదవైపు చూస్తూ.

శ్రీదేవికి సుందరమ్మ పలుకులు కొంత బాధ కలిగించాయి. కొంత యధార్థ మనిపించాయి. భర్తను వదిలిన స్త్రీకి చాలా సమస్య లుత్పన్నమవుతాయి. సంఘం ఆమెను చాలా హీనంగా చూస్తుంది. మానసికంగా ఏదో వెల్తి ఆ వ్యక్తిని బాధిస్తూనే ఉంటుంది. సుందరమ్మ ఈ మాటల్ని చెప్పడం తన నేమైనా ఎత్తి పొడుస్తోందా?—అని అనిపించింది శ్రీదేవికి. కొద్ది నిముషాలామె సుందరమ్మవైపు చూచింది. సుందరమ్మ మొహములో, తను నిజం చెప్తున్నాననే గాఢ నమ్మకం తప్ప మరొక భావమేమీ లేదు.

"మీరు చెప్పేది ప్రతి స్త్రీకి సాధ్యమంటారా? యధార్థ జీవితంలో, స్త్రీ కూడా ఒక మనిషి, గాజు దేవత కాదుకదా? అంతగా భర్త నారాధించడం, ఎంతమంది ఆచరణలో పెట్టగలరు? అంత కఠినంగా పరీక్షిస్తే ఎవరు నిలవగలరు?" అని శ్రీదేవి మెల్లిగా అంది.

శారద "నేనూ అదే అనుకుంటున్నాను. పుణ్యం, మోక్షం లేకపోతే మానె. అంత లొంగిఉండడం సాధ్యంకాదని నా ఉద్దేశం. కొంతైనా స్త్రీ ఎదురు తిరిగితేనే కాని, పురుషులకు స్త్రీలను తాము ఎంత బాధిస్తున్నదీ తెలియదు" అంది మొహంలో బాధను సూచిస్తూ.

శారదా, శ్రీదేవి ఇద్దరూ జవాబుకోసం సుందరమ్మవైపు చూశారు. ఆమె శారదవైపు చూసి "స్త్రీ భర్తను ఎదిరించిందే అనుకుందాం. దానివల్ల సంఘంలో ఆమె కేమైనా గౌరవం లభిస్తుందా? సంఘం ఆమెను ఏ దృష్టితో చూస్తుంది. వాస్తవిక ప్రపంచంలో ఆ జీవితం మాత్రం సుఖవంతమైనదా?" అని అడిగింది.

"మన దేశంలో, మన సంఘంలో, ఆమె జీవితం కష్టమైనదే. కాని విదేశాలలో అటువంటి చికాకేమీ లేదు. ఆమె హాయిగా తిరగగలదు." అంది శ్రీదేవి.

"మన మతం, మన ధర్మం, మన సంఘం, ఆ స్త్రీకి గౌరవమివ్వదుకదా! మన సంఘ వ్యవస్థ మారి, జీవనవిధానం మారిపోయి, మత సంప్రదాయాలు మారినపుడు, మన ధర్మం కూడా మార్పు చెందుతుంది. అప్పుడు మువ్వన్నట్లు, విదేశాలలో లాగ మన దేశంలో కూడా స్త్రీ, పురుషునితో సరిసమానంగా తిరగగలదు. కాని ప్రస్తుతం అది సాధ్యంకాదు. సంఘంలో అంత మార్పు వచ్చేటప్పటికి, మాలాటి సనాతనాచారపరాయణులు జీవించి ఉండరేమో?" అని సుందరమ్మ మందహాసం చేసింది.

ఆమె సులభమైన మాటలలో గంభీరమైన అర్థాన్ని ఇమిడ్చి, మళ్ళీ తనని నోరెత్తనియ్యకుండా చేసిందని శ్రీదేవి తెలుసుకుంది. నిజానికి సుందరమ్మ మాట్లాడేది, అనుభవంతో కూడుకున్న యధార్థం! సంఘ వ్యవస్థ భవిష్యత్తులో మార్పు చెందాలని ఆశించడం తప్ప, ప్రస్తుత పరిస్థితికి మాత్రం కళ్ళు—మూసుకు తిరగలేము! అయితే శ్రీదేవి ఇంకా వాదిద్దా మనుకుంది—(ఒకటి) ఆమెకు సుందరమ్మ మార్పును ఆమోదిస్తుందో లేదో తెలుసుకోవాలని ఉంది, (రెండు) స్త్రీ పాతివ్రత్యం బానిసత్వంతో సమానమని ఋజువు చేద్దామని కూడా ఆమెకు ఉంది—కాని అసలీ చర్చ ఎలా, ఎందుకు ప్రారంభమైందా?—అనే ప్రశ్న ఆమెలో ఉదయించింది. అంతేకాక, పతిభక్తి మహోన్నత ఆదర్శంగా రూపిస్తున్న వ్యక్తితో, అది ఒక బానిసత్వమని వాదించి ప్రయోజన మేముంది! ఇక మార్పు సంగతా?—పరిచయం వృద్ధయినకొద్దీ ఒకరి అభిప్రాయా లొకరికి ఎలాగా తెలుస్తాయి.—అని పూరుకుంది శ్రీదేవి.

సుందరమ్మ టైమెంతో కనుక్కొని, తను కోవెలకు వెళ్ళవలసిన వేళయిందని వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళిన తరువాత శ్రీదేవి, "అబ్బా! ఆవిణ్ణి ఒప్పించడం చాలా కష్టమండీ" అంది.

(సశేషం)

'మీ రీ సినిమా తియ్యడానికే ఏ కథ తోడ్పడింది?' డైరెక్టర్ని విలేఖరి అడిగాడు.

నేను తీసిన పాత కథలోని విలన్ను హీరో చేశాను; అంతే నన్నాడు డైరెక్టర్.

రాణి (నగరి)

జితులూ పరాజితులూ

19 - వ పేజీతరువాయి

బాదుకుంటూ ఏడ్చింది. పాపం! ముసల్ది; దానిదగ్గర పనిచేసే శక్తిలేదు. దాని గతి ఏంకావాలి? ఆ ముసల్ది పడిన బాధ; ఆ దృశ్యం అతని కళ్లముందు కనిపించింది. గబుక్కున ఎందుకో వణికిపోయ్యాడు. అన్నం తినబుద్ధిపుట్టలేదు. కంచంలో వేలుపెట్టి కెలుకుతూ కూర్చున్నాడు.

"నేను చేసింది మంచి పని కాదంటావా రమా" అంటూ ఆమెకళ్లల్లోకి చూచాడు. అతని కళ్లు దీనంగా బ్రతిమాలుతున్నట్టు వున్నాయి. రమ అతన్ని చూడలేక తల క్రిందకు దించుకుంది.

"ఈ మాటలు నువ్వు హృదయపూర్వకంగా అంటున్నవేనా ?"

"మా నాన్న అన్నాడు. ఇవ్వాళ పొద్దున మిమ్మల్ని గురించి చాలా కోపంగా మాట్లాడాడు. ఆయన చెబితే మీరు వినరని నన్ను చెప్పమన్నాడు" అంది రమ.

"ఇలా చూడు రమా" అన్నాడు శేఖర్ దీనంగా. రమ తలెత్తింది.

మన కేం కావాలో మీనాన్న ఏర్పాటు చేశాడుగా. కావాలంటే మీ నాన్న నాకు ఇచ్చే సగభాగం కూడా తీసికో. కాని, నా ధర్మానికి అడ్డుతగలకు. ఇన్నాళ్లు నువ్వు నాతో సహకరిస్తున్నావని గర్విస్తూవుండే వాణ్ణి. నువ్వుకూడా మీ నాన్నలాగా స్వార్థంలోకి దిగావంటే నే నేమైపోతాను. నేనూ అందరిలాగానే ఎదటివాళ్లకి బాధ కలిగిస్తూ, మీతో కలిసిపోయి జీవచ్ఛవంలాగా నా ఆశయాల్ని నాలోనే అణుచుకుంటూ, జీవితాంతం వ్యథతో కుంగిపోవాల్సివస్తుంది. నీకు కావల్సింది డబ్బుమాత్రం అయితే ఇప్పట్నించే ప్రారంభిస్తాను. కాని అప్పుడు నేను మానవుణ్ణి కాదు. రెండుకాళ్ల జంతువును. నీ కెవరు కావాలి? మానవుడా ? జంతువా ?" అతని కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయ్.

రమ కళ్లల్లోకూడా నీళ్లుతిరిగాయ్; శేఖర్‌ను బాధపెట్టినందుకు.

"మీ ఇష్టమొచ్చినట్లు చెయ్యండి. నాకు కావల్సింది మీలో ఉన్న మానవత్వం" అంది రమ.

"చూడు రమా! నేను ఎంత దూరం ఆలోచించి ఇంత కష్టమైన పని బావి — వారి సౌఖ్యానికి తీసుకున్నానో నీకు తెలుసుగా! దీనివల్ల ఎంతోమంది ప్రాణాలు కూడా పోగొట్టుకోవచ్చు. వాళ్లు బలి దానం చేస్తుంటే, మనం ధనదానం చేస్తున్నాం. మనకంటే వాళ్లే గొప్పవాళ్లు. వాళ్లు చేస్తున్న త్యాగంలో మనది ఎన్నోవంతు? డబ్బు కావాలంటే ఎప్పటికైనా తీసుకురాగలం. కాని వాళ్ల ప్రాణాన్ని మాత్రం వెనక్కి పిలిపించలేం" అంటూ దుఃఖంతో ఏడ్చాడు శేఖర్.

"పాపం ! చిన్నపిల్లాడు. మాట్లాడితే కంట్లో నీళ్లు. చిన్నప్పట్నుంచి ఇంతే" అంటూ కొంగుతో కన్నీళ్లు తుడిచింది. శేఖర్ హృదయం సంతోషంతో గంతులేసింది.

"రమా! నువ్వు నా పక్కనుంటే ధర్మాన్ని, సత్యాన్ని—రెంటిని జయిస్తాను. ఇవి భగవంతుణ్ణి కూడా మించిపోయిన శక్తులు" అంటూ ఆనందంలో ఎంగిలి—చేత్తోనే ఆమెముఖం పట్టుకుని ముద్దుగా మూడు ఊపులు ఊపాడు.

"అబ్బ! ఏమిటి చిన్నపిల్లాడిలాగా అల్లరి" అంది రమ.

"ఊఁ! నేను అల్లరి చేస్తున్నానేంటబ్బా ?" అన్నాడు శేఖర్ చిన్నపిల్లాడిలా మూతి ముడుచుకుని.

"అబ్బే! అల్లరికాదు; గోల; చంటిపిల్లాడిలాగా" అంది చిరుకోపం నటిస్తూ.

"మరేఁ. చంటిపిల్లలకు నోట్లో గోరుముద్దలు పెడ్తారుగా ఆఁ." అంటూ నోరు తెరిచాడు.

"ఊఁ ! పెట్టండి" అంటూ నోట్లో అన్నం పెట్టింది శేఖర్‌కు.

శేఖర్, రమ—వేలు కొరికాడు చిన్నగా. అబ్బ! అంటూ వేలు తన నోట్లో పెట్టుకుంది బాధపెట్టినట్టు.

"మరి నీ బాకీ తీర్చెయ్యనీ. నీ ఋణం నాకెందుకు. తీర్చటానికి ఎన్ని జన్మలెత్తాలో ?"

"ఏం ఋణం ?" అంది రమ అర్థంకాక.

"అదే ఇప్పుడిచ్చిన ఋణం" అన్నాడు శేఖర్. కళ్లతోనే సైగచేశాడు.

ప్రతీకారం కోసం కాచుకున్న రమ 'ఆఁ' అంటూ నోరు తెరిచింది. నోట్లో అన్నంముద్ద పెట్టాడు మృదువుగా. గట్టిగా వేలు కొరికింది రమ.

"అయ్యో బాబోయ్" అంటూ కేకపెట్టాడు శేఖర్.

కేక విని వంటింట్లోంచి బయటికి వచ్చి ఈ దృశ్యం చూచి Backward March Left Right అని మనసులో అనుకుంటూ వంటింట్లోకి అలాగే వెనక్కి నడిచి పంగనామాలు చెరిగిపోకుండా స్వేద బిందువుల్ని అద్దుకుంటూ "ఆంజనేయం మది పాటలాననం" చదువుకున్నాడు రెండవ ప్రపంచ మహాసంగ్రామ యోధుడూ, ప్రస్తుత పాకశాస్త్ర నిపుణుడూ, సూక్ష్మగ్రాహి అయిన శ్రీమాన్ గరుడాచార్యులవారు.

* * *

కాలం ఇలాగే దొర్లిపోయింది. శేఖర్ రోజూ ఏకాంతంగా సరస్సుదృశ్యందగ్గర చేరుతూ ఉండటం— మామగారి సలహాలు— రోజూ నేల జ్యోతుల ప్రకాశమూర్తి చిరునవ్వుతో సాక్షాత్కరించటం— శేఖర్ ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నానని, ఆనందంగా ఆయన పూహామూర్తి పాదాలపై బడి సంతోషధారలతో వాటిని కడుగుతూ ఉండటం— అప్పుడప్పుడు కొంతమందికి ప్రాణాపాయాలు జరుగుతూఉండటం— జరిగిననాడు రాత్రంతా రమఒళ్లో తలపెట్టి పసిపిల్లాడిలాగా ఏడుస్తూఉంటే, రమ అతన్ని బుజ్జగించటం— తనకు చేతనయిన సహాయం వాళ్లకి చేస్తూఉంటూ సంవత్సరం గడిపాడు శేఖర్.

రోజూ పనిజరిగే సొరంగంలోకి పదిసార్లు వెళ్లి చూస్తూండేవాడు. వాళ్ల చిన్నపిల్లల్తో ఆడుకుంటూ, వేరుసెనక్కాయలు కొనిపెడ్తూ తనూ తినేవాడు. దాదాపు నాలుగువందలమంది సొరంగ నిర్మాణానికి రాత్రింబగళ్లు పనిచేస్తున్నారు. పాపం! కడుపుకోసం ప్రాణాల్తో కూడా చెలగాటం ఆడ్తూనే చేస్తున్నారు. శేఖర్ వాళ్లవిషయంలో శ్రద్ధ చూపించాడు. తనకు ఎంత ఆదాయం వస్తోందో లెక్కలేదు. ఎవరికి ఎంత ఎందుకు ఇస్తున్నాడో లెక్కలేదు. దాదాపు పని పూర్తయిపోయింది. ఇంకొక్క నెల రోజుల్లో ఆవక్క ప్రారంభించిన సొరంగం

ఆవేశం బయటపడుతుంది.

శేఖర్ గర్వస్తూ ఆ పరస్పరదృశ్యం దగ్గర కూర్చున్నాడు; ఆలోచిస్తున్నాడు. పాపం ! ఒక్కటే లోపం ! అతని దగ్గర డబ్బు మిగల్లేదు.

* * *

రాత్రి మూడు గంటలప్పుడు వినిపించిన బ్రహ్మాండమైన శబ్దంతో ఉలిక్కిపడి లేచాడు. శబ్దం పెరంగంలోంచి వచ్చింది. రెండునిముషాల్లో అక్కడికి చేరాడు కార్లో.

ప్రాణాలతో, గాయాలతో నెత్తురు మడుగులోంచి వచ్చినట్లు వస్తున్నారు తన పనివాళ్ళు. అతని కళ్ళు మసకలు కమ్మాయి. నోటివెంట మాట రాలేదు. కారు స్టీరింగ్ దగ్గర్నుంచి లేవలేకపోయ్యాడు. చాలామంది రాళ్ళ కిందే అణిగిపోయ్యారు. కొండ కూలింది. ఎందుకో ? భగవంతుడి ఇష్ట ప్రకారం జరిగింది.

ఒక్కొక్కర్ని హాస్పిటల్‌కి చేర్చాడు. వారిలో చాలామందికి ప్రాణాలు పోయ్యాయి; కొందరికి హాస్పిటల్లో. కొందరు వికలాంగులయ్యారు; కొందర్ని రాళ్ళకిందనుంచి తియ్యాల్సిన అవసరమే లేకపోయింది.

భార్యలూ, పిల్లలూ, తమ్ముళ్లూ, అన్నలూ, తల్లులూ ఒకళ్లేమిటి—అందరూ ఏడుపే. ప్రకృతిలోంచి మారుమ్రోగే ధర్మాలు అతనికి వినిపించలేదు. వికట్లో ప్రకృతి వికటాట్టహాసం చేస్తోంది.

రమ అతన్ని ఇంటికి చేర్చింది. ఇంకా పోలేదు దుఃఖం; ఏడుస్తున్నాడు. అతన్ని ఊరడించలేకపోయింది రమ. ఎంతమందిని బలిపెట్టుకున్నాడు తను. ఎందుకు చేశాడు ? ఎందుకు అనుభవిస్తున్నాడు ఈ నరకయాతన. వీళ్ళందరి గతి ఏమవుతుంది ? వీళ్ల కుటుంబాలు ? ఇంతమంది దుఃఖాన్ని చూస్తూ జీవితాంతం ఎందుకు తన కీ వ్యథ ? ఏం పాపం చేశాడు? ఎందుకు భగవంతు డీ శిక్ష విధించాడు ?

* * *

"ఎన్నైనా చెప్పు శేఖర్! ఈ విషయంలో మాత్రం ఒప్పుకోను" అన్నారు రాఘవయ్యగారు.

"రమా ! నువ్వైనా చెప్పకూడదా ?" అన్నాడు శేఖర్, రమని బతిమాలుతూ.

"అవును నాన్నా ! మాకు ఎంతవరకు అవసరమో అంతవరకుంచి మిగతాది ఇచ్చెయ్యండి. ఆయనసలే ఈ దిగులుతో జీవించేట్టుకూడా లేరు. ఎప్పుడు ఎటువంటి అఘాయిత్యం చేస్తారోనని భయపడుతున్నాను. ఆయన లేకపోతే నే నెలా బతుకుతాను నాన్నా" అంటూ ఏడ్చింది.

"అమ్మాయీ! ఇద్దరూ ఇద్దరే తెలివితక్కువ దద్దమ్మలు తయారయ్యారు. వాడికి బుద్ధి లేకపోతే నీకు మాత్రం ఉండక్కర్లా ?— మీ ఇద్దరి కోసం కాకపోతే మీ పిల్లల కోసమైనా జాగ్రత్త పడాలి. నీకూ పిల్లలుంటే తెలుస్తుంది; పిల్లల మీద ప్రేమా, వాళ్ల జాగ్రత్తకోసం ఏంచెయ్యాలో. ఏదో కుర్రతనంతో ఇటువంటి ఆవేశాలు పెట్టుకుని, ఉన్న పాతిక లక్షలూ పూర్తిగా పనికిరాని వెధవలందరికీ దాన ధర్మాలు చేసుకుని ఆధారంలేకుండా తెగిపోయిన గాలిపటాల్లాగా అవొద్దు. కాస్త వెనకా ముందు ఆలోచించుకోండి ?" అన్నాడు రాఘవయ్యగారు, వాళ్లిద్దర్నీ కోప్పడుతూ బుద్ధులు నేర్పుతున్నట్టు.

"అదికాదు మావయ్యా !....."

"ఏది కాదోయ్ ! జవాబుదారి లేకుండా ఉన్న వాడికి నీకేం తెలుస్తుంది? నేను పోయిన నాణ్ణాడు తెలుస్తుంది. నేనండి ఈ మాత్రం కట్టుదిట్టం చేస్తున్నాను కాబట్టి ఇంకా ఇట్లా కాస్త గొప్పగా బతుకుతున్నాం. నేను నీ వయస్సులో నీలాగా ఆడినట్లైతే మీరిద్దరూ కూడా నామరూపాలు లేకుండా పొయ్యేవాళ్ళు. అరే! నా జీవితాంతం సంపాదించిందంతా రెండు సంవత్సరాల్లో మూటకట్టి వుండేవాడివి వెధవ్వేషాలు వెయ్యకుండావుంటే. పెద్ద దానకర్ణుడివని పేరు తెచ్చుకున్నావుగా ! ఇంకా నీకు డబ్బెందుకు ? పేరుతోనే కడుపు నిండుతుంది నీకు.

"మావయ్యా" అంటూ గట్టిగా అరిచాడు శేఖర్. అతనసలే బాధపడుతుంటే రాఘవయ్యగారి మాటలు పుండుమీద కారం జల్లినట్లున్నాయి. లేచి అక్కణ్ణుంచి బయలుదేరి పరస్పరదృశ్యం దగ్గరకు చేరుకున్నాడు.

అక్కడే కూర్చుని చూస్తున్నాడు.... అర్ధనిమీలితుడై కనిపించాడు భగవానుడు. కళ్ళు మూసుకున్నాడు; అదృశ్య పాదాలు కనిపించాయి. దర్శనాన్ని శేఖర్ తలొంచి పొందాడు: "ధర్మం శరణం గచ్ఛామి" అంటున్నాడు.

"ఏది ధర్మం ? అనవసరంగా ప్రాణాలు [illegible]

"మన జవాన్లకు కొండవలె అండగా నిలవండి."

1వ పిల్లవాడు: ఒరేయ్! ఈ ప్రకటన చూశావా !

2వ పిల్లవాడు : అది సరే! మనం హిమాలయాల కంటె ఎత్తయిన వాళ్ళము !!

ఎస్. వి. రామపులు (తణుకు)

పోగొట్టుకున్న వాళ్ళని దూరంగా, నిరాధారంగా త్రోసివెయ్యటమేనా? తన స్వార్థంకోసం మామగారి మాటలు వినటం ధర్మమా ?"

కళ్ళు తెరిచి చూశాడు. ఎదురుగా కొంచెం దూరంలో రాఘవయ్యగారు నిల్చుని వున్నారు. తనవైపు చూట్టంలేదు. ఎక్కడో శూన్యంలోకి చూస్తున్నాడు. ఆయనవైపు చూశాడు. ఛీ. స్వార్థపరుడు; ఈయనికి పడే శిక్ష ఎటువంటిదో...?

మెల్లిగా చూపుని కిందికి మరల్చాడు శేఖర్. పెద్ద అగాధం; ఎంతో లోతు; మళ్ళీ మామగారి మీదికి వెళ్లింది దృష్టి. మళ్లీ కిందికి ... ఎన్నిసార్లో చూశాడు అగాధంలోకి. ఎన్నిసార్లో చూశాడు మామగార్ని.

అతని హృదయంలో చటుక్కున మెరిసింది. తనకు కావలసిన డబ్బు చేతికొస్తుంది. తన ధర్మాన్ని నెరవేర్చుకోగలడు. శేఖర్‌లో ఆశాజ్యోతి వెలిగింది ఇంతలోనే. అమ్మో ! భయపడ్డాడు. తన తండ్రి లాంటివాడు. తన్ని చేరదీశాడు. తనకుతోడు రమని ఇచ్చాడు. అటువంటి తండ్రిని.... చెయ్యాలి.... హత్య.... తాను చెయ్యగలడా ?" అక్కణ్ణుంచి వచ్చి కార్లో కూచున్నాడు.

* * *

పరస్పరదృశ్యం దగ్గర్నుంచి బయల్దేరిన శేఖర్ రాత్రి పన్నెండు గంటలకు భాగ్యనగరం చేరాడు. అన్ని వీధులూ నిశ్శబ్దంగా వున్నాయి. రాత్రంతా వీధుల్లోనే కారేసుకు తిరుగుతున్నాడు. కాని ఎక్కడా తనకు కావల్సిన మనిషి దొరకలేదు. తనకు కావల్సింది ఒక్కడు; ధైర్యవంతుడు; తన కార్యాన్ని నిర్విఘ్నంగా కొనసాగించవలసినవాడు.

తూలుతూ రోడ్డుమీద తన కారుకు ఎదురుగా వస్తున్నాడు ఒకడు. అతడు ఆజానుబాహువు. హెడ్ లైట్ వెలుగులో అతన్ని బాగా పరిశీలించాడు. నెమ్మదిగా కారు ఆగింది. పనికివస్తాడనుకున్నాడు శేఖర్. అతడు మరో లోకంలో వున్నాడు. నిషా బాగా తలకెక్కివుంది.

వెళ్లి అతన్ని పట్టుకువచ్చి కార్లో ఎక్కించాడు. తిన్నగా బార్‌లోకి వెళ్ళారు ఇద్దరూ. సీసా తీసుకుని పీలుతీశాడు శేఖర్. మూత గబుం ఎత్తున ఎగిరి ఒళ్లో పడి వచ్చింది. శేఖర్ లెక్కచెయ్యకుండా గ్లాసు నింపి అతని కందించాడు. వాడు గ్లాసు ఖాళీచేసి చూపించాడు. మళ్లీ గ్లాసు నిండింది.... మళ్లీ ఖాళీ....మళ్లీ నిండటం.

"నువ్వు రోజూ బాగా ఎక్కిస్తావా?" మెల్లిగా అతని చెవిలో అడిగాడు.

"లేదు— బాబూ—జీతాలందిన రోజునే. నెలకి ఇరవై తొమ్మిదిరోజులు ఎండగ. ఒక్కరోజు పండగ" అన్నాడు వాడు తూలుతూనే.

"నీకు రోజూ వచ్చే ఏర్పాటు చెయ్యమంటావా?"

"అంతకంటేనా బాబూ !" మీరు చాలా దయ మూర్తులు. దారిన పోయేవాళ్ళని పిలిచి బాగా తాగిస్తారు. ఇలాంటి పెద్దసరుకు నే నెప్పుడూ తాగలేదు. నే నెప్పుడు నాటుసరుకే ఎక్కిస్తాను" అన్నాడు తూలిపోతూ, కళ్లుతేలేస్తూ. నెమ్మదిగా వాణ్ణి తీసుకవచ్చి కార్లో ఎక్కించాడు. కారు ఒక నిర్జన ప్రదేశంలో ఆగింది.

"నీకు కొన్ని వేల రూపాయలిస్తే ఏంచేస్తావ్ ?" అన్నాడు శేఖర్.

"రోజు కోసీసా సరుకు ఇంట్లో పెట్టుకుని అందులోనే తానం చేస్తాను."

"నీకు పాతిక వేలిస్తే ఏం చేస్తావ్ ?"

వాడు అమాంతం నిషాలోనే ఆశ్చర్యపోయ్యాడు.

"నిజంగా ఇస్తారా బాబూ ?"

"ఇస్తాను. కాని నువ్వొక్క పని చెయ్యాలి."

"ఏంటది బాబూ ! మినిట్‌లో చేసుకొస్తా !" అంటూ చిటికె వేశాడు.

"ఈ పని చెయ్యటానికి ధైర్యం ఉండాలి. తెలుసా ?"

"ఓ ! మనకంటే ధైర్యవంతుడు ఈ నవంతకంలో లేడు."

"ఇలా రా !" అంటూ దగ్గరకి పిల్చి, చుట్టూ ఎవరూ లేకుండా చూసి బెదురుతూ మెల్లిగా వాడి చెవిలో చెప్పాడు.

వినగానే వాడు హడలిపోయ్యాడు. వాడి నిషా వదిలిపోయింది.

"బాబోయ్ ! దొరగారూ! నాది తాగుడువ్యాపారమే గాని,కూలివ్యాపారం కాదు. ఇంటికాడ నాకు పెళ్లాం ఉంది. నేను లేకపోతే అది పోదా ? అది లేకపోతే నేను పోనా? అయ్యో! మీ ఏలిక్కి, మీకు దండంగాని నే నా పని సేసి జైలుకుపోయి ఇంటిదాన్ని ఏడిపించను. దానికి నేనంటే బలె ఇది అందుకే నాకు నెలకోసారి నాలుగు రూపాయలు లిస్తాది తాగటానికి. ఇంటికాడ

జితులూ పరాజితులూ

ఒక్కతే ఉంది. హితా బాబూ! దండం'' అంటూ పెళ్ళాం జ్ఞాపకం వచ్చేసరికి సిగ్గుతో ఇంటిదారి పట్టాడు. శేఖర్ నిరాశతో నిట్టూర్చాడు.

*　　*　　*

ఉదయం రెస్టారెంటులోంచి బయటికి రాగానే ఎదురుగా ముప్ఫయి సంవత్సరాల యువతి కూరల సంచితో కనిపించింది. క్షణకాలం ఆమెని చూశాడు. జ్ఞాపకం వచ్చింది సరోజ. ఆమెను పిలిచాడు. ఆగిపోయి, శేఖర్‌కేసి ఎరగనట్టు చూస్తోంది.

"అదేంటి సరోజా! నేను శేఖరాన్ని అన్నాడు."

"తొందరగా గుర్తుపట్టలేకపోయాను శేఖరం—చాలా మారిపొయ్యావు."

"అయినా అదేంటి? ఏదో పరధ్యానంతో నడుస్తున్నావ్'' అన్నాడు శేఖర్.

సరోజ నవ్వింది. ఆ నవ్వులో జీవంలేదు.

"కూరల సంచీ ఏమిటి ?"

"సంసారం."

"అదా! కూరల వ్యాపారం చేస్తున్నావనుకున్నా'' అన్నాడు నవ్వుతూ.

"ఇంకా నీ చిన్నతనం చేష్టలు పోలేదు."

"ఏం చేస్తున్నారు మీవారు ?"

"ఏం చెయ్యటంలేదు. చెయ్యలేరు పాపం!"

"ఏం?"

"ఆయన చెయ్యి మిషన్లో పడి తెగిపోయింది. నేనే ఇక్కడ ఉద్యోగం చేస్తున్నాను. నేను కష్టపడి, సంసారం ఈడుస్తుంటే ఆయన బాధపడ్తారు. బాధపడ్తే ఏం లాభం? చెయ్యి లేదు. ఆయన బాధ చూచి, నేను బాధపడటం; ముగ్గురు పిల్లలు చదువుతున్నారు. ఏం చెయ్యను?"

"సారీ! సరోజా! నీ జీవితం యిలా మారుతుందనుకోలేదు."

"మా యింటి కొస్తావా? ఆయన్ని చూద్దువుగాని."

"తప్పకుండా."

ఇద్దరూ కార్లో బయలుదేరారు. కారు సందుల్లోంచి ప్రయాణం చేసి ఒక చిన్న యింటిముందు ఆగింది. సరోజతోపాటు శేఖర్ లోపలికి నడిచాడు. ముగ్గురు ఆడపిల్లలు కాన్వెంటు డ్రస్సులో స్కూలుకు వెళ్ళటానికి తయారవుతున్నారు. వాళ్ళనల్లరి చూచి ఆనందిస్తున్నాడు భర్త! శేఖర్‌ను భర్తకు పరిచయం చేసింది. సరోజ పిల్లల్ని స్కూలుకు పంపే పనిలో నిమగ్నమైంది.

"సారీ! నాకు కుడిచెయ్యి లేదు'' అంటూ ఎడంచేత్తో షేక్‌హాండ్ ఇచ్చాడతను.

"మిమ్మల్ని గురించి ఎప్పుడూ సరోజ చెప్తూ ఉండేది. కాలేజీలో మీరు అమ్మాయిల్ని బాగా ఏడిపించేవాళ్ళట'' అంటూ నవ్వాడతను.

"ఏదో చిన్నతనం. అజ్ఞానం'' అంటూ సిగ్గుపడ్డాడు శేఖర్.

"సరోజ ఋణం ఎలా తీర్చుకోవాలో నాకు తెలియటం లేదు. అసమర్థుడైన భర్తను కూడా దేవుడిలాగా చూస్తోంది. కాని జీవితంలోనే వసూలుండాయి వెలుగు చీకట్లు."

"మీరు చాలా బాధపడుతున్నారు'' అన్నాడు శేఖర్.

"పరభాగ్యోపజీవి కూడా దుఃఖభాగుల్లో ఒకడని అంటారు."

"కాని మీరు ఇతరుల భాగ్యంతో జీవించటంలేదు కదండీ! అలా అంటే నన్ను పరాయిదాన్నిగా చూస్తున్నారన్నమాట'' అంటూ సరోజ వీళ్ళ సంభాషణ మధ్య అందుకుంది.

"మీరు అలా అనుకోకూడదు. భార్యాభర్తలలో ఎవరైనా సరే, సమర్థులైనవారు సంసారాన్ని ఈదవచ్చు. వాళ్ళిద్దరికీ ఉండే అనురాగం, స్నేహం డబ్బువల్ల, సంపాదనవల్ల వచ్చేది కాదు. ఈ విషయంలో సరోజ—ధైర్యానికి ఆమెని అభినందించవచ్చు. దానికోసం మీరు బాధపడకూడదు'' అన్నాడు శేఖర్.

ఆరోజల్లా అక్కడే గడిపాడు శేఖర్. సాయంత్రం ఆయన్ని తీసుకుని బయల్దేరాడు. ఇద్దరూ కారులో చాలాసేపు తిరిగారు. చివరికి ఒక ఏకాంత ప్రదేశంలో కూర్చున్నారు. శేఖర్ తన కథ యావత్తూ ఆయనతో చెప్పుకుని ఏడ్చాడు.

పాపం! శేఖర్ పరిస్థితి చూచి ఆయన జాలిపడ్డాడు.

*　　*　　*

సరోజ—భర్తను కారులో ఎక్కించుకుని సాగర్ దగ్గరకు చేరాడు. చీకటి పడుతోంది. సరస్సు దృశ్యందగ్గర దూరంలోనే కారు ఆపాడు. అతనికి చూపించాడు శేఖర్; కొద్ది దూరంలో ఉన్నాడు మామగారు.

అతను లేచి రెండడుగులు ముందుకువేసి, మళ్ళీ వెనక్కి వచ్చాడు. శేఖర్ కార్లోనే ఉన్నాడు.

"ఆలోచించవద్దు. ఈ రోజులో సరోజకు కష్టాలుండవ్. నీ పిల్లలు సుఖపడ్తారు. నువ్వు సుఖపడ్తావ్. నా వ్యథ తగ్గుతుంది'' అంటూ శేఖర్ రెండుచేతులెత్తి దణ్ణంపెట్టాడు.

"ఆ పని నువ్వే ఎందుకు చెయ్యలేవూ?'' అన్నాడతను శాంతంగా.

"నా చేతకాదు. చిన్నప్పట్నుంచి ఆయన చేతుల్లోనే పెరిగాను; తండ్రిలాంటివాడు. నా చేతులాడ్టంలేదు. నా కోసంకాదు; ఎదుటివాళ్ళకోసం చేస్తున్నాను. ఒక చెయ్యి లేకపోతేనే నువ్వింత బాధపడుతున్నావే? చదువుకున్న సరోజ ఉంది కాబట్టి నీకు ఫరవాలేదు; కాని, వాళ్ళు? నిరక్షరాస్యులు; ఒళ్ళు వంచి పనిచేసేవాళ్ళు. వాళ్ళ గతి ఎలా ఉంటుందో ఆలోచించు. మనం చేస్తున్నది మంచిపని కాకపోవచ్చు. కాని ఒకవైపున ధర్మం మనపక్షం వుంది. మనకు పాపంలేదు....ఇదే సమయం.... ఇంకొంచెం సేపట్లో ఆయన అక్కణ్ణుంచి లేచి వచ్చేస్తాడు .... మళ్ళీ మనకు వీలు దొరకదు."

అతను మెల్లిగా ముందుకు సాగిపొయ్యాడు. శేఖర్ అక్కడ ఉండలేక కారులో ఇంటికివచ్చి, ఆఫీసు గదిలో కూర్చుని టేబిల్‌మీద తలపెట్టి ఏడుస్తున్నాడు.

అరగంట తరువాత అతను వచ్చాడు. ఏడుస్తున్న శేఖర్‌ని చూచాడు; ఏడ్చాడు. అతడిప్పుడు సరోజ భర్తకాదు.... హంతకుడు....

"ఏమైంది'' అన్నాడు శేఖర్ ఏడుస్తూనే.

"అయిపోయింది'' అన్నాడతను వెక్కివెక్కి ఏడుస్తూ.

ఏడుస్తూనే శేఖర్ అతని చేతిలో యాభైవేలుంచాడు.

"ఛీ, మానవుడు డబ్బుకోసం గడ్డితింటాడు. నేనూ ఆ పనే చేశాను. ఇంత డబ్బుతో ఒక ప్రాణం తియ్యగలిగాము. కాని దీనికి లక్షరెట్లు ఇచ్చినా

ఆయన ప్రాణం తెప్పించగలవా ?" అంటూ సూటిగా శేఖర్—కళ్ళలోకి చూచాడు. శేఖర్ భయపడ్డాడు.

"భయపడ్తావెందుకోయ్ శేఖర్! నీ కేం భయం లేదు. నీ కేం శిక్షపడదు. పడేది నాకే. నీ కేం బాధ లేదు; నేనే బాధపడేది. జీవితాంతం వ్యధతో కుళ్ళి చావాల్సింది నేనే. కాస్త డబ్బు నా చేతికిచ్చి ఈ బాధ నంతా నీకు లేకుండా చేసుకున్నావ్. అదృష్టవంతుడివి."

"శేఖర్ చేతుల్లో మొహంపెట్టుకుని ఏడ్చాడు. నా బాధమాత్రం నీ కేం తెలుసు. తండ్రిలాంటి వాణ్ణి చేతులారా చంపించాను. అనుక్షణం నా ఎదుట ఆయన కనపడ్తున్నాడు. ఇంతే; జీవితాంతం కన బడ్తూనే వుంటాడు. నన్నేడిపిస్తూనే వుంటాడు." అంటూ భోరున ఏడ్చాడు.

"ఆయన బాధ నీకు తెలియదు. నాకు తెలుసు. నేను చూచాను. దగ్గరికి వెళ్ళాను. నన్ను చూచి భయపడ్డాడు. ఆ క్షణాన నన్ను చూడలేదు ఆయన. నా కళ్ళను చూచాడు; తెలుసుకున్నాడు. నా కళ్ళు ఆయనకి చెప్పాయి; నేను హత్యచెయ్యబోతున్నానని. పాపం! ఆయన కళ్ళు .... 'నే నేం పాపం చేశాను? నన్ను ఎందుకు చంపుతావు' అని దీనంగా బతిమాలాయి. ఆ క్షణాన ఆయన కళ్ళు మాట్లాడిన భాష నాకు అర్థంకాలేదు. ఆయన చొక్కాను గుండెల మీద పట్టుకున్నాను. పాపం చిన్నవాణ్ణి నాకు దణ్ణం పెట్టాడు. ఎందుకువచ్చింది నాకు ఆ ముసలాడిమీద కోపం. ఆయనెవరో నే నెరగనే! మొదటి చూపులోనే లోకాన్నించి పంపించావే! ఎందుకు చేశాను?" అంటూ ఏడుస్తున్నాడు. "ఇంకేం చెప్పకు. నేను విన్లేను. చస్తున్నవాణ్ణి ఇంకా ఎందుకు చంపుతావు ?"

"ఏడవకు శేఖర్! ఏడ్వవలసింది నేను ఒక్కణ్ణే. నువ్వు పూర్తిగా ఏమీ చూడలేదు. అప్పుడే వెళ్ళను. నువ్వు చేసిన పనికి శిక్ష విధించకుండా వెళ్తానా? జీవితాంతం నిన్ను ఏడ్పేట్టు చెయ్యకుండా వెళ్తానా? ఆయన చొక్కా పట్టుకున్నాను. ఎవరూ లేరు—ఆయన కళ్ళు ఎవరికోసమో వెతికాయి.... ఎవరికోస మనుకున్నావ్.... ఆయన అల్లుడు శేఖర్‌కోసం..తనని రక్షిస్తాడనుకున్నాడు.... తన కొడు కనుకున్నాడు..... తను పెంచి పెద్దవాణ్ణి చేసినందుకు తన ప్రాణం రక్షిస్తాడనుకొన్నాడు .... పాపం! పా ! ఆయన ప్రాణం తీయటానికి కారణం ఎవరో తెలిస్తేగా.... చెప్పాను.... నా తప్పులేదని ఆయనతో చెప్పాను.... దానికి కారణం నువ్వేనని చెప్పాను.... ఆయన ఆశ నిరాశ అయింది....నువ్వు రావని తెలుసుకున్నాడు.... వణికిపోయ్యాడు. 'శేఖర్! నే నేం పాపం చేశానోయ్!' అంటూ ఏడ్చాడు.... పాపం.... విడిచిపెడ్తా మను కున్నాను...అమ్మో! విడిచిపెడ్తే పోలీసులకు చెప్తాడు. ఇంకా ఆలోచించలేదు .... ఒకే వూపులో వెనక్కి నెట్టాను.... పాపం.... ఒరుగులాంటి మనిషి.... గాలిలో ఎగురుతూ ఎగురుతూ కిందపడ్డాడు.... వడ్తూ ఏమన్నాడో తెలుసా?"

"ఆపు.... ఇంకా నేను విన్లేను. నేను బతకను.... నేనూ వెళ్ళిపోతాను" అంటూ శేఖర్ లేచాడు.

"ఆగు! వెళ్ళాల్సింది నువ్వు కాదు నేను; నిండు జీవితాన్ని నాశనం చేసింది నేను"

"నీ కెందుకు బాధ? ఆయన నీకేమీ అవడుగా! నువ్వెందుకు ఏడుస్తావ్? డబ్బు తీసుకుని వెళ్ళిపో!"

"నిజానికి నా కేమీ అవడు. కాని ఆయనా మాన వుడే. బాంధవ్యంలోనే ప్రేమలుంటాయా ? మానవుడికీ, మానవుడికీ మధ్య ఎప్పుడూ వుంటుంది ప్రేమ; రక్త బాంధవ్యంలో కాదు."

"నువ్వు ముందు ఇక్కణ్ణుంచి వెళ్ళిపో. లేక పోతే నేను తల బద్దలు కొట్టుకుని చస్తాను."

"నువ్వుకాదు; చావాల్సింది నేను. నేను కాదు నా చెయ్యి....ఈ చెయ్యి చేసింది ఈ పని....నా కీ ఒక్కచెయ్యి వుంచింది ఈ పని చెయ్యటానికే కాబోలు. దీని గతి చూడు ఏమవుతుందో ?" అంటూ ఏడుస్తూనే దుఃఖంలో చేతిని కిటికీ అద్దాలకేసి బాదాడు. అద్దాలన్నీ ఒకటి.. రెండూ.. మూడు.. అన్నీ పగిలిపోయ్యాయి. చేతివెంట రక్తం ధారగా కార్తోంది.

రక్తం చూసేసరికి శేఖర్ గుండె ఝల్లుమంది; ఏడ్చాడు.

"కాస్త రక్తం చూట్టానికే ఇలా అయిపోయావు. నేను చూచింది నువ్వు చూడగలవా ?" అంటూ నవ్వాడు.

"నన్నింకా ఏడిపించకు. నీ కాళ్ళు పట్టుకుం టాను. ఇంటినిండా రక్తం పడింది. పోలీసులు వస్తే, అన్నీ బయటపడ్తాయి... అప్పుడు మనల్ని.. ఏం చేస్తారో ?"

"ఏం చేస్తారు? చచ్చినవాళ్ళని ఇంకేం చెయ్య గలరు? 'హత్యల్లో అనుభవంలేని అమాయకులని' జాలి తలుస్తారు. మన చేతుల్తో మన ప్రాణాలు తీసుకునే శ్రమ తప్పిస్తారు" అంటూ బయల్దేరాడు.

"డబ్బు తీసుకెళ్ళు. సరోజ నీకోసం ఎదురు చూస్తూ ఉంటుంది. నీచేత వ్యాపారం చెయ్యించ టానికి డబ్బిస్తానని చెప్పాను."

"మంచి వ్యాపారం చెయ్యించావ్. సరోజ ఇప్పుడు నాకోసం ఎదురు చూడదు. ఒకప్పుడు నేను మానవుణ్ణి. ఆమె హృదయంలో స్థానం లభించింది. అది పోగొట్టుకున్నాను. ఆమె—ముఖం చూడలేను. వంచకుడిగా ఆమెను జీవితాంతం మోసం చెయ్యలేను. నేను వెళ్ళేది వేరే చోటు. ఎవర్నయితే చేతులారా చంపానో, ఆయన కాళ్ళ మీదే పడి క్షమాపణ చెప్పుకుంటా. ఆయన తప్ప ఇంకెవరూ క్షమించలేరు." అంటూ గబగబా బయ టికి వెళ్ళిపోయాడు శేఖర్. ఏడుపుకు అంతులేదు. ఇంటినిండా రక్తం .... పోలీసుల్తో చెప్తాడేమో? ఆవేశంలో అతను; .... గబగబా బాత్‌రూంలోంచి బకెట్‌నిండా నీళ్ళు తెచ్చాడు. తడిగుడ్డతో నేల మీద కూచుని ఇల్లు తుడుస్తున్నాడు; ఏడు స్తున్నాడు. అరగంట నుంచి నీళ్ళ చంభాషణ వింటూ, నీళ్ళని పక్కగది—తలుపు తీసి చూస్తున్న రమ ..... "పోలీసులు మాత్రం ఈయనకేం శిక్ష విధించగలరు" అనుకుంటూ, భర్తకు సాయం చేస్తోంది ఇల్లు తుడవటంలో. ఇద్దరూ ఏడుస్తూ, తడిగుడ్డల్తో రక్తం—మరకలు తుడుస్తున్నారు. ★

నదులుగా ఆమర్చినట్టుండి, దానిమీద నల్లని చర్మంతో కప్పబడినట్టుండేది. ముఖంలో ఎత్తికనిపించేది ముక్కు. ఒత్తైన కంఠంలాగ పొడుగ్గా సన్నగావున్న కంఠం, ముక్కుకిందనున్న బోసి నోరు, ముక్కు రెండుపక్కల్లో గుంతల్లావున్న కళ్ళు బోడిగా వున్నతల, దానికి విరుద్ధంగా చెంపలమీదుగా దిగివచ్చి కోసుగానున్న గడ్డం నుండి బొమ్మదాకా పెరిగిన తెల్లటి గడ్డం. అతన్ని చూసినవారందరూ "వీడికి గడ్డం ఇంత ఏపుగా పెరిగిందికాని, తలపైన ఒక్క వెంట్రుకైనా లేదేం ?" అనుకునేవారు. అతన్ని చూసినవారందరికీ అస్థిపంజరంలా ఉన్న దేహమూ, మూదిలావున్న ముక్కూ, చాలా అసహ్యాన్ని కలిగించేవి. అతని ముక్కు ఎంత పెద్దగా అనిపించేదంటే, కృశ్శించిన దేహం, ఆ ముక్కుకు, అతుక్కుందేమో

అతని ఎన్నిక

17 వ పేజీ తిరువాయి

అనిపించేది. పొడుగాటి కర్రకు తొడిగినట్టున్న మురికి పైజామాలోని చిరుగులకు లెక్కలేదు. చిరిగిపోయిన లాల్చీకి బొత్తములన్నా లేకపోవటంతో చేతులు పైకెత్తినప్పుడల్లా రెక్కల్లా కనబడేవి.

పరిచయమున్నవాళ్ళకి అలీ మరింత క్రూరంగా కనబడేవాడు. అతని రాతిగుండె, క్రూరస్వభావం, కరకుమాటలు, అందరిని భయపడేటట్టు చేసేవి.

కాని అతని రాతిగుండెలో నుండికూడ ఒక్కొక్క సారి ప్రేమ వాత్సల్యాలు తొంగిచూసేవి. అలీకి తన పావురాలంటే ఎనలేని ప్రీతి. అక్కరతో పావు రాలను చేతిలో వుంచుకొని పసిపిల్లలను ముద్దు చేసినట్టు ముద్దుచేసేవాడు. ఒక్కొక్క పావురానికి కూడా దానిరంగు, స్వభావాలకు తగ్గట్టు పేరు పెట్టాడు. తన దగ్గరున్న వందపావురాల్లో ఏ ఒక్కటి అక్కడ లేకపోయినా, అతను ఇట్టే కనుక్కునేవాడు. అప్పుడు ఆ పావురం పేరుతో గట్టిగా కేకవేసి ఈల వేసేవాడు. ఆ ఈలవిని, పావురం ఎక్కడున్నాసరే, ఎగిరివచ్చి అతని తలమీద వాలేది. ఒక్కసారి, అప్పు డప్పుడు తప్పించుకపోతున్న పావురాన్ని తిరిగి తెచ్చుకోవడానికి అలీ నానా అగచాట్లూ పడ్డాడు. అప్పుడు దానితోడు పావురాలని ఎగరవేసి, వాటి మూలంగా అది మళ్ళీ తన దగ్గరకే వచ్చేటట్టు

ఆతని ఎన్నిక

చేసుకొన్నాడు. తప్పు ఇలా విడిపిస్తున్న ఆ చెల్లావత్తి మీద కోపంతో అది బాగానే దాచిపెట్టుకొని

“సువ్వర్, నీకు బుద్ధిచెప్తానుండు. దానికే మోసం చేయ చూసికి సూస్తావా ?” అని చీకటి గుహాలా వున్న గదిలో గాన్నింటిని కిటికీ కూడా వేసేసి, వక్కింటి పెయ్యడ్ దగ్గరనుండి, పిల్లినితెచ్చి లోపల వదిలి తలుపు మూసుకున్నాడు. చేసిన గొప్పం పెట్టుకొని సంగీతాన్ని వింటున్న సంగీతప్రియుడిలా నుంచున్నాడు.

చీకటిలో దిక్కుతోచక పిల్లి వాసనపట్టిన పావురం టపటపా రెక్కలుకొట్టుకుంటూ రెండు ఎముపాలు అక్కడే ఎగిరింది.

రెక్కలు కొట్టుకొనే శబ్దంవిని అలీ సంతోషంతో గట్టిగా నవ్వుకున్నాడు. శబ్దం పూర్తిగా పోయాక తలుపుతీసి లోపలికి వెళ్ళాడు. పిల్లి నాలికతో మూతి తుడుచుకుంటూ బయటికి పారిపోయింది. అలీ కిటికీ తలుపుతీసి, నేలమీద పడివున్న నిర్జీవ పక్షిని చేతిలోకి తీసుకున్నాడు. కొబ్బరనీరు త్రాగి పారవేసిన ఖాళీ కొబ్బరి బోండంలాగ, పిల్లి పావురంగొంతు చీల్చి రక్తమంతా పీల్చి దేహాన్ని వదిలిపెట్టింది.

పావురాన్ని అలా చూస్తూనే అలీ కోపమంతా ఒక్కసారిగా దిగజారిపోయింది. చచ్చిన పావురాన్ని హృదయానికి హత్తుకొని

“మేరెజాన్, అన్యాయంగా చచ్చావే ! చెప్పినట్టు వినివుంటే ఇలా జరిగేదా ?” అని ఏడ్చాడు. దాని దేహాన్ని పాతిపెట్టాడు, దానిమీద నిమ్మమొక్క నాటాడు.

మిగతా పావురాలుకూడా అతని కోప ఫలితాన్ని అప్పుడప్పుడూ అనుభవిస్తూనే వుండేవి. పావురాల మీద ఆశతో వచ్చేపిల్లిని అలీ పట్టుకొని, రెండు కాళ్ళూ విరగగొట్టి పంపించాడు. అలీతోపాటు లోపలికివచ్చి పావురాన్ని పట్టుకోబోయిన కుక్కముక్కు, చేతిలోని కర్రతో బుర్రపగలగొట్టి, పావురాన్ని కాపాడాడు.

అలీ తరచు పావురాలవైపు చూశాడు. అవి గింజల్ని తినేసి, మళ్ళీ పెంకులమీద కూర్చొని, రెక్కలు వెచ్చ చేసుకుంటున్నాయి.

అలీ విప్పిన వెదురుబద్దలతో, బుట్ట అల్లుతూ ఏదో పదం గొణుక్కుంటున్నాడు.

అకస్మాత్తుగా, “బాబాయ్” అన్న తీయగొంతు అతి దగ్గరలోనే వినిపించేసరికి, ఆశ్చర్యంతో తలెత్తి చూశాడు, అలీ.

ఎదురుగా పదేళ్ళ అబ్బాయి కూర్చున్నాడు. అతని అందమైన మోహంలో దైన్యం, కాంతి, తృప్తి, తాండవిస్తున్నాయి. అతని ఉంగరాల వెంట్రుకలు మానవ లేనియున్న మొహం ఎంగక, చుట్టుచుట్టుకొని, అబ్బాయి మొహానికి యోగిలోని కళ తెచ్చిపెట్టాయి. చిరిగిన లాగూ, చాలా పెద్ద చొక్కాలో అతని ఆకృతి, చాలా చిన్నగా కనిపిస్తోంది. అతని మెరిసేకళ్ళు పెంకులమీద కూర్చున్న పావురాలను ఆశతో చూస్తున్నాయి.

అబ్బాయిని చూసి అలీ హృదయం మెత్తబడినా, తన స్వభావానికి తగ్గట్టు

“ఏమిట్రా, పావురాన్ని కొట్టేద్దామనేనా ? పిల్లిలావచ్చి కూచున్నావు. కాళ్ళు విరగగొట్టేస్తే ఏమనుకున్నావో !” అన్నాడు.

అబ్బాయి కంగారుగా "లేదు బాబాయి ఒక్క పావురాన్ని కొందామనివచ్చా" అన్నాడు.

"మీ తాత ఏవిట్రా పావురాళ్ళి పెంచింది. ఊరికే ఇస్తానసుకొన్నావా ?"

"లేదు బాబాంటా డబ్బుతెచ్చాను."

"ఊఁ రాగానే ఆ మాట చెప్పలేకపోయావ్. తడీ చప్పుడూ లేకుండావచ్చి కూచుంటే పావురం కొట్టేద్దామని వచ్చావేమో అనుకున్నా."

ఆలీ కంఠంలోని మార్పుతో, కొంచెం ధైర్యం వచ్చిందా కుర్రాడికి, దైన్యంగా.

"నేను తలుపు తోసుకొని వచ్చినప్పుడు, నువ్వు పదం పాడుకంటూ జుట్టు అల్లుకొంటున్నావు. అందుకే నువ్వు చూళ్ళేదు" అన్నాడు.

ఆలీ దర్పంతో "చాలు చాల్లే గొడవ, ఇప్పుడు పావురాలనన్నిటినీ కిందికి పిలుస్తా. ఏది కావాలో ఏరుకో" అన్నాడు.

కుర్రాడికళ్ళు ఆనందంతో మెరిశాయి. ఉత్సాహంగా "అట్నాగే" అన్నాడు.

కుర్రాడి ఉత్సాహం ఆలీ గమనించాడు.కుర్రాడు దలాకీగా ఉన్నాడు. పరవాలేదు అనుకుంటూ లోనికి వెళ్ళి ఇంకో దోసెడు గింజలుతెచ్చి, క్రిందచల్లి

"అవ్, అవ్" అన్నాడు.

పావురాలన్ని ఎగిరివచ్చి గింజలు తింటున్నాయి. ఆలీ ఒక్కనిముషం పావురాల గుంపును గమనించి,

"నన్నాపి రానేలేదేం !" అని వెంటనే పక్కనున్న గూటిలోకి చెయ్యిపోనిచ్చి, ఆ పిపురాన్ని లాగి గింజల వేపు విసిరాడు.

కుర్రాడు గడ్డానికి చెయ్యి ఆనించి, శ్రద్ధగా పావురాలను గమనిస్తున్నాడు. ఆలీ కుర్రాడితో,

"ఇప్పుడు కిందికి విసిరానే, దానిపేరు 'నన్నాపి' అని పెట్టాను. దానికి తినటానికి గింజలు అని యేమీ వద్దు. అదిగో అక్కడ నీలంరంగు పావురముంది చూశావూ, అదే అన్నిపావురాలను దూరంగా తోసేసి, జమీందారులా గింజలు తింటూంటే, దానికి 'జమీందార్' అని పేరెట్టాను. ఆ తెల్లపావురం లేదూ, పాల మురుగులారంగు,నెమిల్లా రెక్కలు విప్పుకొని, గర్వంతో నడుస్తూంది చూడు, దానిపేరు 'రాణి'. ఇహ చిన్నడి మొహం తెల్లపావురానికి 'అక్కా', నీలము తెలుపు ముక్కలు ముక్కలుగా మన్నాయే, దాన్ని 'మంచి' అని పిలుస్తాను. ఇదుందే, అన్ని ఆడపావురాలతోను సరాచికాలాడుతుంది దీనిపేరు 'నవాబ్'. ఊదారంగు పావురం జంటపావురం మొన్నే చచ్చిపోయింది కాని అది వేరే ఏ పావురాన్ని దగ్గరకు రానీయదు. దానిపేరు 'ఇల్లాలు'. ఆ తెల్లపావురం అన్నిటితోను దెబ్బలాటే! దానికి 'గయ్యాళి' అని పేరు. ఆ లేతనీలం పావురం లేదూ, ఇది ఏ పావురమైనసరే, మచ్చిక చేసుకొంటుంది దీన్ని 'లంజ' అంటాను."

తను చెబుతున్నది పదేళ్ళకుర్రాడి కన్నదే మరచిపోతున్నాడు, ఆలీ. కుర్రాడూ, అతను చెప్పేది విని పించుకుంటున్నట్టు లేదు ఒళ్ళంతా కళ్ళుచేసుకొని పావురాలని కళ్ళతోనే, దగ్గరికి లాక్కుంటున్నట్టున్నాడు ఎక్కడున్న వందపావురాల్లోనూ, తనను ఆకర్షించిన పావురం పేరు తెలుసుకోవాలనిపించింది అతనికి.

వేలుపెట్టి చూపిస్తూ "ఆ పావురానికి ఏం పేరు పెట్టావు బాబాయ్" అన్నాడు.

"ఏది ?"

"అదే, రెండు తెల్లపావురాల వెనుక, బూడిద రంగు పావురం పక్కలో....."

ఆలీ ఉత్సాహంతో "ఆదా, దానికి, 'కుంటి' అని పేరు పెట్టాను. నేనే ఎప్పుడో కోపమొచ్చి నప్పుడు, గాని కాలు విరగగొట్టాను మళ్ళీ మందు వేయించినా, కాలుసరిపోలా"

కుర్రాడు జాలితో "ఛా ! నువ్వాలా చేయటం బాగుండలా బాబాయ్" అన్నాడు. కుర్రాడి కంఠంలో నిలచిన నీరు చూచి, ఆలీ అప్రతిభుడయ్యాడు. కాని వెంటనే తేరుకుని, వ్యాపారి తన సరుకును పొగడుకొనే ధోరణిలో.

"నువు 'రాణి' తీసేసుకో. చూడటానికి ఎంత బావుందో చూడు. నడకలో ఏంఠీవి, ఏం అందం, దానిముందు నెమిలి, హంసకూడ పనికిరావు. నక్షత్రంలాగ మెరుస్తూంది అది తీసేసుకో ఏం ?" అన్నాడు.

కుర్రాడు తల అడ్డంగా తిప్పాడు.

"అదక్కరలేదా?" తన దగ్గరున్నవాటిలో అత్యుత్తమమైనదాన్ని, గిరాకీ తిరస్కరించినందువల్ల, ఆలీ అభిమానం దెబ్బతింది.

"ఊహూఁ" కుర్రాడి ధ్వనిలో నిర్ధారం ధ్వనించింది.

ఆలీ చెప్పిన ఏ పావురాన్ని కుర్రాడు ఒప్పుకోలా ఆలీకి కోపమొచ్చింది. "తమాషా చూడటానికి వచ్చావా ? నీ కింకేం పనిలేదూ ? ఏది తీసుకుంటావో నోరువిడచి చెప్పవేం ?" అన్నాడు.

అన్ని పావురాలనుండి దూరంగాపోయి, గింజలు వెతుకుతున్న 'కుంటి'వేపు చూపించి

"అది కావాలి, బాబు" అన్నాడు కుర్రాడు.

ఆలీ తిరస్కారంతో గట్టిగానవ్వి, "అదా, అది కుంటిరా, మొద్దూ" అన్నాడు.

"ఏం పరవాలేదు, బాబాయ్"

"పోరా, పోరా, ఎదవా, అసలే మీ ఇంట్లోవాళ్ళు ఈ పాయేబు చిన్నకుర్రాడినిచేసి అవిటి పావురం అమ్మాడని నవ్వుంటారు."

"అనర్లే, బాబాయ్."

"అది పిల్లినోటికి చిక్కి, నువ్వు ఫిర్యాదు చేస్తే నే నొప్పుకోను" ఆలీ హెచ్చరించాడు.

"పిల్లిచేతికి నేను చిక్కనీయనుగా, బాబాయ్" ఎంతో ఆత్మవిశ్వాసంతో అన్నాడు, ఆ కుర్రాడు

"సిఖర్మ" అంటూ ఆలీ ఆ అవిటి పావురాన్ని తెచ్చి కుర్రాడిచేతికిచ్చాడు ప్రసాదాన్ని పుచ్చుకునే భక్తునిలాగా, రెండూ చేతులతో పావురాన్ని అందుకొని, తన హృదయానికి హత్తుకొని, ఒంగి దానిమెడ మీద ముద్దెట్టుకున్నాడు.

"నాకీ పావురమే బాగుంది" అన్నాడు

"నీ మొహం. రాణీ తీసుకోరా అని చిలక్కి చెప్పినట్టు చెప్పాను. నీవెందుకు వింటావ్ పధవ నేషాలు, నువ్వూ" అని గొణిగాడు ఆలీ

"దీని కళ్ళుచూడు బాబాయ్ లేత సింధూరంగులో ఎంత బావున్నాయో ! పావురాలకు మానలా... రెప్పలుండవా ? అది ఎలానిద్రపోతుంది ? ... ఉండి, బాబాయ్ ?"

అతని ఎన్నిక

అలీ పావురం తలపైన ఊఫ్‌మని ఊది, వేంట్రుకల కిందనున్న చెవి దూపెట్టినప్పుడు, ఆ కుర్రాడి ఆనందానికి పారమేలేదు

"కాని, అది ఆడిటేదిరా"

"పరవాలేదు, బాబాయ్. నాకిదేచాలు. కాని నేను దీనికి వేరే పేరెడుతాను. "కుంటి" బాగాలేదు."

కుర్రాడి ఉత్సాహం చూసి, అలీ అడిగాడు. "ఏం పేరు పెడతావ్?"

"నేను దీన్ని 'రాణి' అనిపిలుస్తా." కుర్రాడు గర్వంతో చెప్పాడు. అలీ పరిహాసంగా గట్టిగా నవ్వి,

"హా.... హా.... ఆడిటేది 'రాణి' అట. వరేయ్, నిన్ను రాజా అన్నట్టుంది కదరా?" అన్నాడు.

కుర్రాడు అవమానంచెందినట్టు, కాస్సేపు తలవంచుకొని కూర్చొని, మళ్ళీఅన్నాడు :

"నాకిదే 'రాణి'. నేను దీనితోనే ఆడుకుంటా. ఎప్పుడూ నాదగ్గరే వుంచుకుంటా, నాకు అమ్మ ఇచ్చే వేరుశనగ కాయలంతా, నా 'రాణి'కే తినిపిస్తా. నేనెప్పుడు తోడుగా ఉంటే అది పిల్లి చేతికి దొరకనే దొరకదు."

"నువ్వు బడికెళ్ళవా?"

"ఊఁహూఁ"

"నువ్వు నీతోటి కుర్రాళ్ళతో ఆడుకునేటప్పుడు ఏం చేస్తావ్?"

"నాతో ఆడుకునే కుర్రాళ్ళెవళ్ళూ లేరు. వున్నా, నేను ఆడుకోడానికి వెళ్ళను. వాళ్ళు నన్ను చేర్చుకోరు. అందరూ కలసి నన్ను కిందపడేస్తారు. అందుకే అమ్మ నన్ను ఆటకు పంపదు. నేనూ వెళ్ళను."

"సరేలే, డబ్బివ్వు"

కుర్రాడు సంకోచంతో జేబులోకి చెయ్యి పోనిచ్చి పావలా కాసు తీసి, అలీ కివ్వబోయాడు. అలీ కళ్ళు కోపంతో పెద్దవయ్యాయి.

"ఏరా, ఒక పావలాకి పావురమా? ఆకుకూర బేరమనుకున్నావేమిటి? రూపాయకు తక్కువ లేదు. ఆడిటేదికనుక కొంత తగ్గించుకో, అంతే"

"నా దగ్గరున్నదింతే బాబాయ్."

"పద, పదా, పావలాకు పావురంకాదు, దాని ఈక కూడా రాదు."

కుర్రాడు రెండుక్షణాలు, పావురాన్ని చూస్తూ వుండిపోయాడు. తరువాత.

"సరే, తీసుకో" అన్నాడు.

కుర్రాడి మొహం, ఆ ధ్వని, అలీలో జాలికలిగించాయి.

"ఊఁ.... పోనీ వుంచుకో. పావలానే ఇవ్వు. ఈరోజెక్కడో నక్కతోక తొక్కివచ్చినట్టున్నావు."

కుర్రాడిమొహం ఆనందంతో వికసించింది. పావలాకాసు అలీచేతిలోపెట్టి, ఎడమచేతిలో పావురాన్ని గట్టిగా పట్టుకొని, కుడిచేయి క్రింద ఆనించి లేచి మంచాని. తనకింద వుంచుకొన్న పూతక్రము కుడికాలితో పైకి ఎగరేసి, కుడిచేతితో అందుకొని, ఎడమచంక కిందపెట్టుకొని,

"ఇక వెడతాను బాబాయ్" అన్నాడు

"అరే, అల్లా!" అన్న ఉద్గారం అతని నోటి నుండి వెలువడింది ★

మారియన్ సంఘటన

27-వ పేజీ తరువాయి

లైసెన్సు, రిజిస్ట్రేషను పత్రాలు తణిఖీచేశాడు. ఆ కారు టామ్‌షిప్ అనే అతని పేర రిజిస్టరు చేసఉంది. తరువాత కొంత 'కాలం' అయ్యాక తన తోటి ఉద్యోగుల(బెర్ట్‌వైట్—ఆర్చిల్డివెల్స్)తో T మోడలు ఫోర్డు—కారు వోసరింటికి దూసుకు వెళ్లిపోయాడు.

ఆక్టే శ్రమలేకుండా ఎడ్రసు సహాయంతో ఆ యింటికి చేరారు. కర్రలతో కట్టబడిన ఆ యిల్లు చీకటి, వెలుతురు మధ్య దోబూచు లాడుతూ, తనను తాను నిలదొక్కుకోలేక చీకటి వైపు తూలిపోతున్నట్లుంది. ముగ్గురూ కారు దిగి—ఆ యింటి గ్యారేజీని పరీక్షించారు. కారు గ్యారేజీలోనే ఉంది. పరీక్షించగా—మిసిసిపీ నది ఒడ్డున ఉండే గడ్డి, పిచ్చి మొక్కలు లాంటివి ఆ కారు యాక్సిలుతో యిరుక్కుని ఉండడం కూడా చూశారు.

కాంప్‌బెల్ మెత్తెక్కి—స్క్రీన్ అడ్డంపెట్టిన తలుపును బలంగా నొక్కి తాపు తన్నాడు. లోపలి గదిలో అడ్డదిడ్డంగా ఉన్న పక్కమీద నిర్లక్ష్యంగా పడుకున్న 'టామ్‌షిప్' వాళ్లను చూస్తూనే గబుక్కున లేచి (విషయం తెలుసుకుని) తను కారులో అబ్రహాం స్మిత్—హార్స్‌కేమిరాన్ అనే స్నేహితులతో షికారుకు వెళ్లినట్లు ఒప్పుకున్నాడు. కాంప్‌బెల్ టామ్‌ని అరెస్టుచేసి తీసుకెళ్లిపోయాడు. మిగతా యిద్దర్నీ—మిగిలిన యిద్దరూ చుట్టుముట్టారు.

అబ్రహాం స్మిత్‌కు పందొమ్మిదేళ్లుంటాయి. సన్నగా, బక్కపలచగా ఉన్న హార్స్‌కెమెరాన్‌కు పదహారేళ్లుంటాయి. వాళ్లిద్దరికి కూడా సంకెళ్లు తగిలించి, మేరియన్‌లో ఉన్న—ఎర్ర యిటికలు, నల్లరాయితో కట్టిన, కట్టుదిట్టమైన జైల్లో పెట్టారు.

ఆనాటి సంఘటన, దాని భయంకర పరిణామం, నాటినుండి ప్రారంభమయిన నా పరిశోధన కాంప్‌బెల్ చెప్పినదాంతో సరిపోయింది. కానీ ఆనాటి రాత్రి ఆ ముగ్గుర్ని అరెస్టు చేశాక, ఏం చేశారన్న విషయం నాకు తెలీదు. బహుశా చితక—తన్నో, లేకపోతే చిత్రవధ చేసో ఉంటారని, 'వాళ్ల' చేత నేరం ఒప్పించేసరికి 'పిల్ల' తలప్రాణం తోకకి వచ్చిఉంటుందని అన్నారు.

టామ్‌షిప్, ఘోరం జరిగిన నాటి రాత్రి 'వాళ్లను' బెదిరించినట్లు ఒప్పుకున్నాడు. మిగిలిన యిద్దరూ అతనివెనకాలే ఉన్నట్లు ఒప్పుకున్నారు.

* * *

అర్ధరాత్రి రెండయింది.

కుక్లుక్స్‌క్లాన్ దండు మారియన్ పొలిమేరలో సమావేశమయ్యే సమయం మది. సమావేశమయ్యాక నిషేధింపబడిన 'గిన్' అనే సారా అందరికీ సరఫరా చెయ్యబడింది. తాగి, వైమరచి, నీగ్రోలను దుయ్యబట్టడం ప్రారంభించారు. రాను రానూ అది పెరిగి ద్వేషంగా రూపొందింది — చూస్తుండగా తక్షణ కర్తవ్యం అయి కూర్చుంది. ఆ 'ముగ్గురు' నీగ్రోలనూ పెట్టిన జైలుమీద దండెత్తాలనీ, వాళ్లని చిత్రవధ చెయ్యాలనీ తీర్మానించారు. తాగుడు ఓపినరంత ఎక్కువైన వాళ్లు ఏలాగైనా ఏదో ఒక దారుణం చేసితీరాలని పంకుపట్టు పట్టారు. మునావాళ్లందర్నీ కూడకట్టుకోవా లన్నారు. "నీగ్రోజాతి అంతం కావాలి" అని నినాదాలు చేశారు.

* * *

ఆరోజు ఉదయం సరిగ్గా పది గంటలకు కోర్టుకి చుట్టుపక్కలున్న వీధులన్నీ జనంతో కిటకిటలాడాయి. మారియన్—ఇరుగుపొరుగు ఊళ్ల నుంచి—చూడాలన్న సంబరంతో కొందరు, నీగ్రోల మీద కసితో కొందరూ — పరుగులెత్తుకుంటూ వచ్చారు. జరగబోయే హింసాకాండను తలచుకుంటూ, జనం ఊపిరి బిగబట్టి చూడసాగారు. జైలుకి వెనక పక్కనున్న జనంవల్ల ఏమైనా దారుణాలు జరుగుతాయేమోనని చూపరుల్లో ఓ శ్రేయోభిలాషి చిన్న జనాంతిక—కాంప్ బెల్‌మీద పారేశాడు. కాని కాంప్‌బెల్‌కి కోపంవచ్చి — "ఆ పప్పులేం ఉడకవు. ఈ జైలు—గోడలు చాలా చాలా గట్టివి. దోమైనా లోపల్నుంచి రాలేదు; లోపలకు రాలేదు. తెలుసా" అన్నాడు లోపల్నుంచే.

కానీ, కాంప్‌బెల్ దారుణంగా పొరపాటు పడ్డాడు. మూడు — గంటలకు పైగా అలానే గడిచింది. ఆనక రెండు శరీరాలు గాలిలో వేళ్లాడాయి (ఉరి). యధాలాపంగా జరిగిన విచారణ పాటక — జనాన్ని సంతృప్తిపరచింది. వాళ్ల రక్తదాహంతో కూడిన క్రూరచర్యను అదుపులో పెట్టడానికి పైనిక సిబ్బంది లేదు.

ముసుగు టోపీలు ధరించిన నలుగురు, రోడ్డు మీద పాతిఉన్న ట్రాఫిక్ సిగ్నలు పీకి, దాని సహాయంతో జైలు వెనకపక్క తలుపుని విరక్కొట్టడానికి చేసిన ప్రయత్నంతో అసలైన 'దాడి' ప్రారంభమయింది. కాని, ఆ తలుపులు అంత సులభంగా విరగలేదు. పోసిన చెమటలు తుడుచుకుని, దేవుణ్ణి ప్రార్థించి మళ్లీ మొదలెట్టారు.

జనాన్ని చెదరగొట్టడానికి వదిలిన ఒక టియర్‌గాస్ బాంబు (బాష్పవాయువు) ను క్లాన్ సభ్యుడు ఒకడు గబుక్కున పట్టుకుని, తిప్పి—విసిరినవాళ్లమీదే కొట్టాడు. ఇంతలో అటు వెనకపక్క వాళ్ల శ్రమ ఫలించింది. గుమ్మం చుట్టూ ఉన్న డిజైనులు పగిలి, రాళ్లు కదలడం ప్రారంభమయింది. వాళ్లు ఉత్సాహంతో హర్షధ్వానాలు చేసుకున్నారు. "రండి, రండి, ఈ నీగ్రోజాతి వాళ్లను బయటికి కిలాగి చిత్రవధ చేద్దాం—రండి" "సహాయం చెయ్యండి" అంటూ చూపరుల్ని ప్రార్థించారు. ఉత్సాహం కోసం 'గిన్' సారా పంపకం జరిగింది. చాలామంది సహాయం చెయ్యనారంభించారు. ఆ నలుగురిలో "విజరు" ఎందుకైనా మంచిదని ఉరితాడు తీసి సిద్ధంచేశాడు.

జైల్లోపలున్న కేంప్‌బెల్—బయటున్న జనసమూహాన్నాపడం సాధ్యంకాదని గ్రహించాడు. రానురానూ జనం యింకా ఎక్కువైపోయారు. బాగా కనబడాలని సంబరపడే చూపరులు తమ తమ కార్ల పైభాగా లెక్కి మునివేళ్లమీద ఆత్రంతో ద్యాసులు చేశారు. పెద్దలను మించే ఉత్సాహంతో,

Statement about ownership and other particulars about newspaper

ANDHRA SACHITRA VARA PATRIKA

1. Place of Publication : 6&7 Thambu Chetty St., Madras-1.
2. Periodicity of its publication : Every Friday
3. Printer's Name : Sri S. Radhakrishna
   Nationality: Indian
   Address: 6&7, Thambu Chetty Street, Madras-1.
4. Publisher's Name : Sri S. Radhakrishna
   Nationality: Indian
   Address : (As above)
5. Editor's Name; Sri S. Sambhu Prasad
   Nationality Indian
   Address: 29, Chamier's Road, Adyar, Madras-28.
6. Names and addresses of individuals who own the newspaper and partners or share-holders holding more than one per cent of the total capital.

NAMES	ADDRESSES
1. Mr. S. Sambhu Prasad	29, Chamier's Road, Adyar, Madras-28.
2. Mrs. S. Kamakshamma	Do
3. Mr. S. Nageswara Rao	Do
4. Mr. S. Radhakrishna	6 & 7, Thambu Chetty Street, Madras-1.

I. S. Radhakrishna, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

S. RADHAKRISHNA,

1-3-1963 Signature of Publisher.

మారియన్ సంఘటన

నీత్తికాయలంత కళ్ళు చేసుకు చూస్తున్న పిల్లలనః వాళ్ళవాళ్ళు భుజా లెక్కించుకుని మరీ చూపిస్తున్నారు. చేరిన గుంపులో—సుతరాం ఆనందం కోసం, వినోదం కోసం నిలబడ్డవాళ్ళున్నారు. కానీ, సంఘటనకు అడ్డుపడే ఆ శక్తీ, ధైర్యం ఉన్నవాళ్ళేవరూ లేరు.

"ఆగండి—జాగ్రత్త—ఛంపేస్తాను— నాదగ్గర మరతుపాకీ ఉంది. లోపల కొచ్చినవాడు వచ్చినట్టే ఛస్తాడు" అని కేంప్‌బెల్ అరుపులు ప్రారంభించాడు.

పెద్ద రణగొణ ధ్వనుల మధ్య 'వారి పని' దివ్యంగా కొనసాగింది. గోడకి కన్నం పడింది. క్లాన్స్ జయించారు. గోడ పడడంవల్ల లేచిన దుమ్ములో దాక్కుంటూ వాళ్ళు లోపలకు చొరబడ్డారు. అంతవరకూ పేలుస్తాను, కాలుస్తాను, ఛంపేస్తాను అని అరిచిన కాంప్‌బెల్ కొయ్యబొమ్మలా అలాగే నిలబడిపోయాడు. బయట నుంచి చొరబడుతున్న సమయంలో అమాయకులూ, తనవాళ్ళూ, స్నేహితులూ, బంధువులూ కూడా ఉండి ఉండవచ్చనిపించిం దతనికి. పైగా అంత దండులో అసలు వాళ్లని కాల్చడం ఎలాగా అసాధ్యం. పోగా అనవసరమైనవాళ్లను చంపవలిసొస్తుంది. పది పదిహేను మందిని చంపినా, అసలు వాళ్ళను పట్టుకోగలిగితే ఫరవాలేదు .... అలా గాపోతే ..... అనవసరం అని సమాధానపరచుకున్నాడు.

విజర్సు—గమ్మున వచ్చి కాంప్‌బెల్ చేతుల్లోంచి తాళాలు సునాయాసంగా లాక్కెళ్లిపోయి, జైలు గదుల తాళాలు తీశాడు. మరో యిద్దరు ముసుగు మనుష్యులు లోపల స్పృహతప్పి పడున్న టామ్ షిప్‌ను తన్నుకుంటూ బయటకు లాక్కొచ్చి, మెట్లమీంచి కిందికి దొర్లించేశారు. మెట్లకింద లాన్‌లో స్పృహలేకుండా పడున్న అతన్ని లేవనెత్తి ఉరితాడు అతని మెడకు అలంకరించారు.

ఒకమ్మాయి (తనకు రానున్న ప్రమాదాన్ని కూడా లెక్కచేయకుండా) ఆత్రంగా కారు టాపెక్కి మునివేళ్లమీద నృత్యంచేస్తూ "వదలద్దు—వాణ్ణి చంపెయ్యండి" అంది సంబరపడుతూ.

మరో నిముషంలో టామ్ శరీరం చెట్టు కొమ్మకి వేళ్లాడింది. ఆనక అబ్రహం స్మిత్‌ని పెడరెక్కలు విరిచికట్టి బరబర లాక్కొచ్చారు. 'ట్బెండా క్లిప్పుడ్మెలా ఉంది' అన్నాడో తాగుబోతు మత్తెక్కిన ఆనందంతో. మరో నిముషంలో అతని ప్రాణం కూడా పంచ—భూతాల్లో కలిసిపోయింది.

హెర్బ్ కేమెరాన్ ఎలాగోలాగ చచ్చీ—చెడి చావు తప్పించుకుని, ఆడవాళ్ల (జైల్లో) గదిలో తలదాచుకుని—తల కాసుకో గలిగాడు. ఏ చిన్న దొం
తనం వల్లో జైల్లో పడ్డానని చెప్పాడో—లేత బక్క పీనుగలాటి అతని శరీరం చూసి వాళ్ళే పొమ్మన్నారో మొత్తానికి గండం దాటి బైట పడ్డాడు.

* * *

ఈ భయంకర సంఘటన ప్రపంచంలో అన్ని మూల మూలల దేశాలకూ, ప్రదేశాలకూ వ్యాప్తి అయింది. ప్రత్యేక పోలీసు—దళం మారియన్‌కు వచ్చింది. కాని, క్లాన్స్ జాతివాళ్ళు కాని, ముసుగు టోపీలవాళ్లు కానీ ఎవ్వరూ ఆ ప్రాంతాలలో కనబడలేదు. అసలైన—అపరాధ పరిశోధన నేను మొదలుపెట్టేసరికి—'మారియన్' ఇంకా ఆనాటి సంఘటన నుంచి కోలుకోలేదు. అపరాధుల జాడలు తెలిసినవాళ్లు ధైర్యంగా ముందుకు వచ్చి చెప్పవచ్చనీ, జనంకోసం, వారి భయంకరమైన జయం కోసం బలియైన ఏసుక్రీస్తు పుట్టిన 'ఈ' భూమిమీద ఎవ్వరూ భయపడ నవసరం లేదనీ—ధైర్యంగా నిజం చెప్పమనీ—మత గురువు కోరాడు.

'మారియన్' లో మార్షియల్ లా (Martial law) ప్రవేశపెట్టారు. పాటక జనాభిప్రాయాలనునిందిస్తూ మాట్లాడేవాళ్లతో కలిసి, నాలుగు వారాలపాటు నా పరిశోధన కొనసాగించాను. కాని ఫలితం శూన్యం అయింది. "వాళ్లని నేను గుర్తుపట్టగల" నని గాని, "వాళ్లను చూశాన" న్న వాళ్ళు గానీ, మచ్చుకి ఒకళ్ళు కూడా లేరు.

క్లాన్ నాయకులూ, అందరూ జార్జియాకు పారిపోయి ఉంటారని వదంతులు పుట్టాయి. కనుక కావలసిన పని నా ఒక్కడివల్ల అవ్వదని రూఢి అయింది. నా పరిశోధన కొనసాగాలంటే కొన్ని రాష్ట్రాల మధ్య కొన్ని ఒప్పందాలు జరగాలి. ఒక రాష్ట్రంనుంచి మరియొక రాష్ట్రానికి పారిపోవడాన్ని ఆక్షేపించాలి. ఇలాటివి చాలా జరగాలి. కానీ యిదంతా అనుకున్నంత సులువు కాదు. ఈ విషయంలో ప్రభుత్వం చేయగలిగింది కూడా పెద్దగా ఏమీ ఉండదు; లేదు. కనుక యీ కేసు రాష్ట్ర అధికారులకూ, పోలీసు అధికారులకూ వొదిలివేయబడింది.

జేమ్స్ ఆగ్డెన్ అనే ఎటార్నీ—జనరల్ ఓ ఇద్దర్ని (పౌరులను) పట్టుకుని, వాళ్ళే క్లాన్స్ నాయకులని నిరూపించబోయాడు. కానీ తగినన్ని ఆధారాలు లేక—కోర్టు త్రోసిపుచ్చింది.

నే నా కేసుతో వెగ్గ లేనని రూఢి చేసుకుని, మారియన్ వదిలేసి వచ్చేశాను; ఇరవై అయిదేళ్లు అయింది కూడా. కాని, యీ మధ్యకాలంలో ఎలాగైనప్పటికీ సౌత్ ప్రాంతాల వాళ్లకు కొంత స్వాతంత్ర్యం లభించినట్లు, ఆ ప్రాంతాల్లోనే ఇంకా జాతి—మత ద్వేషాలున్నాయని చెప్పక తప్పదు. ★

పండుగపాట

వీరబత్తిని శ్రీశైలం

కొసరు గొంతుక నెత్తి
కోకిలా నీనోట
పండుగని ఒకసారి
పాడవే నాపాట
పూలగుత్తుల లోన
పొంగి పోయెదవేల
ఆకుచాటును వీడి
ఆలపించగ రావె
"మనిషి మనిషికి మధ్య
మాటమాత్రము కరువ!
మనసు కమ్మగవిప్పి
మాటలాడిన బరువ?
గుండెలో ద్వేషమ్ము
నిండిపొంగులు వార
మనిషి మనిషినిజూచి
మండిపోవగ నేల?
ఒకనికమ్మని బ్రతుకు
ఒకడు ఓర్వగ లేడు
ఒకని ఆకలి బాధ
ఒకడు దీర్వగబోడు
ఎక్కడో చీకట్ల
చిక్కు విడదీయంగా
మేటి దీపాలేల
కోటి వెలిగించేవు?
నీముందు నీయింట
నీకు సోదరుడయ్యి
బ్రతికి చితికినవాని
బ్రతుకు వెలుగించవే!
మనసులో కల్మషము
మండిపోయిన నాడు
మంచుకొండలవోలె
మనసు కరిగిననాడు
మనిషి మనిషికి మధ్య
మమత బెరిగిననాడు
దివ్య స్నేహపు దీప్తి
దిశల నిండిననాడు
గుండెలో "దీపాల
పండుగై" వెలుగోందుకో!

మనమూ-మన దేహస్థితి

11—పేజీ తరువాయి

వీటన్నింటికీ ఆహారంకావాలి. విశ్రాంతి—కాలంలో శరీరంలో జరిగే కార్యకలాపమును బేసల్ మెటబాలిజం (Basal metabolism) అంటారు. అందుకు పురుషులలో 1700 కేలరీల ఉష్ణ శక్తినీ, స్త్రీలలో 1450 కేలరీల ఉష్ణ శక్తినీ ఉత్పత్తిచేసే ఆహారపదార్థముల కలయిక ఏ రోగికయినా అత్యవసరము; అల్సరు—రోగికీ అవసరమే. ఇదికాక, చేసే పనినిబట్టి అతని ఆహారం ఏర్పడాలి.

చికిత్స ప్రారంభ దశలో, అల్సరు తీవ్ర స్థితిలో ఉన్నప్పుడు, రక్తస్రావాది దుర్లక్షణము లున్నప్పుడు, పరిపూర్ణమయిన శయ్యా విశ్రాంతి (Bed rest) అవసరం. కాని కొంతకాలానికి ఆ రోగిని చికిత్సలో ఉంచుతూనే, పనికి వదలవలసి ఉంటుంది. అప్పుడు అతని ఆహారంలో మార్పులు చేయవలసి ఉంటుంది.

జ్వరంతో బాధపడేవారిలో ప్రతి ఫారెన్‌హీట్ డిగ్రీకి—అంటే డాక్టర్లు ఉపయోగించే థర్మామీటరు డిగ్రీలు—నూటికి 7.2 చొప్పున బేసల్ మెటబాలిజం అధికంగా ఉంటుంది. క్రిమి సంహారకములయిన వస్తువులను నిర్మించడానికీ, నశించిన ధాతువులను మళ్లీ సృష్టించడానికి ఎక్కువ ఉష్ణశక్తి, దానిని యిచ్చే ఆహార పదార్థములూ కావాలిగదా.

ఒకచోట కూర్చుని పనిచేసే గుమాస్తా, కూర్చుని ఎక్కువ దేహశ్రమచేసే వడ్రంగి, కంసాలి, మరీ శ్రమచేసే కమ్మరీ, అడవికి వెళ్లి చెట్లు నరికేవారూ, రాతి క్వారీలో పనిచేసేవారూ, యుద్ధభూమిలో హోరాహోరీ యుద్ధంచేసే సైనికులూ—వీ రందరూ కాయకష్టం చేసేవారే. కాని ఆ యా వృత్తులవారు చేసే పనికి అధికోష్ణ శక్తిని ఉత్పత్తిచేసే ఆహారం కావాలి. ఇందులో కొందరికి, రెక్కాడితేనే గాని డొక్కాడదు. ఆదర్శప్రాయమైన చికిత్స ఆదర్శ పరిస్థితులలో గాని సాధ్యంకాదు. అలాగే అన్ని తరగతులవారూ అన్ని రకముల ఆహారములనూ సమకూర్చుకోలేరు. దేశకాల పరిస్థితుల ననుసరించి అత్యంత లాభప్రదమైన పద్ధతిలో, ఆ యా దేశములలో లభించే ఆహార పదార్థములలో పనికివచ్చే వాటిని చేర్చి అల్సరు—రోగికి ఆహారమును సృష్టించవలసి ఉంటుంది.

ఈ పని అంత చులకన అయినది కాదు. నిత్యజీవితంలో ఎవరూ ఆహార పదార్థములను తూచి తూచి వాడుకోలేరు; రోగజీవితంలోనూ అంతే. ఆందోళనలో రోగి, రోగి బంధువులూ ఆహారాన్ని గురించి అనేక ప్రశ్నలు వేస్తూ ఉంటారు. ఆహార విజ్ఞానం ఉన్నవారు గాని, వాటికి సరిఅయిన సమాధానం యివ్వలేరు. కొన్నిచోట్ల, ఇది వేడి చేస్తుంది; ఇది జలుబు చేస్తుంది అనే అభిప్రాయాలు ప్రబలి ఉంటవి. అందుకని అనుభవజ్ఞులయిన వైద్యులు, అల్సరు—రోగుల ఆహార పట్టీలను తయారు చేశారు. వాటిని వచ్చే వారం వివరిస్తాను. ★

లక్కీ స్టార్

8-వ పేజీ తరువాయి

కుండా చెప్పి—"సైకిలు భద్రంగా తెచ్చారా?" అని ప్రశ్నవేసి ఆగాడు.

"ఆఁ! తెచ్చాం—సార్" అన్నారు మిత్ర ద్వయం.

"ఆఁ — అయితే వెళ్ళండి — గదికి— కాదు. గది వెతుక్కోడానికి" అంటూ ముగించాడు ఆయన.

వెంకట్రావు ఆనంద సముద్రంలోంచి దుఃఖ సాగరంలోకి మళ్ళాడు. శేషగిరి క్షణం ఆలోచించి, ప్రేమ తప్పుకాదనీ—అది రూపాంతర—తర తర—తరతమ అనుకూలమనీ—ప్రేమమీద పాఠాలు చెప్పిన గొప్పవారు— మరీ గొప్పవారై కూర్చున్నారనీ "దేశమును ప్రేమించుమన్నా" అని ఎవరో గొప్ప కవి అన్నారనీ, "దేశమంటే మట్టికాదోయ్— దేశమంటే మనుజులోయ్" కనుక— ప్రేమించవలసి వచ్చిందనీ, చెప్పి చూశాడు.

హాస్టలు—వార్డెనుకి ఉపన్యాసం నచ్చింది. కానీ రూలు రూలే అనుకున్నాడు.

"నాయనా శేషగిరి—నువ్వు చెప్పినదీ పాయింటే కానీ, హాస్టలులో ప్రేమపక్షులకు తావులేదు— ఇంతకీ ప్రేమించినవాడివి నువ్వుకాదు కదా—కనుక నువ్వు ఉండవచ్చు— వెంకట్రావు వెళ్ళిపోతాడు—" అంటూ, తన శాపాన్ని ఉపసంహరించుకున్నాడు.

"తనువులు వేరైనా, మా మనసొకటే" అన్నాడు శేషగిరి చప్పున—ఏదో పాటలో లైను గుర్తొచ్చి.

"అయితే మీ యిష్టం"— అన్నారాయన.

*　　　*　　　*

స్నేహితులిద్దరూ— "చుట్టిచుట్టి పక్షులెల్లా— చెట్టు వెదకు రీతి—" భువిలో— గది వెదక నారంభించారు. వెతగ్గా— ఓ చిన్న గది దొరికింది. ఇంటాయనకి పెళ్ళీడుకి రావలసిన చిన్న ఆడుపిల్ల వుండడంవల్ల— సంశయించి— ఇవ్వనని తెగేసి చెప్పాడు.

"హరి" అంటూ మళ్ళా తిరగడం ప్రారంభించారు. తిరగ్గా తిరగ్గా— ఆడబోయిన తీర్థం— ఎదురైనట్లు, వెదకబోయిన తీగ కాలికి తగిలినట్లూ అసలు హీరోయిను యింట్లోనే ఒక గది ఖాళీగా వుంది—కానీ, యిస్తారో లేదో ఓ భగవంతుడా— ఇవే నా శత నమస్కారరాలు అని దేవుడికి మొక్కుకుని, సాహసించి, లోపలకు అడుగుపెట్టాడు.

"ఎవరదీ?—ఏం కావాలి?" అందో కంఠం.—

మిత్ర ద్వయం—మాట వచ్చినవైపు చూశారు. ఎవరు— యింకెవరు— బామ్మగారు— శేషగిరి బుర్ర చురుగ్గా పనిచేసింది. వెంటనే— "నమస్కారం బామ్మగారూ" అన్నాడు. వెంకట్రావూ— అదే పని చేశాడు.

బామ్మగారు బహు సంబరపడుతూ— ముసుగు సవరించుకొని, "ఏం—నాయనా— ఏం కావాలి?" అంది.

వెంకట్రావు శేషగిరిని చిన్నగా గిల్లాడు.

శేషగిరి పరిసరాలు కలయజూసి, గొంతు శృతి చేసుకుని— **"ఏంలేదండి — మాకు ఒక చిన్న గది కావలసి తిరుగుతున్నాం — బోలెడు గదులు దొరుకుతున్నాయనుకోండి; కానీ స్టూడెంటు కుర్రాళ్ళనరనవ ఉండడం అంటే— మా వాడికి గిట్టదు. అందుకని వాళ్ళమ్మగారు మీ పేరు చెప్పి, మిమ్మల్ని అడగమన్నారు"** అన్నాడు తెగించి, సాహసించి.

"వాళ్ళమ్మగారా—నే నెలా తెలుసు నాయనా ఆవిడకి" అంది బామ్మగారు సంభ్రమాశ్చర్యాలతో.

వెంకట్రావు ఏడుపు ముఖం పెట్టాడు. శేషగిరి బుర్ర గోక్కున్నాడు. గమ్మున ఓ అయిడియా వచ్చింది.

"మరి—అప్పుడోనాడు మీరు బస్సులో ఏదో ఊర్నుంచి వస్తుండగా —, వాళ్ళమ్మగారు — మీ పక్కన కూర్చున్నారట— అందుకని అప్పుడు మీ మంచితనం గ్రహించి, మాతో చెప్పారు— యిప్పటికీ అంటూనే ఉంటారు. ఆ బామ్మగారి పంచన పడిఉన్నా మీకు మంచిదే అవటాఅని" అంటూ ఆవిడ—ముఖం తనిఖీ ప్రారంభించాడు.

బామ్మగారు తడిసిన శనగల బస్తాలా ఉబ్బిపోయి "అయ్యుంటుంది — నేనే మర్చిపోయాను. మీఅమ్మగారు—ఎర్రగాఉంటారు—అచ్చు నీ పోలికే కదూ" అంది ఆలోచిస్తున్నట్టు పోజుపెట్టి.

"మరే—" అన్నాడు వెంకట్రావు కాకపోయినా.

ఆనక బామ్మగారు గది చూపించి, తన కోడుకును ఒప్పించి, అదేమంటే—'మా— మనవాళ్ళేరా అబ్బాయ్'అని నచ్చచెప్పి — గది యిచ్చేలా చేసింది. అద్దెమాత్రం— ముప్ఫై రూపాయలు— బుద్ధిగా ఉంటే, ఇద్దరు ఉండొచ్చని ఎడ్వాన్సు ఇస్తే, గది ఖాయం అవుతుందనీ చెప్పింది. వెంకట్రావు ముందువెనుకలు చూడకుండా ఎడ్వాన్సిచ్చేశాడు.

"అవతలెల్లుండి— శనివారం— చాలా మంచిది. దుర్ముహూర్తం పోయాక— చేరవచ్చు" అంది ఆవిడ తృప్తిగా

"వస్తామండీ బామ్మగారూ— నమస్కారం" అంటూ స్నేహితులిద్దరూ గదికి చేరారు.

*　　　*　　　*

వెంకట్రావుతోపాటు గదిలోఉండి సుఖపడదామని ఉబలాటపడి, శేషగిరి సమ్మతం కోసం తండ్రికి ఉత్తరం రాశాడు. తిరుగు టపాలో— అలాటి పనులు చెయ్యడానికి వీల్లేదని, బయట ఉండడానికి కుదరదని, పిచ్చివేషాలు వెయ్యద్దనీ, ప్రస్తుతం డబ్బులేక (చార్జీలకు) ఊరుకున్నట్టూ, లేకపోతే తనే వచ్చి — డొక్కచీల్చిఉండేవాణ్ణనీ— ఈ ఉత్తరమే తను వచ్చి— డొక్కచీరినంత— ఊహించుకోవాల్సిందనీ — ఇక్కడ అంతా క్షేమమనీ— నీ క్షేమ సమాచారాలు తెలపమనీ—మ॥ ల॥ స॥ అమ్మగారు కులాసా అనీ—శేషగిరి—తండ్రిదగ్గర్నుంచి జాబు వచ్చింది.

జాబు పుచ్చుకుని — శేషగిరి గదికి వెళ్ళేసరికల్లా గదిలో మరో వ్యక్తి కాళ్ళు బారండాలు జాపుకుని కూర్చుని— గుప్పున సిగరెట్టు కాలుస్తున్నాడు. శేషగిరిని చూస్తూనే — "ఎవరు— ఏం కావాలి?" అన్నాడు.

శేషగిరికి కోపంవచ్చి— "నువ్వెవర్" అన్నాడు.

"ఆయ్" అన్నాడావ్యక్తి.

"నువ్వే ఆయ్" అన్నాడు శేషగిరి.

ఇద్దరూ ఛవ్— అంటే ఛప్పనుకున్నారు.— **కొట్లాట— కొట్లాటగా మారే సరిహద్దు మీదికి వచ్చేసరికల్లా— పెరట్లో స్నానం చేస్తున్న వెంకట్రావు పరుగున వచ్చి—"ఇతను— నా రూమ్మేటు రాజేశ్వర్రావు— పిచ్చేశ్వర్రావుగారి మేనల్లుడు" అంటూ పరిచయంచేశాడు.**

ప్రతివారం ఆంధ్రదేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.

లక్కీ స్టార్

"గ్సాంటా" అంటూ రాజేశ్వర్రావు నెయ్యి గాసాడు.

శేషగిరి—నెయ్యి కొగిసింది. అయినా కరహాసం చేసి, "ఒరే, వెంకట్రావూ— విన్న మాట" అని పెరట్లోకి దారితీశాడు. ఆనక "ఇదేం పనిరా— కొత్తగా వచ్చిన వారిని నమ్మవచ్చా?—తీరా ఎటుతిరిగి ఎటొచ్చినా—చూస్తుంకదా— నీతి చంద్రిక బాగా చదవలేదా?— సరి— చూసి చూసి, హైస్కూలు పిల్లని ప్రేమించడం— ఓ తప్పూ — కొత్తవాడికి తావివ్వడం మరో తప్పూ—ఆ—ఏ కాలేజీ—పిల్లో అయితే కళ్ళ ఎదురుగా ఉండునా—" అంటూ వాపోయాడు.

"ఎబ్బె— అతను చాలా బుద్ధిమంతుడురా— పైగా యింటిగలాయనకి బాగా తెలిసినవాడట— ఆయనే జేర్చాడు. ఎలా మరి!" అన్నాడు వెంకట్రావు.

"సరే— అఘోరించు" అంటూ శేషగిరి తన నివాసానికి పోయాడు.

* * *

వెంకట్రావు యింటివారమ్మాయిమీద ఒక కన్ను ఉంచి, మరో కన్ను కాపలా పెట్టి తన పనులు చూసుకోసాగాడు. రాజేశ్వర్రావు మాత్రం ఆ జోలికి పోకుండా తన గొడవ తను చూసుకునేవాడల్లా— ఒకనాడు తనకు గొడవ లేకపోయేసరికి యింటి పట్టునే ఉన్నాడు. ఆనాడు యింటివార మ్మాయి మీనాక్షి — స్కూలునుంచి పెందరాళే యింటికివచ్చి—పుస్తకాలింట్లో పడేసి, తల్లికి సాయం చేద్దామనే ఉద్దేశ్యంతో— బిందెడు నీళ్ళకోసం బావి దగ్గరకొచ్చి— నీళ్ళు తోడ నారంభించింది.

ఏదో పనిచేసుకుంటున్న రాజేశ్వర్రావు 'డిపెన్స్ షాట్'తో ఆమెకేసి చూశాడు. ఆహా! ఏమి అందం అనుకున్నాడు. బిందె పట్టుకుని, రెండో చేత్తో—పరికిణీ కుచ్చిళ్ళు వయ్యారంగా పట్టుకుని, వెళుతున్న ఆమెను చూసి, యిన్నాళ్ళూ— ప్రేమించకుండా ఉన్నందుకు మధనపడ్డాడు. గోడకు వేళ్ళాడుతున్న దేవుడిపటంకి నమస్కరించి చెంపలు వాయించుకున్నాడు. అదేనాటి సాయంత్రంనుంచి, ఒక కన్ను ఆమెమీద ఉంచి, రివాజుగా మరో కన్ను కాపలా పెట్టాడు.

ఇలా చాలా రోజులు జరిగేసరికి, ఓనాడు కాపలా కన్నూ, కన్నూ కలుసుకున్నాయి. అయ్ ! అంటే అయ్— అనుకున్నాయి.

ఆనాడు— కాలేజీనుంచి త్వరగా వచ్చిన రాజేశ్వర్రావు తన 'ప్రేమలతను' తుంచి, పొగులు పొగులుగా మీనాక్షి ముందు పోసి, చొక్కా జాపి, ప్రేమభిక్ష నర్థించాడు. ఆ పిల్ల—అంత ప్రేమ రాసిని ఎన్నడూ చూడనందువల్ల ఆ పోగును చూసి మురిసిపోయింది. రాజేశ్వర్రావు తన జీవిత లక్ష్యాలలో మొట్టమొదటిది ఆమెను వివాహం చేసుకోడం అని విశదీకరించి, ప్రేమకానుకగా— పొద్దున్న కొని అట్టే పెట్టిన— నూపప్పుజీళ్ళు ఆమెకు ఇచ్చి — 'తిను తిన'ంటూ కూర్చున్నాడు.

కాలేజీనుంచి అప్పుడే వస్తున్న వెంకట్రావు ఆ దృశ్యాన్ని చూసి భారీఎత్తున మండిపడ్డాడు. ఈలోగా రాజేశ్వర్రావు జీళ్ళు అయిపోవడంవల్లా— ప్రేమపాత్రం తొణకిన ఆగడంవల్లా 'టా—టా' లు చెప్పి వెళ్ళిపోయాడు. చెట్టు చాటునున్న వెంకట్రావు ఇవతలకు వచ్చి, తను దాచిన బాదంపప్పులు

ఆ పిల్లకిన్నా—తన సొంత కోరాలు ప్రారం భించాడు. ఆనక "నీ కెవరంటే యిది" అని ఆమెను ప్రశ్నించాడు.

ఆమె బాదంపప్పులు నవులుకుంటూ, ఓ కిరుప్పర సిగ్గు ఒలకబోసి, గమ్మున వెళ్ళిపోయింది. వెంక ట్రావు "మౌనం అంగీకారం" అని పాడుకుంటూ మహదానందంతో గదికి చేరేసరికల్లా రాజేశ్వర రావు "ఏమిటది" అని విసుక్కున్నాడు.

"ఏయ్! ఒళ్ళు జాగ్రత్త" అన్నాడు వెంక ట్రావు.

"నువ్వే జాగ్రత్త—" అన్నాడు రాజేశ్వర్రావు.

ఆనక ఆ పిల్లను నేను ప్రేమించానంటే నేను ప్రేమించానని పోట్లాడుకున్నారు. 'నువ్వెంతంటే, నువ్వెంతని ప్రశ్నించుకున్నారు. ఎవ రెంతైనదీ చెప్పుకున్నారు. ఎగిరెగిరి, దుమ్మెత్తి పోసుకుని, శోష వచ్చి పడిపోయి, మరో పావుగంటయ్యేసరి కల్లా తేరుకుని, మళ్ళీ ప్రారంభించి, ఇక ఇది పని కాదని, బొమ్మా బొరుసూ ఆడారు. అది కుదరక—ఆ పిల్లనే అడుగుదాం అని నిర్ణయించు కుని, ఆ రాత్రికి ఆ పిల్లని అడిగారు. ఆ పిల్ల—లాభనష్టాలను పంచి చూసుకుని, మహా సిగ్గుపడి ఐడ నవులుకుంటూ వెళ్ళిపోయింది.

విరోధు లిద్దరూ ఎవరి బుర్రలు వాళ్ళు గోక్కున్నారు. సరాసరి గదిలోకి వచ్చి కూర్చు న్నారు. ఛీ—అంటే ఛీ ఛీ అనుకున్నారు.

ఇలా మరో వారం తిరిగి, యింకో వారంలోకి వచ్చేసరికల్లా కార్యసూరుడు—రాజేశ్వర్రావు పథకం మార్చాడు. ఇంట గెలిచి రచ్చ గెలవమన్న 'లా' ప్రకారం. ఇంటావిడను మంచి చేసుకోడం—అవి డకి అల్లం కూరలు—యిల్లు సరుకులూ తెచ్చివ్వడం, అద్దద్దా అంటే ఆదుకోడం—పొరుగింటి పిన్ని గారితో—యింటావిడ పోట్లాడే వేళ సహాయం చేయడం లాంటివి నేర్చుకున్నాడు. ఆనక—అటు ఇంటాయనతో సాయంత్రం షికార్లకు వెళ్ళడం, ఆయనకి పత్యం, పుగాకు—వంటివి కొనివ్వడం లాటివి ప్రారంభించాడు.

పాకం ముదిరిందన్న భయంతో వెంకట్రావు శేష గిరితో మొరపెట్టుకున్నాడు. శేషగిరి క్షణం యోచించాడు. ఎట్టే—యిది పని గాదు. నే జెప్తే—వింటివా—సరే—బామ్మగార్ని మంచి చేసుకుంటూ ఉండు. నేను సాయంత్రం వచ్చి, ఆ విషయం ఆలోచిస్తా" అన్నాడు.

"నువ్వే తప్ప—" అని మ్రొక్కి, వెంకట్రావు వాపోతూ పోయాడు.

*　　*　　*

సాయంత్రం అయ్యేసరికల్లా శేషగిరి యికాయికి వెంకట్రావు గదికి చేరాడు. ఇద్దరూ కలిసి పథకం ఆలోచించేలోగా—రాజేశ్వర్రావు వచ్చాడు. అంతే; ఆ రావుకి యిద్దరూ ఎడాపెడా నించుని, అతనికి అర్థంకానంత హెచ్చు శ్రుతితో తిట్ట్లి—వాటిని సంగ్రహపరచి "గది వెంటనే ఖాళీచేసి, మీ విచ్చేశ్వర్రావుగారింటికి వెళ్ళండి" అన్నారు. రాజేశ్వర్రావు ఆ మాట వింటూనే, అంగుళ్ళు పడేలా నవ్వేశాడు. నవ్వు ప్రతిధ్వనించింది.

గిరిగి పెరుకునేలోగా—యింటాయన వచ్చి మండిపడ్డాడు. ఆనక ఎగిరిపడ్డాడు—"ఎవరా నవ్వు? —హ్హాయ్—ఎవరంట ఆ కేక?—ఎవరా కూలి పోయింది—ఆఁ—ఎవరు?" అని గర్జించి, కేక ఓసారు రాజేశ్వర్రావుని గ్రహించి, బాలిక్కరుచుకుని,

విభాయించుకుని, "నువ్వటోయ్—విట్టి—మంచిది—ఆ గోడ ఎలాగా పడగొట్టిద్దా మనుకొంటున్నా—పైగా—బాదంచెట్టు ఊగి, కాయలు రాలాయి కూడా— లేకపోతే— చెట్టు ఎక్కవలసివచ్చేది" అంటూ సర్దిచెప్పి వెళ్ళిపోయాడు.

గుమ్మంలో ఎదురైన కూతురు—"నాన్నా—ఉన్నట్టుండి—బాదంకాయలు రాలాయి ఎంచక్కా" అంది.

"మా తల్లి! తెల్లారి తిందుగాని—పోగుచేసుకో" అన్నాడు. మా తల్లి తలూపి వెళ్ళిపోయింది.

వెంకట్రావుని గదిలో ఉండమని చెప్పి, శేష గిరి బామ్మగార్ని వెతికి, ఆవిడ పప్పు రుబ్బు కుంటూఉంటే—వెళ్ళి—ఎదురుగా ఉన్న నేలమీద కూర్చుంటూ "నమస్కారం—బామ్మగారూ! కులాసా వేనా—" అన్నాడు. బామ్మగారు మహా సంబర పడుతూ: "అరెరె—అలా నేలమీద కూర్చున్నావేం—" అంది.

"ఫర్లేదండీ—పెద్దవారు కూర్చోంగా లేనిదీ" అన్నాడు. ఇంతలో ప్లాను ప్రకారం వెంకట్రావు వచ్చి—బామ్మగారికి నమస్కారం పెట్టి కూర్చు న్నాడు.

"ఏన్నాయినా—కులాసావేనా—మీ స్నేహితుడు చాలా బుద్ధిమంతుడు సుమా—నోట్లో నాలికే లేదు" అంది.

వెంకట్రావు నోట్లో వేలుపెట్టుకుని చూసు కుని, స్మితపడ్డాడు.

శేషగిరి గొంతు సవరించుకుని ప్రారంభించాడు: "మావాడికి—మీతో దాచడ మెందుకని చెప్తు న్నాను—వాడికి—యీ వేసంగిల్లో పెళ్ళి చెయ్యా లని వాళ్ళవాళ్ళు ఆలోచిస్తున్నారు. పిల్లని మేమిస్తాం అంటే మేమిస్తామని విరగబడుతున్నారు. పీడా—కానీ—కూడా కట్నం పుచ్చుకోడాయె. ఆ సంగతి తెలిసి, మరీ విరగబడిపోతున్నారు. కానీ—వాళ్ళ వాళ్ళు—అమ్మాయి నచ్చడం విషయంలో నా సహా యమును కోరారు. అనకూడదు గానీ—నేను ఎంత చెప్తే—అంత సుమండీ వాళ్ళకి—లేకలేక ఒక్కడే కొడుకు—పైగా నోట్లో నాలిక లేనివాడు" అన్నాడు.

బామ్మగారు పిండి రుబ్బడం మానేసి, కళ్ళు చక్రాల్లా తిప్పి—"అలాగా—" అంది బుర్ర ఆడిస్తూ. ఆనక శేషగిరి—జేబులోంచి ఓ పొట్లం తీసి, "కాశీ విశ్వేశ్వరుని విభూతి—మీ కిమ్మని వీళ్ళమ్మ గారు నాకు యిచ్చారు—మీరంటే ఆవిడకు ఎంత యిదనుకున్నారు" అంటూ అందించాడు.

బామ్మగారు దిగ్గున లేచి, గిన్నెలో చేయి కడు క్కుని, పొట్లం అంది పుచ్చుకుని—"కైలాస వాసా—నివాసా" అని పాడుకుంటూ వంటింటివైపు వెళ్ళింది.

"విశ్వేశ్వరుని విబూది ఎక్కడిదిరా?" అన్నాడు వెంకట్రావు అనుమానంగా.

శేషగిరి చిన్మయముద్ర వహించి, "ఉష్—అలా అని—కొట్టివా డిచ్చాడు—నోర్మూసుకో—ఆపద్ధర్మం—తప్పదు" అన్నాడు.

ఈలోగా ఆవిడ వచ్చి "ఆఁ! యింకా ఏమిటి నాయనా—సోనీ—వాళ్ళమ్మగార్ని— ఓసారి రమ్మన రాదూ ఈ ఊరు—ఏవోయ్—నువ్వు రాయిరాదూ" అంటూ శేషగిరి మీంచి, వెంకట్రావు మీదికి దృష్టి మరల్చింది ఆవిడ.

వెంకట్రావు సిగ్గుతో మెలికలు తిరిగాడు.



లక్కీ స్టార్

"బాగా చెప్పారు—ఎందుకు రారు? ఈ ఊళ్ళో మీరు మావాడికో సంబంధం చూడండి—వచ్చి చూస్తారు" అనేశాడు శేషగిరి సాహసించి.

మరి కాస్సేపలాగే కూర్చుని ఆనక "వెళ్ళొస్తాం బామ్మగారూ, దయఉంచండి" అంటూ చేతులు జోడించి నమస్కరించి, నిష్క్రమించారు.

ఆనాటి రాత్రి—భోజనానంతరం బామ్మగారు కొడుకునీ, కోడల్నీ పిలిచి, సభ చేసి, అమ్మడి పెళ్ళి విషయం చర్చించింది.

"సరే, చూద్దాం—అబ్బాయిని తలిదండ్రులు ఒప్పుకోవాలికదా; నాకు, అతను—ఆ రాజేశ్వరరావు నచ్చాడు" అన్నాడు ఇంటిగలాయన రామభద్రంగారు.

బామ్మగారు మండిపడింది.

"—ఛీఛీ అదేం తెలివిరా—ఆ వెంకట్రావు చూడు; ఎంత బుద్ధిమంతుడో—చక్కగా ఒంచిన తల ఎత్తడు—నోట్లో నాలిక లేదు కుర్రనాగమ్మకి; పైగా ఒక్కగా ఒక్కడేట—వెనకా ముందూ లేరట—బోలెడు ఆస్తి ఉందట కూడా" అంటూ బుగ్గలు నొక్కుకుంది.

ఇంటావిడకి కూడా అందులో కొన్ని పాయింట్లు నచ్చాయి. కూతురు సుఖపడుతుందన్న మాటకి సంబరపడింది. రామభద్రంగారు తల తాటించి, అట్టే ఊరుకున్నారు.

* * *

విషయం పాకంలో పడిందని గ్రహించిన శేషగిరి—వెంకట్రావుచేత శలవు పెట్టించి వాళ్ళ ఊరు పంపించేశాడు. ఆ మర్నాడు బామ్మగారి దగ్గరకెళ్ళి "నమస్కారమండి—మావాడికి ఏదో మంచి సంబంధం ఉందంటే చూడడానికి వెళ్ళాడు. ఈ వేసంగుల్లో వాడి పెళ్ళి జరగాలని వాళ్ళవాళ్ళ పట్టు—" అంటూ తెలియజేశాడు.

బామ్మగారు ముక్కున వేలేసుకుని మరీ ఆశ్చర్యపోయింది. మనస్తత్వం కనిపెట్టిన శేషగిరి "వస్తానండీ" అంటూ జారుకున్నాడు.

విషయం చేజారి పోతోందని గ్రహించిన రాజేశ్వర్రావు—తను ఫలానా అమ్మాయిని పెళ్ళి చేసుకో దల్చుకున్నట్టు—తన తండ్రికి ఉత్తరం ద్వారా తెలియజేశాడు.

తిరుగు—టపాలో ఆ ఉత్తరం—మరో ఉత్తరాన్ని పంపింది. అందులో రాజేశ్వర్రావు తండ్రి—"కొడుకు" చేసే పని మంచిదికాదనీ—అలాటివి కుదరవనీ, చచ్చిపోయే పద్ధతిలో—ఎడ్రసు జేబులో ఉంచుకుని చావవలసిందనీ—శవం చేరితే చాలని హెచ్చరించాడు. అదేనాటి సాయంత్రం—అతని మేనమామ పరుగున వచ్చి గోల ప్రారంభించాడు:

"ఓరి నీ యిల్లు బంగారం కానూ—మన అమ్మడు ఉండగా, యివేం బుద్ధులురా—అది చిన్నప్పటినుంచీ నీ పెళ్ళాం అనుకున్నారురా—అసలు నీదికాదు తప్పు—ఏడాయింటాయన?—ఆయన్నే అడుగుతా" అన్నాడు.

శేషగిరి యిదంతా విని, పరుగున వెళ్ళి యింటాయన్ని పిల్చుకువచ్చి హాజరుపరిచాడు. ఇద్దరూ ఘండాయించుకున్నారు.

"నా పిల్లని మీవాడి కిస్తానని ఎవడన్నాడు?—మీవాడే నా కాళ్ళా వేళ్ళా పడ్డాడు. పెద్దంత్రం గింత్రంలేదూ" అంటూ గాండ్రించాడు.

నువ్వెంతంటే నువ్వెంతనుకున్నారు.

"నేను అయిదడుగుల ఆరంగుళాలు పొడవు" అని రాజేశ్వర్రావు—మావయ్య తెలియజేశాడు.

"అయితే అప్పచ్చు—నా గదికొచ్చి గెంతులు వేస్తే—ఎవ రూరుకుంటారు ?— గది ఖాళీ చెయ్యండి" అంటూ హుకుం జారీచేసి సర్రున బయటికి వెళ్లిపోయాడు.

ఆ రాత్రికి వెంకట్రావు తల్లిని వెంటబెట్టుకుని మరీ వచ్చాడు. బామ్మగారు ఆశ్చర్యపోయి తనతోబాటు బస్సులో చూసినట్టు గుర్తుందని ఉద్ఘాటించింది. వెంకట్రావు—తల్లి నవ్వు ఆపుకుని—"మరేనండి" అంది—కాకపోయినా.

నేపథ్యంలో వెంకట్రావు మహదానందంతో గంతులు వేశాడు. శేషగిరిని పువ్వుల్తో పూజ చేశాడు. వెంకట్రావు—తల్లికి అమ్మడు నచ్చింది. అబ్బాయి ఇంటిదగ్గర హెచ్చరించడంవల్ల ఆవిడ మారు మాట్లాడకుండా ఒప్పేసుకుంది.

"రాగల వేసంగుల్లో—ఆ మూడు ముళ్లూ పడేలా నిశ్చయించండి" అని పరస్పరం చెప్పుకున్నారు. ఆ మర్నాడూ, రెండోనాడూ ఉండి, మూడోనాడు ఆవిడ వెళ్లిపోతూ శేషగిరిని పిలిచి, "వాణ్ణి కాస్త బుద్ధిగా చదువుకోమని చెప్పి—చదివేలా—హెచ్చరిస్తూ ఉండు నాయినా—" అని చెప్పి "నే వెళ్తానురా—జాగ్రత్తగా చదువుకో—" అంటూ రైలెక్కింది.

"అలాగేనమ్మా. నాన్నగారికి నమస్కారాలు చెప్పు" అన్నాడు వెంకట్రావు.

కొడుకు ఘనతకు ఆవిడ మురిసిపోయింది.

* * *

"కోర్కె తీరేర—ఈ రేయూ—నా కోర్కె" అని పాడుకుంటూ వెంకట్రావు ఠింగున ఎగురుకుంటూ గదికి వచ్చేసరికల్లా—పండు వెన్నెల్లో మల్లెపందిరి కింద నిలబడ్డ మీనాక్షి సిగ్గుతో ఇదైపోయి—పైటచెంగు మూడొంతులు తినేసింది.

"పావనంబాయె నా జన్మ" అని మరో పాట పాడుతూ వెంకట్రావు మెలికలు తిరిగిపోయాడు. పెరట్లోకి వచ్చిన బామ్మగారు తన పంతం నెగ్గినందుకు మురిసిపోయింది.

ఆనక వాళ్లిద్దరికీ పెళ్లయిపోయింది. ★

న్యూఢిల్లీ లేఖ

7—వ పేజీ తరువాయి


సలవల్ల తిరిగి జాగృతం కావటం అసంభవం. ఈ చైతన్యం ఇలా తుప్పుమందీ అంటే అందుకు కారణం, చైతన్యానికి తగినట్లు కేంద్రప్రభుత్వం తాను ప్రబోధించిన అధికక్రమ, పొదుపుఅనే వాటిని అనేవాటిని తూచా తప్పకుండా అమలు జరుపుతున్నాననే విశ్వాసాన్ని ప్రజల్లో కల్గించుకోలేకపోవటమే. ఇప్పటికే అర్ధశతానికి పైనవున్న తమ మంత్రిమండలిని కాస్త తగ్గించటమే ప్రధాన మంత్రి నసేమీ పీల్లేదని పొమ్మన్నారు. బ్రిటిషు ప్రభుత్వకాలంలో కార్యనిర్వాహక వర్గ సలహాదారులకు ఒక్కొక్కరికి ఒక్క అంతరంగిక కార్యదర్శి ఉంటే ఇప్పుడు ఆఖరికి మన ఉపమంత్రులక్కూడా ఒక్కొక్కళ్లకు అరడజనుమంది ఉంటున్నారు.

మన ప్రధానమంత్రి కనీసం వారిని కొక్కటిగా ఏర్పాటేతున్న పౌరసన్మాన సభలలో పాల్గొంటున్నారు. పెద్దవాళ్ళకు, ఆర్థికవిధానమన్నా, పొదుపన్నా ఇంత లక్ష్యంఉంటే మామూలు బసవయ్యల్ని మనం ఏమనగలం. వాళ్ళు రక్షణ ప్రయత్నాలకు మదుపు పెట్టినంతగా మన నాయకులు పొదుపుచేయటంలేదు మరి !

* * *

'విమానరక్ష' అనేది మన ప్రజలను ఇంకా వేధిస్తూనేవుంది. భారతదేశం రమ్మంటేనే విమాన నిపుణుల సంఘం మనదేశంవచ్చినట్లు అమెరికా రాయబారి ధృవపరిచారు. క్రితంనెల చివరివారంలో ఇక్కడ ఒకచోట ప్రొఫెసర్ గాల్బ్రెత్ ప్రసంగం విషయం ఇది :

"లోగడ కొద్దివారాలుగా మీ సైనిక ప్రవీణులతో ఆనందంగా పరస్పర సహకారాలతో పనిచేసే అవకాశం మాకుకల్గింది. అయితే వాళ్ళడగనివేవీ మేం ఇవ్వటంలేదు. పైగా మీ రడిగినవాటిని వింతవరకు



ఇరాక్‌లో సైనిక విప్లవానంతరం బాగ్దాద్‌లోని రేడియో సంగీత మందిరంలో విప్లవ నాయకుల తుపాకి గుండ్లకు గురి అయి అసువులుబాసిన ప్రధాని ఖాసిం.



న్యూఢిల్లీ లేఖ

సమకూర్చగలిగామా అనేది మా బాధ! చైనా దండయాత్రకు పూర్వం అమెరికాలో అంతటా కనీసం నో పదిమందైనా, భారతదేశానికి సహాయంచేయా అని అనుకునివుండరు. ముందుముందుగా కాంగ్రెసు వోటుచేసి అనుమతించిన బడ్జెట్టులోపలనే మేం పనిచేస్తూవుంటాం. చైనీయులు మహోన్నత హిమాలయాల నతిక్రమించి భారతదేశంపై దండెత్తిన నాటికి భారతదేశానికి సైనిక సహాయం అన్న విషయం మా బడ్జెట్టులోకిరాలేదు. ఇంతవరకు మీకు కావలసిన అత్యవసర సామగ్రిని అందిస్తూ న్నామంటే అది మా అమెరికా సైన్యాలకున్న నిలవలలోంచి తీసిఇస్తున్నామన్నమాట.

'ఇప్పుడు నేం చెప్పిందంతా, ఇటీవల కొంత కాలంగా ఇక్కడ నలుగుతూవున్న 'విమాన రక్ష' కూడా వర్తిస్తుంది. ఈ విషయంలోకూడా మీకో మీ కోర్కెల మేరకు మాత్రమే ఇస్తున్నాం. ఏదో ఒక ప్రత్యేకమైన పద్ధతి ఏర్పరుచుకోవాలన్న ప్రశ్నే లేదు. బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడాలతో కలిసి ఇప్పుడు చేస్తున్న ఈ పరిశీలనతోకూడా మేం ఎలాంటి వాగ్దానాలు ఇవ్వటంలేదన్న విషయాల్ని మీ ప్రభుత్వానికి స్పష్టంచెయ్యవలసిందనేదే నాకు నా ప్రభుత్వంచేసిన ఉత్తర్వు.'

"నాకు చాలా తరుచుగా ఎదురవుతున్న, వివిధ వ్యాఖ్యానాలకూ తావౌతున్నదీ ప్రశ్నగూర్చి చెప్తాను. 'మా తటస్థవిధానంపట్ల మీ ఉద్దేశ్యాలేమిటి? ఈ సైనిక, విమాన సహాయాలు, తటస్థ విధానానికి నానికి భంగం కలిగించటంలేదా?'' అనేవి రెండు ప్రశ్నలు. అంతేకాదు ఇటీవల ఒకావిడ 'అమెరికా సైనిక విమానాలు, భారతసైనికులను, యుద్ధ సామగ్రిని రవాణాచేసినమాట నిజమేనా, మీరిలాంటి పనులు చేస్తుంటే మా తటస్థవిధానం మట్టిపాలైపోట్లేగదా!'' అని అడిగింది. ఈ విమర్శలు, ప్రశ్నలు ఎవరికి సంబంధించినవో తీసుకువచ్చి పోగపాటు నప్పడిగారా అనే అభిప్రాయం, ఆశ్చర్యంకూడా కలుగుతున్నాయి. అమెరికా విమానాలు భారత సైనికులను, యుద్ధసామగ్రినీ చేరవేసినప్పుడు ఈరెండు దేశాలమధ్య సైనిక సంబంధాలు కొద్దిమారేమాట వాస్తవమే. అయినా తటస్థవిధానంభ భంగానికి కారకులుగా నిందించవలసింది చైనా కమ్యూనిస్టులే అమెరికనులనుకాదే! చైనీయులు హిమాలయాల దాటకుండా వుంటే ఈ సమస్యలే పుట్టేవికావు గదా! ఏమైనా దురాక్రమణదారుకు ఎదురుగ తటస్థంగా ఎదిరించటం అనేది సాధ్యపడదనుకుంటా! మీకు సహాయం చేస్తున్నవాళ్ళవల్ల మీ విధానానికి భంగం కల్గుతుందనీ— అంటే మేం కాసోకూస్తో ప్రమాదకరమైన మనుష్యులమనే విమర్శ వింటుంటే కాస్త బాధకలుగుతుంది.

'మా సైనిక ఒడంబడికలను విస్తృతం చేయాలన్న భావం మాకులేదని మాత్రం మీకు స్పష్టంచేస్తున్నాను. సైనిక స్థావరాల వ్యాపారమూ మేం చెయ్యటంలేదు. పైగా వివిధ స్థావరాల్లో వున్న జనాన్ని ఉపసంహరించు కుంటున్నాము. అందువల్ల, భారతదేశంలో మేం సైనిక స్థావరాల కాశపడ్డామనేది పిచ్చిమాట. ఆధునిక యుద్ధ శాస్త్రాన్ని పెంపొందించే వాటిపైన డబ్బు వ్యయం చెయ్యము. చెయ్యాల్సిన అవసరమూ మాకులేదు.'' ★

వించాల్సిన అవసరం ఉండేది కాదు. మధ్యలో అమాంతం ఒక ప్రేమికురాలొచ్చి, కన్న తండ్రిని నోటికొచ్చినట్లు అనేస్తుంది. తండ్రిమీద ఉండాల్సిన సహజమైన గౌరవం, అభిమానం, ప్రేమ లోపిస్తాయి. ఇంతకీ ఆయనగారు చేసిన ఘోరమైన పాప మేమిటంటే : తన కూతురు, ఓ యువకుణ్ణి, అందులో రిక్షా లాగేవాణ్ణి ప్రేమిస్తుంటే, వద్దని వారిస్తాడు. ఇది మామూలు పురాణమే ! చివరికి కూతురు పశ్చాత్తాప—పడటమో, పరితపించటమో ఏదో జరగటం, తర్వాత తండ్రి వయా మీడియా సమాధానానికి రావటం, యిది మామూలు పద్ధతి. ఇదికాక ఇంకా చాలా పద్ధతులు కూడా ఉన్నాయనుకోండి. కాని యీ నాటకంలో, ప్రేక్షకులకు రిలీఫ్ లేదు. కూతురి పద్ధతిలో మార్పు రాదు సరి కదా; తండ్రి కూడా కూతురన్న ముక్కలు న్యాయం అన్నట్లు ప్రవర్తిస్తాడు. తండ్రి—కూతుళ్ల మధ్య ఉండాలసిన మర్యాద, ప్రేమలను అపహాస్యం చేస్తుంది యీ నాటిక.

నాలుగు రోజులపాటు జరిగిన యీ పోటీ ఉత్సవాల్లో, విద్యానగర్ కల్చరల్ ఎసోసియేషన్‌వారికి ప్రథమ బహుమతులు— నాటక ప్రదర్శనలోనూ, నాటిక ప్రదర్శనలోనూ రావటం గమనించతగ్గ విషయం. స్క్రిప్టు రచయిత రెంటికి కూడా ఎస్. ఆర్. నంది గారే ! నాటకాన్ని కేవలం 'ఉబుసుపోక' అనే రీతిలో గాకుండా కళాత్మక దృష్టితో బాగా కృషి చేసి, ఆ సాధనను ప్రేక్షకుల ముందగ ప్రదర్శించిన ఈ ఎసోసియేషన్‌వారు అభినందనీయులు. ప్రయోజనాత్మకమైన నాటకాలమీద కూడా దృష్టి మరలిస్తే వీరి కళాతృష్ణ, అభిరుచి యింకా యెక్కువగా రాణించగల అవకాశాలున్నాయి.


'చీకటి తెరలు' నాటికలో తీసుకున్న వస్తువు సంఘర్షణ. దీనిని అతి చాకచక్యంగానూ, గంభీరంగానూ నటించి, గుడ్డివాని రూపంలో సాక్షాత్కరించిన కృష్ణమోహన్ ప్రేక్షకుల మన్ననలకు పాత్రుడయ్యాడు. ఇలాంటి సంఘర్షణే భారీ యెత్తున 'మనిషిలో మనిషి' నాటకంలో చూస్తాం. ప్రేక్షకుల సానుభూతిని చూరగొందామన్న యత్న

రాజధాని కబుర్లు

9-వ పేజీతరువాయి

ములో చూజాయగా, వాళ్ల సహనాన్ని కూడా పరీక్ష చేశారు. చివరకు సెక్రటేరియట్ కల్చరల్ ఎసోసియేషన్‌వారు నెగ్గారు. 'పూలదోసిళ్లు' నాటకం ప్రదర్శన, ఎంత విసుగు పుట్టించినా, సుశీల యొక్క నటన చాలవరకు కాంపెన్‌సేట్ చేసింది. ఈ నాటకంలో యిద్దరు హాస్యగాళ్లను ప్రవేశ పెట్టటం కూడా, ప్రేక్షకులమీద సానుభూతి ఉన్నట్టు తెలుస్తోంది. మిగతవాటిల్లో కూడా ప్రత్యేకతలు లేకపోలేదు. ఆ ప్రత్యేకతలు వేరు. 'నాలుగిళ్ల చావిడి' నాటకంయొక్క ప్రత్యేకత వేరు: రచయిత రావి కొండలరావుగారే ఒక పాత్రను పోషించటం, సినిమాల్లో స్థిరంగా నిలిచిపోయిన కట్టుబాట్లను స్టేజిమీదకు తీసుకురావటానికి ప్రయత్నించటం. ఈ నాటకం సాదుగునా, ప్రేక్షకులు నవ్వి నవ్వి తబ్బిబ్బు లయిపోయారంటే సినిమారంగంలో ఉన్న నటీనటులమీద ప్రజల అదరాభిమానాలు వ్యక్తమవుతున్నాయని చెప్పక తప్పదు. కథావస్తువు మామూలు పాతదయి నప్పటికీ, సంభాషణల్లో బిగువుతోపాటు, నటీనటుల నటనా సామర్థ్యం కూడా యీ నాటకంయొక్క గెలుపుకు తోడ్పడ్డాయి. రచయితకు ఉత్తమ నాటకం యొక్క బహుమతికూడా లభించింది. రాజకీయ నాటకరంగంలో ప్రముఖపాత్రలు వహిస్తున్న నాయకు లందరికీ, చురకలు వేస్తున్నట్టు ములుకుల్లాగా సంభాషణలు సాగిస్తూ, 'వాన వెలిసింది' నాటిక ఆవిర్భవించింది. కథ తేలిపోయినా, ఆ నాటికయొక్క 'ప్రయోజనం' కేవలం విసురులు విసరటమేనా అని పించింది.

మొత్తంమీద సద్దుమణిగింది. బహుమతులు వచ్చినవారు ఉత్సాహంతో ఇదయిపోతుంటే, రాని వారు కొంత నిరుత్సాహపడిన మాటవుత..నిజము! ఇవి కేవలం లాంఛనప్రాయంగా జరగటమే కాని, బహుమతి రాగానే ఉత్తమోత్తమమైన ప్రదర్శన అనటానికి వీల్లేదు. ఆశించిన స్థాయిలో నాటకాలేవీ రాలేదనే బాధ చాలామందిలో వ్యక్తమయింది. వీటికి కారణాలు ఏకరువు పెట్టాలసిన అవసరం లేదు. ఒక నాటకాన్ని ప్రదర్శించాలంటే ఎన్నో హంగు లుండాలి. అవన్నీ సమకూరిన తర్వాత, నలభై, ఏభైసార్లు 'రిహార్సల్స్' చేసి, కాస్త ధైర్యాన్ని పుంజుకుని, తీరా స్టేజిమీదకు వస్తే ఆనాడు, అనుకున్న ప్రకారం నటించలేక పోవచ్చు. ఒక నాటకం స్టేజిమీదకు రావటానికి ఎన్ని అడ్డంకులు దాటాలో, ఎన్ని సాధక బాధకాలు ఎదుర్కోవాలో సానుభూతితో ఆలోచిస్తే ఉత్తమ నాటకాల ప్రదర్శనకు చెయ్యాలసిన కృషి బోధ పడుతుంది. కొత్త నాటకాలు రావటంలేదని, పాతవైన 'ప్లాట్స్' మీద విసుగుపుట్టి చప్పరిస్తున్నారు. స్వతహాగా ఆలోచించి, మన వాతావరణానికి సరిపోయే ఓ మంచి నాటకం కోసం తహతహ ఎక్కువగానే ఉంది. ఔత్సాహిక నటీనటులు ముందుకు వస్తున్నట్టే, యువ రచయితలు కూడా ముందుకు వచ్చి, నాటక రచనకు పూనుకుంటే, ఏదో నాటికి మంచి రచన బైటకు రాకమానదు. కాని యింత వరకు చాలామటుకు, పాతబడి, పేరు తెచ్చుకున్న రచయితల నాటకాలే ప్రదర్శిస్తున్నారు. అవకాశాలు లేవేమోనని భయపడక్కర్లేదు; ఎవరైనా 'కొత్త నాటకాన్ని' వ్రాసుకొస్తే, ప్రదర్శించేందుకు ఔత్సాహిక నాటక బృందాలు చాలా ఉన్నాయి. సంభాషణలులేక మూగవారయి కూర్చున్నారు. మన కొచ్చిన అభావాలతోపాటు యింగి కూడా ఒక టీ. కాఫీ కొడదామనే ఆవేశం తగ్గించుకుని, తెలుగులోనే ఆలోచిస్తే మంచి నాటకాలు రాకపోవు. రచననుబట్టి పాత్ర సృష్టింపబడాలి కాని, ఉన్న 'మనిషికి' అనుగుణంగా స్క్రిప్టు వ్రాయట మనే మోజు నుంచి తప్పించుకుంటే, స్టేజిమీదకు కొత్త పాత్రలు వస్తారు. అప్పుడే జీవకళ కనిపిస్తుంది; లేకపోతే పట్టి కళే! ★



Edited. Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7, Thambuchetty Street Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA

